https://teluguislam.net

16

تفهيم السنة

كتابُ الشّفاعة

# షిఫాఅత్ ఆదేశాలు



ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ

హదీసు పబ్లికేషన్స్

హైదరాబాద్, ఎ.పి. ఇండియా

https://teluguislam.net

https://teluguislam.net

# Shifa'at Aadesalu

## Shifa'at Ka Bayan(Telugu) كتاب الشفاعة

Written by : Muhammad Iqbal Kailani
Edited by : Hafiz Md. Abdul Rawoof Umari
All Rights Reserved with Publishers
First Edition : June, 2004
Second Edition : September, 2008
Copies : 3000
Price : 30/-

Published by
**HADITH PUBLICATIONS**
S. Abdul Wahid
H.No. 8-4-549/314,Netaji Nagar, Erragadda,
Hyderabad-18. A.P. India Cell : 9908083615

---

***Copies can be had from*** పుస్తకాలు లభించు చిరునామాలు.

---

**AZIZUR RAHMAN YUNUS**
S/o.H.MD. ABDUR RAWOOF UMARI
B1/79, Western Colony,
Srisailam Dam,(East)
Kurnool Dist–518 102
Cell : 9849492445, 9490905549

**NIZAM MOHIUDDIN**
H.No. 51-987 A, Plot No. 17,
SBI Colony, Near Water Works,
Kurnool-518 003 (A.P.)
Phone : 251525

**SYED NOOR**
Ai-Ahsaa, Al-Afoo, K.S.A.
Phone : 00966-507947212

**DECCAN TRADERS**
Moghalpura, Near Water Tank,
Hyderabad

**MD. ABDUL MASTAN**
H.No.19-428/30, Z.P. Colony,
Chilakalapudi, Machilipatnam
Krishna Dist. - 521 002
Phone : 08672-250027

**G.K. COMMUNICATIONS**
K.G. Road, Nandikotkur,
Kurnool Dist.
Cell : 9440014224, 9885955981

**HAFIZ MD FAROOQ** Madani
Islamic Guidance Centre,
P.O. Box No. 2843, Hail, KSA
Tel. No. : 00966502985504

**MOHAMMED ALI & SONS**
Bus Stand Road, Nandyal
Kurnool Dist.

https://teluguislam.net

بسم الله الرحمن الرحيم

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ ((أَنَا أَكْثَرُ الْأَنْبِيَاءِ تَبَعًا يَوْمَ الْقِيَامَةِ وَأَنَا أَوَّلُ مَنْ يَقْرَعُ بَابَ الْجَنَّةِ)) رَوَاهُ مُسْلِمٌ (3)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన నా అనుచర సమాజం అత్యధిక సంఖ్యలో ఉంటారు. అందరికంటే ముందు నేనే స్వర్గద్వారం తడతాను.

(ముస్లిం)

https://teluguislam.net

# విషయ సూచిక


| | | పేజి |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | 8 |
| 2. | షిఫాఅత్ అంటే ఏమిటి ? | 33 |
| 3. | సిఫారసు అనేది తథ్యం | 34 |
| 4. | సిఫారసు విషయంలో బహుదైవత్వ భావనలు | 35 |
| 5. | బహుదైవత్య సిఫారసు భావనలన్నీ బూటకాలే ! | 37 |
| 6. | సిఫారసు విషయంలో ఇస్లామీయ భావన | 42 |
| 7. | దైవదూతల సిఫారసు | 44 |
| 8. | దైవప్రవక్తల సిఫారసు | 45 |
| 9. | సిఫారసు స్వీకరణకు నియమాలు | 47 |
| 10. | సిఫారసుదారులు | 54 |
| 11. | సిఫారసు పొందటానికి పాటించవలసిన ఆచరణలు | 60 |
| 12. | సిఫారసు పొందలేనివారు | 63 |
| 13. | సిఫారసుకు అనుమతించబడేవారు | 64 |
| 14. | స్వర్గానికి తీసుకుపోయే బదులు సిఫారసునే ఎంచుకున్నారు ! | 67 |
| 15. | మఖామె మహ్మూద్ | 69 |
| 16. | సిఫారసు రకాలు, షిఫాఅతె కుబ్రా | 70 |
| 17. | స్వర్గప్రవేశం కొరకు చేయబడే సిఫారసు | 73 |
| 18. | ఘోరపాపాత్ములకొరకు చేయబడే సిఫారసు | 76 |
| 19. | స్వర్గంలో పదోన్నతి కొరకు చేయబడే సిఫారసు | 79 |
| 20. | దేవుని సిఫారసు | 81 |
| 21. | దైవప్రవక్త ప్రపంచంలోనే తన అనుచర సమాజం కోసం సిఫారసు చేశారు. | 83 |
| 22. | సిఫారసు-దైవ తిరస్కారుల పశ్చాత్తాపం | 85 |
| 23. | మా ప్రచురణల వివరాలు | 87 |

https://teluguislam.net

# హితబోధను స్వీకరించేవాడెవడైనా ఉన్నాడా?

ఆ రోజు

★ ఆకాశం బ్రద్దలవుతుంది.
★ చంద్రుడు కాంతిహీనుడయిపోతాడు.
★ నక్షత్రాలు చెదిరిపోతాయి.
★ పర్వతాలు తుత్తునియలై పోతాయి.
★ సమాధులు తెరువబడతాయి.
★ మానవులు చెల్లాచెదరయిన దీపపు పురుగుల మాదిరిగా అయిపోతారు.
★ హృదయాలు భయంతో వణుకుతూ ఉంటాయి.
★ కనుగుడ్లు తేలవేయబడతాయి.
★ గుండెలు గొంతులో గడ్డకట్టుకుపోతుంటాయి.
★ ముఖాలలో భయాందోళనలు కొట్టొచ్చినట్టు కన్పిస్తుంటాయి.
★ సూర్యుడు ఒక మైలు దూరానికి జరుగుతాడు.
★ మానవులు చెమటలో మునిగిపోయి ఉంటారు.
★ విశ్వప్రభువు అదివరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉంటాడు, ఆ తర్వాత కూడా ఆయన ఎన్నడూ అంతగా ఉగ్రుడయిపోడు.
★ గొప్ప గొప్ప దైవప్రవక్తలు సయితం స్వయంగా తమ పరిస్థితి పట్ల ఆందోళన చెందుతూ ఉంటారు.
★ మానవులు తమ కోసం సిఫారసు చేసే వారిని వెతుక్కుంటూ బయలు దేరుతారు.
★ ఆదం, నూహ్, ఇబ్రాహీమ్, మూసా, ఈసా మొదలగు గొప్ప గొప్ప ప్రవక్తలు కూడా అల్లాహ్ ముందు సిఫారసు చేయటానికి వెనుకాడుతారు.

అప్పుడు...!

సర్వలోకాలలో ఆదరణీయుడు, కరుణామయుడు, కారుణ్యమూర్తి, మానవాళికంతటికీ సాక్షిగా నిలబెట్టబడిన అంతిమ దైవప్రవక్త, శుభవార్తాహరుడు, ఆదర్శప్రాయుడు, మానవ మహోపకారి, మానవాళికి మార్గదర్శకుడు, ప్రవక్తల నాయకుడు, ప్రవక్తల ప్రతినిధి, ప్రవక్తల సిఫారసుదారు, కౌసర్ సెలయేటి యజమాని, మఖామె మహ్మూద్ ఆసీనుడయిన మన ముహమ్మద్ (సల్లం)

https://teluguislam.net

ముందుకు వచ్చి "ఈ రోజు సిఫారసు చేయగలందుకు అర్హుణ్ణి నేనే" అని ప్రకటిస్తారు.

ఆ తర్వాత....!

★ సిఫారసు చేయటానికి అనుమతి కోరుతూ ఆయన దేవుని సింహాసనం ముందు సాష్టాంగపడతారు. దేవుడు తలచినంత కాలం అదే స్థితిలో ఉంటారు.

★ దేవుడు తలచినంత కాలం ఆ సజ్దా (సాష్టాంగ ప్రణామ) స్థితిలోనే ఉండి దేవుడు తనకు నేర్పిన ప్రత్యేక స్తోత్ర వచనాలతో ఆయన్ని స్తుతిస్తూ ఉంటారు.

★ అనుమతి లభించిన మీదట సిఫారసు చేస్తారు. దేవుడు ఆయన సిఫారసును ఆమోదిస్తాడు.

"అల్‌హమ్దు లిల్లాహి హమ్దన్ కసీరన్ తయ్యిబన్
ముబారకన్ ఫీహి కమా యుహిబ్బు వ యర్‌జా"

కనుక...విశ్వాసులారా!

విజ్ఞతా వివేచనాలు గల బుద్ధిజీవుల్లారా!

ఆలోచించండి!

ఆ రోజు నరకం నుండి విముక్తి పొందటం కోసం...

★ దైవప్రవక్త (సల్లం)ను సిఫారసుదారుగా ఎంచుకోవటం ఉత్తమమా లేక ఊహాజనిత సిఫారసుదారులయిన వలీలను, పీర్లను ఆశ్రయించటం ఉత్తమమా?!

మనస్సాక్షిగా ఆలోచించండి!

https://teluguislam.net

# హదీసు వివరాల సంక్షిప్త బోధన

హదీస్ : ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పలుకు లేదా ఆయన యెదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

**హదీసు ఐదు రకాలు**

1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూ 5. ఆహాద్

**1. మర్ఫూ** : ఏదైనా హదీసును ప్రవక్తగారి సహాబీ (అనుచరుడు) ప్రవక్తగారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూ అవుతుంది.

**2. ముతవాతిర్** : ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోనూ అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత ఆధిక్యతలో ఉంటే ఆ హదీసు ముతవాతిర్ అవుతుంది.

**3. మౌఖూఫ్** : ఎవరైనా సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండానే ఏదైనా హదీసు తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది మౌఖూఫ్ అవుతుంది.

**4. మఖ్తూ** : ఎవరైనా తాబయీ ఈ (ప్రవక్తగారి) అనుచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీను ప్రస్తావించకుండా ఏదైనా హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూ" అవుతుంది.

**5. ఆహాద్** : ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్య కంటే తక్కువగా ఉంటే అటువంటి హదీసులు ఆహాద్ అనబడతాయి.

**ఆహాద్ ఆరు రకాలు:** 1. మష్‌హూర్. 2. అజీజ్ 3. గరీబ్ 4. మఖ్బూల్ 5. గైర్ మఖ్బూల్, 6. జయీఫ్.

**గరీబ్** : ఒక హదీస్‌ను పేర్కొనే వారు ఏ కాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.

**జయీఫ్** : ఏదైనా హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్నా, హదీస్ పేర్కొనే వారి వరుసనుండి ఏ ఒక్కరైనా లోపించినా లేదా హదీస్ పేర్కొనే వారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జయీఫ్ (బలహీనమైనది) అనబడుతుంది.

**మౌజూ** : ఏదైనా హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకువాడని చూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూ అనబడుతుంది.

https://teluguislam.net

# తొలి పలుకులు

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, వస్సలాతు వస్సలాము అలా రసూలిహిల్ అమీన్ వల్‌ఆఖిబతు లిల్‌ముత్తఖీన్.

అమ్మాబాద్ !

అరబీ భాషలో 'షిఫాఅత్' అంటే సిఫారసు అని అర్థం. ఈ పదం అసలు 'షఫ్వున్' అనే పదం నుండి వచ్చింది. షఫ్వున్ అంటే ఒక వస్తువును మరో వస్తువుతో కలపటం, జత చేయటం.* షిఫాఅత్ అంటే ఓ బలహీనుడికి సాయం చేసే ఉద్దేశ్యంతో ఓ బలవంతుణ్ణి ఆశ్రయించడం అని అర్థం. దాన్నే మనం వ్యావహారిక భాషలో సిఫారసు చేయటమని అంటాం. సిఫారసులో సిఫారసు చేసే వ్యక్తి అవసరాల్లో ఉన్న వ్యక్తికి తోడుగా ఉంటాడు. కనుక అరబీ భాషలో అతన్ని 'షఫీ' అని అంటారు. ఎవరికోసమయితే సిఫారసు చేయబడుతుందో అతను 'మష్ఫూవున్'గా పరిగణించబడతాడు. ఇకపోతే షరీఅత్ దృష్టిలో ప్రళయదినాన పాపాత్ములైన మానవుల మన్నింపుకోసం ఏ దైవదూత అయినా, ప్రవక్త అయినా, పుణ్యపురుషుడు అయినా దైవానికి సిఫారసు చేయటాన్ని 'షిఫాఅత్' అని అంటారు. ప్రళయదినాన ఈ సిఫారసు ఆరంభం దైవప్రవక్త (సల్లం)తోనే జరుగుతుంది. ఆ రోజు దైవ ప్రవక్త (సల్లం) చేయనున్న తొట్టతొలి సిఫారసును 'షిఫాఅతె కుబ్రా' లేదా 'షిఫాఅతె ఉజ్మా' అని అంటారు. మహాప్రవక్త (సల్లం) సిఫారసు చేసిన అనంతరం ఇతర ప్రవక్తలు, పుణ్య పురుషులు, మహాత్ములకు కూడా సిఫారసు చేసే అవకాశం లభిస్తుంది.

షరీఅత్‌పరమైన ఈ సిఫారసు గురించి మననాట ఎన్నో అపోహలు వ్యాపించి ఉన్నాయి. వాటిని దూరం చేసి నిజాలను వెలుగులోకి తీసుకురావటం చాలా అవసరం. సాధారణంగా ప్రజలు సిఫారసు (షిఫాఅత్) అంటే దేవుని ప్రియదాసులయిన వలీలకు, పుణ్యాత్ములకు దేవుని సన్నిధిలో చనువు ఉంటుందనీ, వారిచ్చే సలహాలను దేవుడు తప్పకుండా అంగీకరిస్తాడనీ, అంచేత తాము ఆ వలీలను, పుణ్యాత్ములను ఆశ్రయించి వారిని ప్రసన్నుల్ని చేసుకుంటే ప్రళయదినాన వారు తమ గురించి దేవుని సన్నిధిలో సిఫారసు చేసి దేవుని చేత తమకు క్షమాభిక్ష పెట్టిస్తారనీ, ఆ విధంగా తాము స్వర్గంలోకి ప్రవేశిస్తామని తలపోస్తారు.

కాని నిజం చెప్పాలంటే, సిఫారసు భావనను ఈ విధంగా తలపోసే వ్యక్తి ఎన్నో ఘోర పాపాలకు పాల్పడే అవకాశముంది.

1) అలాంటి వ్యక్తి విశ్వప్రభువైన దేవుణ్ణి నిస్సహాయులైన మానవులతో పోలుస్తాడు. ఉదా: ప్రపంచంలో ఉన్నతాధికారుల వద్దకు చేరుకోవాలంటే ఎవర్నో ఒకర్ని ఆశ్రయించక తప్పదు. అదే విధంగా దేవుని సన్నిధికి చేరుకోవాలన్నా మధ్యవర్తుల సాయం తప్ప దంటాడతను. ఆ విధంగా అతను దేవుని గుణవిశేషాలను, ఆయన శక్తిసామర్థ్యాలను ఓ సామన్య మానవుని గుణగణాలతో, అతని శక్తిసామర్థ్యాలతో సరిపోల్చి దేవుని ఔన్నత్యాన్నే కించపరచిన వాడవుతాడు.

https://teluguislam.net



2) సిఫారసును ఆశించే వ్యక్తి ఫలానా పుణ్యాత్మునికి లేదా ఫలానా మహానుభావునికి దేవుని సన్నిధిలో సిఫారసు చేసే అధికారం ఉంటుందని తనంతట తనే ఊహించు కుంటాడు. నిజం చెప్పాలంటే ప్రళయదినాన దైవసన్నిధిలో సిఫారసు చేసేందుకు ఎవరికి అనుమతి లభిస్తుందో మరెవరికి లభించదో దేవునికి తప్ప ఇతరులకెవ్వరికీ తెలియదు.

3) పుణ్యాత్ముల సిఫారసును ఆశించే వ్యక్తి తన ఊహాజనిత సిఫారసు దారులు దైవసన్నిధిలో తనకు మన్నింపు, క్షమాభిక్షలు లభించేలా చేస్తారన్న నమ్మకంతో వారిని దేవుణ్ణి విశ్వసించినట్లు గుడ్డిగా విశ్వసిస్తాడు. ఫలితంగా దేవునిపై అతని నమ్మకం సన్నగిల్లుతుంది.

4) సిఫారసును ఆశించే వ్యక్తి నమాజ్, ఉపవాసాలు, ఖురాన్ పారాయణం, తహజ్జుద్ ఆరాధనలు, దానధర్మాలు మొదలగు సత్కార్యాల ద్వారా దైవ ప్రసన్నతను చూరగొనటానికి బదులు తనకు తానుగా ఊహించుకున్న సిఫారసుదారుల్ని మొక్కుకోవటం, నజరానాలు చెల్లించటం ద్వారా వారిని సంతోషపరచటానికి ప్రయత్నిస్తాడు. ఒకవేళ వారు చనిపోయిన వారయితే వారి సమాధులపై దీపాలు వెలిగించటం వారికి నైవేద్యాలు సమర్పించుకోవటం వారి సమాధులపై దుప్పట్లు పరచటం, పూలతో అలంకరించటం, తిరునాళ్ళు జాతరలు నిర్వహించటం అంత్రాలు కట్టడం, సమాధికి స్నానం చేయించటం, రేయింబవళ్ళు వారి సమాధుల్నే అంటిపెట్టుకొని ఉండటం మొదలగు పనులకు దిగజారుతాడు. ఆ సిఫారసు దారులు తనపట్ల ప్రసన్నులవుతారనీ, తాను ఆ పుణ్యాత్ముల సిఫారసుకు నోచుకుంటానని గుడ్డిగా నమ్ముతాడు.

5) సిఫారసు ఆశించే వ్యక్తి తన ఊహ ద్వారా కల్పించుకున్న సిఫారసుదారుల్ని పరలోకంలో తన మధ్యవర్తులుగా, కార్యసాధకులుగా భావిస్తాడు. తర్వాత క్రమంగా ప్రాపంచిక వ్యవహారాల్లో కూడా వారినే నమ్మటం మొదలుపెడతాడు. మరికొన్నాళ్ల తర్వాత వారు ప్రపంచంలో తనకు ఎదురయ్యే కష్టాలు, ఆపదల నుంచి తనను గట్టెక్కిస్తారనీ, తన అవసరాలు తీరుస్తారని భావిస్తాడు. వారికే విన్నపాలు, వినతులు చేసుకుంటాడు. వారిని దేవుణ్ణి ప్రార్థించినట్టు ప్రార్థిస్తాడు. ఉదాహరణకు ఎప్పుడో మరణించిన హజ్రత్ అలీ (రజి)ని సంబోధిస్తూ 'ఓ అలీ! నాకు సహాయం చెయ్యండి' అని ప్రార్థిస్తాడు. గతించిన పుణ్యపురుషులయిన హజ్రత్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మలై)కు దైవత్వంలో భాగస్వామ్యం ఉందనీ, ఆయన దేవుని ఛాయ అని భావించి ఆయన్ని పూజించటం మొదలుపెడతాడు.

6) పరలోకంలో సిఫారసుకోసం తమకు తాముగా ఊహించుకున్న సిఫారసుదారులు ఇహ లోకంలో కూడా తమ అవసరాలు తీరుస్తారని భావించిన తరువాత సహజంగానే మనుషులు దేవుని అప్రసన్నతకు భయపడినట్లు వారి అప్రసన్నతకు కూడా భయపడుతుంటారు.

గుర్తుంచుకోండి! ప్రాపంచిక అవసరాలకు అతీతమైన విషయాల్లో ఒండొకరికి భయపడటం కూడా ఆరాధన క్రిందికే వస్తుంది. అలాంటి భయభక్తులు ఒక్క అల్లాహ్‌కు మాత్రమే సొంతం కావాలి సుమా!

7) సిఫారసును ఆశించేవాడు తన స్వయం ఆపాదిత సిఫారసుకర్తల్ని దేవుడంతటి గొప్పవారుగా, మహోన్నతులుగా తలపోస్తాడు.

https://teluguislam.net



8) మానవుడు ఎల్లప్పుడూ దేవుని దయాదాక్షిణ్యాలు, దైవోపకారాల పట్ల సాపేక్షభావంతో ఉండాలి. కాని ఇందుకు విరుద్ధంగా పుణ్యాత్ముల సిఫారసును ఆశించే వ్యక్తి తన స్వయం ఆపాదిత సిఫారసు కర్తల దయాదాక్షిణ్యాల పట్ల వారి సహాయం పట్ల సాపేక్షభావంతో ఉంటాడు.

9) సిఫారసు కర్తలకు దేవుని గుణగణాలన్నీ ఆపాదించిన తరువాత మనిషి దేవునికి బదులు తన సిఫారసుకర్తలకే తన వ్యవహారాలను చక్కదిద్దే శక్తి ఉందని భ్రమిస్తాడు.

10) ఆ విధంగా దైవాన్ని నిర్లక్ష్యం చేసిన మనిషి క్రియా జీవితంలో దైవవిధేయతను, ఆయన ఆజ్ఞాపాలనను కూడా నిర్లక్ష్యం చేస్తాడు. ఆ తర్వాత క్రమంగా లంచగొండితనం, వడ్డీ, జూదం, మద్యం, వ్యభిచారం, ఇతరుల సొమ్మును కాజేయటం, దగా, మోసాలకు పాల్పడటం లాంటి ఎన్ని ఘోరపాపాలు చేసినా ఏడాదికోసారి ఫలానా మహాత్ముని ఆస్థానానికి భారీమొత్తంలో నజరానాలు చెల్లించుకుంటే గతంలో జరిగిన పాపాలన్నీ సమసిపోతాయని తలపోస్తాడు.

*మహాశయులారా !*

సిఫారసుకు సంబంధించిన ఈ తప్పుడు భావన ఏ విధంగా మనిషిని ఘోర బహు దైవారాధన వైపుకు, దారుణమైన భ్రష్టత్వం వైపునకు లాక్కెళుతుందో కాస్త ఆలోచించండి. ఈ తప్పుడు భావజాలంలో చిక్కుకున్న మనిషి తనకు తెలియకుండానే భ్రష్టమార్గంలో నడుస్తుంటాడు. సిఫారసుకు సంబంధించిన ఈ తప్పుడు భావన గురించే దివ్యఖురాన్ మాటిమాటికీ అప్రమత్తం చేస్తోంది. ప్రళయదినాన అలాంటి సిఫారసు ఆమోదించబడదు. దివ్యఖురాన్‌లో వచ్చిన కొన్ని సూక్తుల్ని పరిశీలించండి.

"భయపడండి ఆ దినానికి-అనాడు ఎవరూ ఎవరికీ ఏ మాత్రమూ ఉపయోగపడరు. ఎవరి నుండీ పరిహారం స్వీకరించబడదు. ఏ సిఫారసూ ఎవరికీ లాభకరం కాదు. ఇంకా ఈ అపరాధులకు ఎక్కడ నుండీ ఏ సహాయమూ లభించదు". *(సూరె బఖరా:123)*

"ఈ ప్రజలు అల్లాహ్‌ను కాదని తమకు నష్టాన్నిగానీ, లాభాన్నిగానీ కలిగించలేనివారిని పూజిస్తున్నారు. పైగా వారు అల్లాహ్ వద్ద తమ కొరకు సిఫారసు చేస్తారని అంటున్నారు". *(యూనుస్:18)*

"దేవుణ్ణి వదలిపెట్టి, వారు ఇతరులను సిఫారసుదారులుగా చేసుకున్నారా? వారికి ఇలా చెప్పు; వారికి కించిత్తు అధికారం ఉన్నా లేకపోయినా, వారికి అవగాహన ఉన్నా లేక పోయినా వారు సిఫారసు చేయగలరా?" ఇంకా ఇలా అను: "సిఫారసు అనేది పూర్తిగా అల్లాహ్ చేతిలోనే ఉన్నది." *(సూరె జుమర్: 43-44)*

మన నాట బహుళ ప్రచారంలో ఉన్న తప్పుడు సిఫారసు భావన పరిణామం కూడా ఇలాగే ఉంటుంది. నిజం చెప్పాలంటే పరలోకానికి సంబంధించిన సిఫారసు భావన ఎంతో క్లిష్టమైనది. దాన్ని ఏ మాత్రం తప్పుగా అర్థం చేసుకున్నా శాశ్వతంగా స్వర్గానికి దూరం కావలసి వస్తుంది (దైవం మనల్నందరినీ రక్షించుగాక!). కనుక దివ్య గ్రంథం, దైవప్రవక్త ప్రవచనాల ద్వారా రుజువయ్యే స్వచ్ఛమైన సిఫారసు భావనను ఆకళింపు చేసుకొని దానికనుగుణంగా ఆచరించటంలోనే మన ఇహపరాల సాఫల్యం ఇమిడి ఉంది.

https://teluguislam.net



సిఫారసు నమ్మకానికి సంబంధించి ప్రామాణికమైన ఇస్లామీయ భావనను వివరించే ముందు కొన్ని చర్చనీయాంశాలను ఇక్కడ ప్రస్తావించటం అవసరమని భావిస్తున్నాం. ఆ అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే స్వచ్ఛమైన సిఫారసు భావన ఏమిటో మనం సులువుగా అర్థం చేసుకోవచ్చు.

## 1) దేవుని అస్తిత్వం నిరుపమానమైనది

దేవుడు తన అస్తిత్వం రీత్యా, గుణగణాల రీత్యా అన్ని విధాలా అద్వితీయుడు, విలక్షణుడు. లెక్కకురాని అసంఖ్యాకమైన ఆయన గుణగణాల న్నిటినీ పరివేష్ఠించటానికి, కనీసం ఊహించటానికయినా మానవుడు అనర్హుడు. ఉదాహరణకు 'అలీం' అనేది ఆయన గుణవిశేషాల్లో ఒకటి. అలీం అంటే సర్వమూ తెలిసినవాడని అర్థం. ఏ మానవుడు తన పుట్టుక నుండి మరణించేవరకు ఎన్నిసార్లు శ్వాస తీసుకున్నాడు? అతని హృదయం ఎన్ని సార్లు స్పందించింది? అతని కళ్లు ఎన్నిసార్లు రెప్పలు వాల్చాయి? అతని నాలుక ఎన్నిసార్లు కదిలింది? అతని చేతులు ఏయే వస్తువుల్ని ముట్టుకున్నాయి? అతని కాళ్లు ఏయే చోట్లకు నడిచివెళ్ళాయి? అతని గుండెలో ఎన్ని ఆశలు పుట్టాయి? అతని కాళ్లపై, చేతులపై ఎన్ని రేఖలున్నాయి? అతని శరీరంపై ఎన్ని రోమాలున్నాయి? తన జీవితంలో మనిషి ఎన్ని నిజాలు చెప్పాడు మరెన్ని అబద్ధాలు చెప్పాడు? ఎన్ని నమాజులు చేశాడు మరెన్ని నమాజులు ఎగవేశాడు? ఎంత ధనం ఆర్జించాడు, ఎలా ఆర్జించాడు? ఎంత ఖర్చుపెట్టాడు, ఎలా ఖర్చుపెట్టాడు? తోటి మానవుల్లో ఎందరి హక్కులను నెరవేర్చాడు, ఎందరి హక్కుల్ని కాలరాశాడు. రేచీకటిలో ఏం చేశాడు, పగటి వెలుతురులో ఏం చేశాడు? మరణానంతరం ఎక్కడ సమాధి చేయబడ్డాడు? భూమి అతని దేహంలోని ఎన్ని అణువుల్ని తినేసింది. ఇంకా ఎన్ని అణువులు మిగిలున్నాయి? చనిపోయిన తర్వాత అతని కర్మల పత్రం ఎక్కడ భద్రపరచబడింది?- ఇలాంటి ఎన్నో విషయాలు ఒక్క అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఇది ఒక మనిషికే పరిమితమయిన విషయం కాదు. ఆది నుండి అంతం వరకు పుట్టే ప్రతి మనిషి విషయంలోనూ ఇలాగే జరుగుతుంది.

మానవులుకాక ఇతర సృష్టిరాశులైన జిన్నాతులు, దైవదూతల విషయంలోనూ ఇలాగే జరుగుతుందని భావించండి. ఇంకా ఇతర భూజల చరాచర సృష్టిరాశుల విషయం లోనూ ఇలాగే అంచనాలు వేయండి. సజీవ, నిర్జీవ సృష్టిరాశులైన చెట్లు, రాళ్లు, నదులు, సముద్రాలు, సూర్యచంద్ర నక్షత్రాదుల గురించి ఆలోచించండి. వీటిలో ఏ సృష్టిరాశి దేవుని జ్ఞానపరిధికి వెలుపల ఉంది?

చెప్పొచ్చేదేమిటంటే దేవుని ఈ ఒక్క గుణమే వివరించటానికి అలవికానంత విస్తృతంగా అద్భుతంగా ఉందంటే ఆయనకున్న అనంతమైన ఇతర గుణవిశేషాల గొప్పదనం గురించి మనిషి ఊహించనయినా ఊహించలేడు. దివ్యఖురాన్‌లో దేవుని గుణవిశేషాల ఘనతను గురించి చాటి చెప్పిన దైవసూక్తి నిష్ఠుర సత్యమైనది.

"ప్రవక్తా! ఇలా ప్రకటించు, "ఒకవేళ నా ప్రభువు మాటలు వ్రాయటానికి సముద్ర జలమే సిరా అయినా, అది ఖాళీ అయిపోతుంది గాని, నా ప్రభువు మాటలు మాత్రం పూర్తి కావు. అంతేకాదు, మేము మళ్లీ ఇంత

https://teluguislam.net



సిరాను తెచ్చినా, అదికూడా సరిపోదు." *(సూరె కహఫ్:109)*

కాస్త ఆలోచించండి! దేవుని అసంఖ్యాక గుణగణాలలో కనీసం ఒక్క గుణంలో నయినా దేవునితో పోటీపడగల శక్తిమంతులయిన దైవప్రవక్తలు, ఋషులు, పుణ్యాత్ములు, మహానుభావులు ఎవ్వరైనా ఉన్నారా? ఎవరూ లేరనే సమాధానం చెప్పాల్సివస్తుంది. మరలాంటప్పుడు దైవసన్నిధిని ప్రాపంచిక ప్రభుత్వాధికారుల ఆస్థానాలతో, రాజుల దర్బారులతో పోల్చటం ఎంతవరకు సబబు? అలాచేస్తే దేవుని గుణవిశేషాల ఘనతను కించపరచినట్లు కాదా? అందుకే దేవుడు స్వయంగా దివ్యఖురాన్‌లో ఇలా సెలవిచ్చాడు :

"అల్లాహ్‌కు పోలికలను కల్పించకండి. అల్లాహ్‌కు అంతా తెలుసు. మీకేమీ తెలియదు." *(సూరె నహ్ల్:74)*

## 2) అల్లాహ్ సర్వాధికారి

విశ్వంలో ఉన్న ప్రతి వస్తువుని దేవుడే సృష్టించాడు. దానిపై అన్ని అధికారాలూ ఆయనకే ఉన్నాయి. విశ్వంలోని ప్రతి వస్తువూ ఆయనచేతే సృష్టించబడింది. ప్రతిదీ ఆయన సొత్తుగానే పరిగణించబడుతుంది. దైవదూతలు, దైవప్రవక్తలు, ఋషులు, పుణ్య పురుషులు సయితం దైవంపై ఆధారపడేవారే. వారందరి అవసరాలను తీర్చేది కూడా దేవుడే. యావత్తు సృష్టి దేవుని చేత పాలించబడుతోంది. ఆయన ఈ విశ్వాన్ని వినాఅప్రతిహతంగా పరిపాలిస్తున్నాడు. ఆయన ముందు ఈ విశ్వానికి పూచిక పుల్లంత విలువ కూడా లేదు. సృష్టికి స్వయం శక్తి, బలాలు లేవు. కాని దేవుడు మాత్రం నిస్సహాయుడు, నిర్బలుడు కాడు. సృష్టికి దేవుని పట్టు గురించి, ఆయన శిక్ష గురించిన భయం ఉంది. కాని దేవునికి తనను ఎవరయినా పట్టుకుంటారని గాని, శిక్షిస్తారని గాని ఏ మాత్రం భయం లేదు. దేవుడు సర్వాధికారి. ఆయన తప్ప సర్వాధికారి మరెవ్వడూ లేడు. ప్రళయ దినాన పాపాత్ముల కోసం సిఫారసు చేయటానికి అనుమతించాలా వద్దా అన్న విషయం కూడా ఆయన అధీనంలోనే ఉంటుంది. ఆయన సన్నిధిలో తనంతట తనే సిఫారసు చేసే ధైర్యం ఎవరికీ ఉండదు. అదే విధంగా ఎవరి విషయంలో సిఫారసును అంగీకరించాలి మరెవరి విషయంలో అంగీకరించ కూడదన్న విషయం కూడా ఆయన అభీష్టం ప్రకారమే జరుగుతుంది. తమ సిఫారసుని అంగీకరించమని ఎవరూ దేవుణ్ణి బలవంతపెట్టలేరు. దానికి ఆధారం కావాలనుకుంటే దివ్యఖురాన్‌లోని ఈ క్రింది సూక్తులను గమనించండి:

1) "సిఫారసు అనేది పూర్తిగా అల్లాహ్ చేతిలోనే ఉన్నది" *(సూరె జుమర్:44)*
2) "ఆయన సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు?" *(సూరె బఖరా:255)*
3) "ఆయన (దేవుడు) తన ప్రభుత్వాధికారంలో ఎవరినీ భాగస్వామిగా చేర్చుకోడు". *(సూరె కహఫ్:26)*
4) "అల్లాహ్ (సృష్టిని) శాసిస్తున్నాడు. ఆయన నిర్ణయాలను పునఃపరిశీలించగల వాడెవడూ లేడు." *(సూరె రాద్:41)*
5) క్రైస్తవులు అల్లాహ్‌తోపాటు హజ్రత్ ఈసా (అలైహి)ను, ఆయన మాతృమూర్తి అయిన

https://teluguislam.net



హ్జ్రత్ మర్యమ్‌ను కూడా తమ ఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు. దానిపై దేవుడు విపరీతమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ దివ్య ఖుర్ఆన్‌లోని ఈ సూక్తిని అవతరింపజేశాడు : "ప్రవక్తా! వారితో ఇలా అను: అల్లాహ్ గనక మర్యమ్ కుమారుడైన మసీహ్‌నీ, ఆయన తల్లినీ, సమస్త భూలోక వాసులనూ నాశనం చెయ్యగోరితే, ఆయన తన సంకల్పాన్ని విరమించుకునేలా చేసే శక్తి ఎవరి కుంది ?" *(అల్ మాయిదా:17)*.

ఈ సూక్తి తీరుని గమనిస్తే సంబోధకుడు ఎంతటి శక్తిసంపన్నుడో, దానికి భిన్నంగా సంబోధితులు ఎంతటి శక్తిహీనులో అవగతమవుతోంది. దేవుడు హ్జ్రత్ ఈసా, మర్యమ్‌లతోపాటు భూలోకవాసులను కూడా ప్రస్తావించి తాను కోరితే ఇతర సృష్టిరాశులతో పాటు దైవప్రవక్తలు, ఋషులు, పుణ్యాత్ములు, మహానుభావుల్ని సయితం కడతేర్చగలడనీ, ఈ విషయంలో తనను అడ్డగించేవారు, తనను నిలదీసేవారు ఎవరూ లేరని స్పష్టం చేశాడు.

చెప్పొచ్చేదేమిటంటే, సర్వాధికారాలూ భూమ్యాకాశాలకు ఏకైక ప్రభువైన అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. ఒకరిని క్షమించాలన్నా, క్షమించకూడదన్నా, ఒకరికి సిఫారసు చేసే అనుమతి ఇవ్వాలన్నా ఇవ్వకూడదనుకున్నా, ఒకరి విషయంలో సిఫారసును అంగీకరించాలన్నా అంగీకరించకూడదన్నా అంతా ఆయన ఇష్టప్రకారమే జరుగుతుంది. దేవునికి అత్యంత ప్రియమైన దాసునికి కూడా అతను ఎంతటి గొప్పవాడయినా సరే దేవుని మహోన్నత న్యాయస్థానంలో తనంతట తనే ముందుకు వచ్చి ఒకరి గురించి సిఫారసును అంగీకరించమని దేవుణ్ణి బలవంతపెట్టలేడు. ఏ పుణ్యాత్ముడూ తాను ఫలానా తన అభిమానుణ్ణి తనతోపాటు తప్పకుండా స్వర్గానికి తీసుకొనివెళ్ళి తీరతాననిగాని లేదా ఫలానా అనుయాయునికి స్వర్గప్రవేశం లభించనిదే తానూ స్వర్గానికి వెళ్ళననిగాని, ఫలానా అభిమానికి క్షమాభిక్ష పెట్టించి తీరతాననిగాని దైవసన్నిధిలో మారాం చేయలేడు.

## 3) మరి ఈ సిఫారసు దేనికీ?!

ఇంతకుముందు చెప్పబడినట్లు ఈ అనంత విశ్వంలో సకల అధికారాలూ దేవుని చేతిలోనే ఉన్నాయి. ఒకర్ని క్షమించే లేదా క్షమించకుండా ఉండే అధికారం ఆయనకు మాత్రమే ఉంది. ఒకరి విషయంలో సిఫారసును అంగీకరించే లేదా నిరాకరించే అధికారమూ ఆయనకే ఉంది. ఒకర్ని స్వర్గానికి లేదా నరకానికి పంపే అధికారం కూడా ఆయనకే ఉంది కదా! మరలాంటప్పుడు ఈ సిఫారసు లక్ష్యం ఏమిటి? అనే సందేహం జనించవచ్చు.

నిజానికి ఈ సిఫారసును ప్రళయదినాన దైవప్రవక్తలు, పుణ్యపురుషులు, మహాత్ములకు దేవుడు ప్రసాదించే గౌరవ పురస్కారంగా భావించాలి. తాను క్షమించాలని నిర్ణయించుకున్న పాపాత్ములకు స్వయంగా తన తరపు నుండి స్వర్గప్రవేశాన్ని కల్పించకుండా తన ప్రియతములు, సన్నిహితులయిన దాసుల గౌరవార్థం వారికి ఆ అవకాశాన్ని కల్పిస్తాడు దేవుడు. ఆ విధంగా దేవుని సన్నిహితులయిన దాసులు దేవుడు తలచిన పాపాత్ముల విషయంలో సిఫారసు చేసి వారిని నరకజ్వాలల నుండి కాపాడి స్వర్గవనాల వైపు తీసుకెళతారు.

ప్రళయదినాన మానవుల కర్మల లెక్కను తీసుకునే ఘడియను స్వయంగా దేవుడే నిర్ణయించాడు. ఆ నిర్ణీత వేళను ముందుకు లేదా వెనక్కి జరపటానికి ఎవరికీ అధికారం లేదు. ఆ నిర్ణీత వేళరాగానే మానవుల కర్మల విచారణకు ముందు దైవప్రవక్త (సల్లం)కు సిఫారసు

https://teluguislam.net



చేసే అవకాశం ఇవ్వబడుతుంది. సృష్టిరాశులన్నిటిలో అందరికన్నా ఆదరణీయులు, అందరికన్నా గౌరవోన్నతులు కలవారైన ముహమ్మద్ (సల్లం)కు సిఫారసుకు సంబంధించిన "మఖామె మహ్మూద్" స్థానాన్ని ప్రసాదించటమే దీని ఉద్దేశ్యం. ఆయన చేయబోయే మహోన్నత సిఫారసుతోనే కర్మల విచారణ కార్యక్రమం మొదలవుతుంది. ఇతర సిఫారసులు కూడా దాదాపు ఇలాంటివే. దైవప్రవక్తలు, పుణ్యపురుషులు, మహాత్ములకు వారి స్థాయిని బట్టి సిఫారసు చేసే అవకాశాన్ని కల్పించి ప్రజల ముందు వారి గౌరవాన్ని ఇనుమడింప జేయటం జరుగుతుంది. ప్రపంచంలో వారు తమ ప్రభువు ప్రసన్నతను దృష్టిలో పెట్టుకొని జీవితం గడిపినందుకుగాను వారికి తగిన విధంగా మర్యాద చేయటం జరుగుతుంది.

కనుక సిఫారసుకోసం అనుమతించటంలోని ఉద్దేశ్యం దేవుని నిర్ణయాలను మార్చటం కాదు. పైగా దైవప్రవక్తలు, మహాత్ముల గౌరవాన్ని ఇనుమడింపజేయటం కోసమే సిఫారసు ఉద్దేశించబడింది. దేవుడు తాను ఎవరికయినా గౌరవం ప్రసాదించాలని అనుకుంటే వారికి సిఫారసు చేసే అవకాశాన్ని కల్పిస్తాడు. ఆ సిఫారసు కూడా వారు దేవుని అభీష్టానికి అనుగుణంగా మాత్రమే చేయగల్గుతారు గాని, తమ ఇష్టప్రకారం చేయలేరు. అంతేకాదు, దేవుడు సూచించే పాపాత్ముల విషయంలో మాత్రమే సిఫారసు చేయవలసి ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే సిఫారసు అనేది దేవుని తరపున ఇవ్వబడే గౌరవ పురస్కారం. ప్రళయదినాన ఆయన తన సన్నిహిత ప్రియదాసులకు దానిని ప్రసాదిస్తాడన్నమాట!

## 4) ఆ సిఫారసు భాగ్యం ఎవరికి లభిస్తుంది?

ప్రళయదినాన సిఫారసు చేసే అనుమతి ఎవరికి లభిస్తుందనే విషయం చాలా ముఖ్యమైనది. చాలామంది ఈ ప్రపంచంలోనే తమ సిఫారసుదారుల్ని నియమించు కుంటున్నారు. ఫలానా పుణ్యాత్ముడు లేక ఫలానా మహాత్ముడు ప్రళయదినాన తమకోసం సిఫారసు చేసి దేవుని చేత క్షమాభిక్ష పెట్టిస్తారని తలపోస్తున్నారు. ఇలా ప్రపంచంలోనే తమ సిఫారసు దారుల్ని తయారు చేసుకోవటం సమంజసమేనా? నిజంగా వీరనుకున్నట్లుగా వీరు స్వయంగా కల్పించుకున్న సిఫారసు దారులు ప్రళయదినాన వీరికోసం సిఫారసు చేయగలరా? ఈ ప్రశ్నలకు సమాధానాలు మనం ఖురాన్ హదీసుల వెలుగులోనే వెతుకుదాం.

దైవప్రవక్త (సల్లం) ప్రవచనం ప్రకారం ప్రళయదినాన దైవప్రవక్తలు, దైవదూతలు, ఇంకా విశ్వాసులు పాపాత్ములకోసం సిఫారసు చేస్తారు (ముస్లిం). దైవప్రవక్తలు, దైవదూతలు సిఫారసు చేస్తారన్న విషయం సుస్పష్టమే. దైవప్రవక్త లందరూ తమతమ అనుచర సమాజాల్లోని పాపాత్ముల కోసం సిఫారసు చేస్తారు. దైవదూతల్లో కూడా దేవుడు తాను కోరినవారికి సిఫారసు చేసేందుకు అనుమతిని ప్రసాదిస్తాడు. ఇకపోతే విశ్వాసుల్లో-అంటే పుణ్యాత్ములు, మహాత్ములు, అమర వీరులు మొదలగు వారిలో ఎవరికి సిఫారసు చేసే అనుమతి లభిస్తుంది మరెవరికి లభించదన్న విషయం వారి సంకల్పాలపై ఆధారపడి ఉంటుంది. దేవుని దృష్టిలో నిజమైన పుణ్యాత్ముడెవడు? దేవుని దృష్టిలో నిజమైన మహాత్ముడెవడు? దేవుని దృష్టిలో నిజమైన పండితుడెవడు? దేవుని దృష్టిలో నిజమైన అమరవీరుడెవడు? అది తెలిసినప్పుడే సిఫారసు చేసే అనుమతి ఎవరికి లభిస్తుందో మరెవరికి లభించదో చెప్పటానికి వీలవుతుంది.

https://teluguislam.net



ప్రపంచంలో పుణ్యాత్ములుగా, ధర్మపండితులుగా, అమరవీరులుగా పేరుగాంచిన కొంత మంది ప్రళయదినాన నరకంలో బోర్లా విసరివేయబడతారని కొన్ని హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి. ఉదాహరణకు ఈ హదీసును పరిశీలించండి.

దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు : ప్రళయదినాన అందరికన్నా ముందు ఒక అమరవీరుణ్ణి దైవసన్నిధిలో హాజరు పరచటం జరుగుతుంది. దేవుడు అతనికి తాను ప్రసాదించిన వరాలను గుర్తు చేస్తాడు. ఆ అమర వీరుడు తనకు అనుగ్రహించబడిన వరాలన్నీ దేవుడు ప్రసాదించినవేనని ఒప్పుకుంటాడు. అప్పుడు దేవుడు అతన్ని అడుగుతాడు, ఆ వరాల హక్కును నెరవేర్చటానికి నువ్వు ఏం చేశావని. దానికతను, "దేవా! నేను నీ మార్గంలో పోరాడుతూ చివరికి నా ప్రాణాలు సయితం అర్పించాను" అంటాడు. "లేదు, నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజల చేత వీరుడని అనిపించుకోవాలన్న ఉద్దేశ్యంతోనే నువ్వు యుద్ధం చేశావు. లోకం నిన్ను అమరవీరునిగా గుర్తించింది. నువ్వు కోరుకున్నది నీకు ప్రపంచంలోనే దొరికిపోయింది" అంటాడు దేవుడు. ఆ తర్వాత అతన్ని బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయమని దైవదూతల్ని ఆజ్ఞాపించటం జరుగుతుంది.

ఆ తర్వాత మరో వ్యక్తిని దైవసన్నిధిలో హాజరు పరచటం జరుగుతుంది. అతను ప్రపంచంలో తాను స్వయంగా విద్య నేర్చుకోవటమేగాక ఇతరులకు కూడా బోధించి ఉంటాడు. ఖురాన్ చదివి ఉంటాడు. దేవుడు అతనికి తన వరాలను గుర్తు చేస్తాడు. ఆ వ్యక్తి తన దగ్గరున్న అనుగ్రహాలన్నీ దైవం ప్రసాదించినవేనని ఒప్పుకుంటాడు. అప్పుడు దేవుడు అతణ్ణి ప్రశ్నిస్తాడు, ఆ అనుగ్రహాలకు కృతజ్ఞతగా నువ్వు ఏం చేశావని. "దేవా! నేను విద్య నేర్చుకున్నాను. ప్రజలకు బోధించాను. నీ కోసం ప్రజలకు ఖుర్‌ఆన్ చదివి వినిపించాను!" అంటాడతను. ఆ మాట విని దేవుడు, "నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజల చేత పండితుడు అని అనిపించుకోవాలని నువ్వు విద్య నేర్చుకున్నావు. ప్రజలచేత 'ఖారీ' (ఖురాన్‌ను మధురాతి మధురంగా పారాయణం చేసేవాడు) అని అనిపించుకోవాలన్న ఉద్దేశ్యంతో నువ్వు ఖురాన్ చదివి వినిపించేవాడివి. ప్రజలు నిన్ను పండితుడు, ఖురాన్ పారాయణకుడు అని పిలిచారు. ప్రపంచంలోనే నువ్వు కోరుకున్నది జరిగిపోయింది" అని అంటాడు. ఆ తర్వాత అతన్ని బోర్లా ఈడ్చుకొని వెళ్ళి నరకంలో పడవేయమని దైవ దూతల్ని ఆజ్ఞాపించటం జరుగుతుంది.

ఆ తర్వాత మూడోవ్యక్తిని హాజరుపరచటం జరుగుతుంది. దేవుడు అతనికి ప్రపంచంలో అన్నిరకాల సిరిసంపదల్ని ఒసగి ఉంటాడు. దేవుడు అతనికి తన అనుగ్రహాలను గుర్తు చేస్తాడు. ఆ వ్యక్తి ఆ అనుగ్రహాలన్నీ దైవం ప్రసాదించినవేనని ఒప్పుకుంటాడు. ఆ తర్వాత దేవుడు అడుగుతాడు, ఆ అనుగ్రహాల హక్కును నెరవేర్చటానికి నువ్వు ఏం చేశావని. దానికతను, "దేవా! నువ్వు ఇష్టపడే ప్రతి చోటా నేను డబ్బు ఖర్చు పెట్టాను" అంటాడు. "లేదు, నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజలు నిన్ను దానశీలి అనాలని నువ్వు ధనం ఖర్చుపెట్టావు. నువ్వు కోరుకున్నట్లుగానే ప్రజలు నిన్ను దానశీలి అన్నారు" అని చెబుతాడు దేవుడు. ఆ తర్వాత అతన్ని కూడా బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయమని దైవదూతలకు ఆజ్ఞ అవుతుంది. (ముస్లిం)

https://teluguislam.net


ఇప్పుడు చెప్పండి! అలాంటి అమరవీరునికి దైవసన్నిధిలో మరొకరి గురించి సిఫారసు చేసేందుకు అనుమతి లభిస్తుందా? అలాంటి పండితునికి సిఫారసు చేసే అవకాశం లభిస్తుందా? అలాంటి దానశీలికి సిఫారసు చేసే భాగ్యం లభిస్తుందా? ముమ్మాటికీ లభించదు సుమా!

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఒక వ్యక్తి యేళ్లతరబడి స్వర్గానికి పోయేవారి లాగా మంచిపనులు చేస్తూ ఉంటాడు. కాని దురదృష్టవశాత్తూ అతని ముగింపు నరకానికి గొనిపోయే పనులతో జరుగుతుంది. మరో వ్యక్తి యేళ్లతరబడి నరకానికి గొనిపోయే చెడుపనులు చేస్తూ ఉంటాడు. కాని అదృష్టవశాత్తూ అతని ముగింపు స్వర్గానికి గొనిపోయే మంచి పనులపై జరుగుతుంది. (ముస్లిం)

పైన పేర్కొనబడిన రెండు హదీసుల్ని పరిశీలించగా బోధపడే విషయం ఏమిటంటే- ఎవరి గురించయినా ఫలానా వ్యక్తి దేవుని దృష్టిలో మహాత్ముడు కాగలడని ప్రజలు తమంతట తాము నిర్ణయించుకోవటం సమంజసం కాదు. అలాగే విశ్వాసుల్లో ఎవరికి సిఫారసు చేయటానికి అనుమతి లభిస్తుంది మరెవరికి లభించదన్న విషయాన్ని నిర్ణయించుకోవటం కూడా సమంజసం కాదు.

ప్రళయదినాన సిఫారసు చేసేందుకు ఎవరికి అనుమతి లభిస్తుందో తెలియనప్పుడు తమ తరపు నుండి సిఫారసుదారుల్ని నియమించుకోవటం వ్యర్థప్రయాస తప్ప మరేమీ కాదు. ఒక ఉదాహరణ గమనించండి. ప్రపంచంలో ఒక మంత్రి రాజుదర్బారులో విచారణను ఎదుర్కొంటుంటే ప్రజలు ఆ మంత్రిని తమకోసం రాజు దగ్గర సిఫారసు చేయమని విన్నవించుకుంటారా? విన్నవించుకోరు కదా! మరి పరలోకం విషయంలో అంత నిర్లక్ష్యం దేనికి? దేవుని న్యాయస్థానంలో విచారణ తెమలని వారిని తమ సిఫారసుదారులుగా భావించటం ఎంతవరకు సమంజసం?

## 5) సిఫారసు, వసీలా (సాధనం)

దివ్యఖురాన్‌లో దేవుడు ముస్లింలను ముక్తికోసం సాధనాలను అన్వేషించమని ఆదేశించాడు.

"విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. ఆయన సాన్నిధ్యానికి చేరే మార్గాన్ని అన్వేషించండి. ఆయన మార్గంలో నిరంతరం కృషి చేయండి. బహుశా మీకు సాఫల్య భాగ్యం లభించవచ్చు. *(అల్ మాయిదా:35)*

పై దివ్యఖురాన్ సూక్తిలో ముక్తికోసం మూడు విషయాలను ఆచరించమని దేవుడు ఆదేశించాడు. మొదటిది: తఖ్వా (దైవానికి భయపడటం). రెండవది: వసీలా (దైవసామీప్యం కోసం సాధనాలను అన్వేషించటం), మూడవది: జిహాద్ (దైవమార్గంలో కృషి చేయటం). తఖ్వా, జిహాద్ పారిభాషిక పదాల అర్థం మాత్రం సుస్పష్టమే. కాని 'వసీలా' విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలున్నాయి. కొంతమంది ఇక్కడ 'వసీలా' అంటే దైవసామీప్యాన్ని పొందటం కోసం మహాత్ముల్ని, పుణ్యాత్ముల్ని, అమరవీరుల్ని ఆశ్రయించటం అని భావిస్తున్నారు. ప్రళయదినాన వారు ప్రజలకోసం దైవసన్నిధిలో సిఫారసు చేస్తారని వీరి

https://teluguislam.net



నమ్మకం. ఈ కోవకు చెందినవారు తమ అభిప్రాయాన్ని సమర్థించుకుంటూ ఈ క్రింది ఆధారాలు చూపిస్తున్నారు.

1) స్వర్గంలో హజ్రత్ ఆదం (అలైహి) వల్ల తప్పు జరిగిపోయినప్పుడు ఆయన పశ్చాత్తాప భావంతో కుమిలిపోతూ, "దేవా ! నేను ముహమ్మద్ (సల్లం)ను సాధనంగా చేసుకొని ప్రార్థిస్తున్నాను. నన్ను క్షమించు" అని అన్నారు. అప్పుడు దేవుడు ఆశ్చర్యపోయి "ముహమ్మద్ (సల్లం) ఎవరో నీకెలా తెలుసు?" అని అడిగాడు. "నీవు నన్ను నీ స్వహస్తాలతో తయారుచేసి ప్రాణం పోసినప్పుడు నేను తలపైకెత్తి చూశాను. అప్పుడు నాకు నీ సింహాసనం కాళ్ల దగ్గర "లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహి" అన్న వాక్యం కనిపించింది. అది చూసి నీవు నీ పేరుతోపాటు సృష్టిరాశులన్నిటిలో అందరికన్నా ప్రియమైన వాని పేరును వ్రాసుకోవటానికి ఇష్టపడి వుంటావని నాకు అర్థమయిపోయింది" అని చెప్పారు హజ్రత్ ఆదం (అలైహి). అందుకు దేవుడు "ఆదం! నువ్వు ఊహించింది నిజమే. ముహమ్మద్ లేకపోతే అసలు నేను నిన్ను పుట్టించి ఉండేవాణ్ణే కాదు" అని అన్నాడు. (హాకిమ్)

2) ఒక అంధుడు దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి తనకు చూపు వచ్చేందుకు దేవుణ్ణి ప్రార్థించమని కోరాడు. దానికి దైవప్రవక్త (సల్లం) అతను కోరుకుంటే సహనం వహించి పుణ్యాన్ని పొందవచ్చనీ లేదనుకుంటే తాను దృష్టి ప్రాప్తి కోసం ప్రార్థించటానికి సిద్ధమేనని చెప్పారు. ఆ వ్యక్తి ప్రార్థించమనే పట్టుబట్టాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) వుజూచేసి రెండు రకాతుల నమాజ్ ఆచరించిన తర్వాత ఈ విధంగా ప్రార్థించమని అతనికి ఉపదేశించారు:

"అల్లాహ్! నేను నిన్ను అర్థిస్తున్నాను. నీ కారుణ్యప్రవక్త ముహమ్మద్ (సల్లం) ఆధారంగా నీ వైపు దృష్టిని మరల్చుతున్నాను. నేను ఈ అవసరం తీరాలని ప్రవక్త ద్వారా నా ప్రభువు వైపుకు మరలాను. దేవా! నా విషయంలో ముహమ్మద్ (సల్లం) సిఫారసు (ప్రార్థన)ను స్వీకరించు". (తిర్మిజీ)[1]

3) హజ్రత్ ఉమర్ (రజి) గారి హయాంలో ఒకసారి క్షామం ఏర్పడింది. ఆయన ఆ సందర్భంగా అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ గారిని ఆశ్రయించి వర్షాన్ని కోరుతూ "దేవా! ఇంతకు ముందు మేము ప్రవక్త (సల్లం) ఆధారంగా నిన్ను ప్రార్థిస్తే నీవు మా కోసం వర్షం కురిపించే వాడివి. ఇప్పుడు మేము మా ప్రవక్త బాబాయి (ప్రార్థన) ఆధారంగా ప్రార్థిస్తున్నాం. మా కోసం వర్షాన్ని కురిపించు" అని ప్రార్థించారు. దాంతో అప్పుడు వర్షం కురిసింది. . (బుఖారి)[1]

పుణ్యాత్ముల సిఫారసును ఆశించేవారు తమ అభిప్రాయాన్ని సమర్థించు కోవటానికి పైన పేర్కనబడిన దివ్యఖురాన్ సూక్తిని, హదీసు సంఘటనలనే కాక మరికొన్ని లౌకిక ఆధారాలు కూడా చూపిస్తారు. ఉదాహరణకు ఒక ఉన్నతాధికారి దగ్గరకు చేరుకోవాలంటే ఎవర్నో ఒకర్ని మధ్యవర్తిగా చేసుకోవాల్సి వస్తుంది. కాని ఈ సందర్భంగా మన మస్తిష్కాల్లో ఉదయించే ప్రశ్న ఏమిటంటే-అసలు దివ్యఖురాన్ సూక్తిలో చెప్పబడిన 'వసీలా' అంటే గతించిన పుణ్యాత్ముల్ని, మహాత్ముల్ని ఆశ్రయించటమేనా లేక దానికి వేరే భావమేదయినా ఉందా?

ఈ ప్రశ్నకు సమాధానం మనం ఖురాన్ హదీసుల ద్వారానే తెలుసుకుందాం. పైన పేర్కొనబడిన ఆధారాలను కూడా ఖురాన్ హదీసుల వెలుగులోనే సమీక్షిద్దాం.

1) సహీహ్ సుననే తిర్మిజీలోని ప్రార్థనల ప్రకరణం

https://teluguislam.net


ప్రత్యర్థులు పేర్కొనే మొదటి హదీసు కాల్పనికమైనదని హదీసువేత్త లందరూ ఏకగ్రీవంగా ఖరారు చేశారు.★ కనుక ఆ హదీసు గురించి చర్చించాల్సిన అవసరం కూడా లేదు. ఇకపోతే మిగతా రెండు హదీసులు మాత్రం ప్రామాణికమైనవే. అంధ సహచరుని సంఘటన తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా, ముస్నదె అహ్మద్ ఇంకా బైహఖీ గ్రంథంలో కూడా ఉంది. మేము ఆ హదీసు వాక్యాలను అల్ బానీ (రహ్మాలై) గారి సహీహ్ సుననె తిర్మిజీ నుండి గ్రహించాం. అసలు సంగతి ఏమిటంటే-ఒక అంధ సహచరుడు దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో హాజరై దేవుడు తనకు దృష్టిని ప్రసాదించాలంటూ ప్రార్థించమని ఆయన్ని కోరాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఆ అంధఅనుచరుని కోసం తాను స్వయంగా ప్రార్థించటంతోపాటు ఇంటికెళ్ళి అతను కూడా దైవ సన్నిధిలో ఈ విధంగా ప్రార్థించాలని అతనికి ఉపదేశించి పంపారు, "దేవా! నేను ప్రవక్త (ప్రార్థన)ను సాధనంగా చేసుకొని నా ప్రభువు వైపుకు దృష్టి మరల్చాను.అంటే నేను నా ప్రభువు సన్నిధిలో ప్రవక్త చేత ప్రార్థన చేయించాను. కనుక దేవా! నీవు నా విషయంలో కారుణ్యప్రవక్త సిఫారసును అంగీకరించు.' ' ఆ విధంగా దైవప్రవక్త (సల్లం) ప్రార్థన వల్ల, ఇంకా చెప్పాలంటే స్వయంగా ఆ అంధుని ప్రార్థన ఫలితంగానే దేవుడు అతని చూపుని నయం చేశాడు.

రెండవ సంఘటన ఏమిటంటే-హజ్రత్ ఉమర్ (రజి) గారి హయాంలో ఒకసారి క్షామం ఏర్పడింది. అప్పుడు ఉమర్ (రజి) దైవప్రవక్త (సల్లం) బాబాయి గారయిన హజ్రత్ అబ్బాస్ (రజి) చేత వర్షం కోసం ప్రార్థన చేయించారు. ఆ సందర్భంగా తాను కూడా ఈ విధంగా ప్రార్థించారు. "దేవా! ఇంతకు ముందు మేము దైవప్రవక్త (సల్లం)ను సాధనంగా చేసుకొని ప్రార్థించినప్పుడు నువ్వు మా కోసం వర్షం కురిపించేవాడివి. ఇప్పుడు మేము మా ప్రవక్త బాబాయి ఆధారంగా ప్రార్థిస్తున్నాం. కనుక ఇప్పుడు కూడా మా కోసం వర్షాన్ని కురిపించు". ఇమామ్ ఇబ్నె హజర్ (రహ్మాలై) తన గ్రంథం ఫత్హుల్ బారీలో ఇబ్నె అబ్బాస్ (రజి)గారి ప్రార్థనా వచనాలను నకలు చేశారు. ఆ వచనాలు ఇలా ఉన్నాయి. "దేవా! ఈ పాపిష్టి చేతులు నీ సన్నిధిలో చాపబడ్డాయి. మా నొసళ్లు పశ్చాత్తాపభావంతో కుమిలిపోతూ నీ ముందు వంగి ఉన్నాయి. దేవా!మా కోసం వర్షం కురిపించు". అప్పుడు హజ్రత్ ఉమర్, అబ్బాస్ (రజి)ల ప్రార్థనల మూలంగా దేవుడు వర్షాన్ని కురిపించాడు.

పై రెండు సంఘటనల ద్వారా ఈ క్రింది విషయాలు బోధపడుతున్నాయి.

1) ఏదయినా ఆపదలో చిక్కుకున్నప్పుడు, కష్టాలు వచ్చిపడినప్పుడు బ్రతికివున్న పుణ్యాత్ముల ప్రార్థనల్ని సాధనంగా చేసుకొని దేవుణ్ణి ప్రార్థించవచ్చు.

2) విపత్తు కాలాల్లో స్వయంగా తాము కూడా తప్పనిసరిగా ప్రార్థన చేయాలి. పైన పేర్కొనబడిన మొదటి హదీసులో దైవప్రవక్త (సల్లం) అంధ అనుచరునికి అతను కూడా దైవాన్ని ప్రార్థిస్తూ ఉండాలని హితబోధచేశారు. రెండవ హదీసులో హజ్రత్ ఉమర్ (రజి) ముందుగా తను ప్రార్థించి, ఆ తర్వాత హజ్రత్ అబ్బాస్‌ను ప్రార్థించమని కోరారు.

3) గైర్హాజరుగా ఉన్న లేక గతించిన మహాత్ముల్ని సాధనంగా చేసుకొని ప్రార్థించటం

1) సహీహ్ బుఖారీ అబ్వాబుల్ ఇస్తిస్ఖా

★ వివరాలకు ఇబ్నె తైమియా గారి 'అల్‌వసీలా' గ్రంథం చూడండి.

https://teluguislam.net



ధర్మసమ్మతం కాదని పై హదీసుల ద్వారా తెలుస్తోంది. ఒకవేళ గతించిన పుణ్యాత్ముల్ని సాధనంగా చేసుకొని ప్రార్థించటం ధర్మసమ్మతం అయితే హజ్రత్ ఉమర్ (రజి) ప్రార్థన కోసం అబ్బాస్‌ను ఆశ్రయించే బదులు నేరుగా దైవప్రవక్త (సల్లం) సమాధి దగ్గరికి వెళ్ళి ఆయన్నే సాధనంగా చేసుకొని ప్రార్థించేవారు. దైవప్రవక్త (సల్లం) అబ్బాస్ (రజి) కన్నా గొప్పవారే కదా! కాని ఆయన అలా చేయలేదు.

కనుక పరోక్షంగా ఉన్నవారిని లేక గతించినవారిని 'వసీలా' (సాధనం)గా చేసుకొని ప్రార్థించవచ్చన్న విషయం పైరెండు హదీసుల ద్వారా ఏ విధంగానూ బోధపడటం లేదు. కాకపోతే బ్రతికున్న మహాత్ముల ప్రార్థనను సాధనంగా చేసుకోవచ్చని మాత్రం తెలుస్తోంది.

పరోక్షంగా ఉన్నవారిని, గతించిన దైవప్రవక్తలు, పుణ్యాత్ములు, మహాత్ముల్ని వసీలా (సాధనం)గా చేసుకొని ప్రార్థించటం ధర్మసమ్మతం కాదన్న విషయాన్ని ఈ క్రింది ఆధారాలు కూడా సమర్థిస్తున్నాయి.

1) దైవప్రవక్త (సల్లం) తన జీవితకాలంలో ఎన్నడూ హజ్రత్ ఇబ్రాహీం (అలైహి)నిగాని, మూసా (అలైహి)నిగాని, ఈసా (అలైహి)ని గాని అలాగే ఇతర ఏ గొప్ప ప్రవక్తనూ ప్రార్థనకోసం ఆశ్రయించలేదు.

2) దైవప్రవక్త అనుచరుల కాలంలో ఏ అనుచరుడయినా దైవప్రవక్త (సల్లం)ను ప్రార్థన కోసం ఆశ్రయించిన దాఖలాల్లేవు. ఏ అనుచరుడయినా దైవప్రవక్త సమాధి దగ్గరికివెళ్ళి ఆయన్ని ప్రార్థించినట్లు రుజువు లభించదు.

3) దైవప్రవక్త అనుచరుల తర్వాత వారి శిష్యులైన తాబయీన్ల దృక్పథం ఈ విషయంలో ఎలా ఉండేదో ఈ సంఘటనను చూస్తే తెలుస్తుంది. ఒక వ్యక్తి శ్మశానంలో నించొని "ఓ సమాధి వాసులారా! నేను ఎన్నో నెలలనుంచి మీ దగ్గరికి వస్తున్నాను తెలుసా? ఇప్పుడు నేను మీ దగ్గరికి మీ చేత ప్రార్థన చేయించుకోవాలని వచ్చాను. ఇదంతా మీకు తెలుస్తున్నదా లేదా?" అని అంటున్నాడు. అదే సమయంలో హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా (రహ్మాలై) అటుగా వెళుతున్నారు. ఆ వ్యక్తి మాటలు విని ఆయన అతన్ని ఉద్దేశించి "వారు నీ మాటకు జవాబు పలికారా?" అని అడిగారు. ఆ వ్యక్తి, "పలకలేద"న్నాడు. అప్పుడు ఇమామ్‌గారు "ఓరి నీ నాశనం గాను! నీ చేతులకు మన్ను తగల! మరి అలాంటప్పుడు ఎవరికీ జవాబు చెప్ప లేని, ఏమీ చేయలేని, ఎవరి మాటలూ వినలేని మృతకళేబరాలతో నువ్వు ఎందుకు మాట్లాడు తున్నట్లు" అని మందలించారు. ఆ తరువాత దివ్యఖురాన్‌లోని ఈ సూక్తిని పఠించి వినిపించారు. "ప్రవక్తా! సమాధులలో పడివున్న వారికి నువ్వు వినిపించలేవు". *సూరె ఫాతిర్:22).*

ఈ సంఘటన ద్వారా తాబయీన్ల హయాంలో కూడా గతించిన మహాత్ముల్ని సిఫారసు దారులుగా భావించటాన్ని వారు అధర్మమైన విషయంగా పరిగణించేవారని తెలుస్తోంది.

చెప్పొచ్చేదేమిటంటే దివ్యఖురాన్ అన్వేషించమని ఆదేశిస్తున్న 'వసీలా' (ఆశ్రయం) అంటే గతించిన మహాత్ముల్ని సిఫారసుదారులుగా చేసుకోవటమని అర్థం ఎంతమాత్రం కాదు. మరయితే అసలు దివ్యఖురాన్‌లోని 'వసీలా' అనే పదానికి అర్థం ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానం ఏమిటో మనం ఖుర్‌ఆన్, హదీసుల ద్వారానే తెలుసుకుందాం.

https://teluguislam.net



దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ క్రింది సూక్తులను పరిశీలించండి.

1) "విశ్వసించి, సత్కార్యాలు చేసేవారే స్వర్గవాసులు, వారు స్వర్గంలోనే శాశ్వతంగా ఉంటారు". *(అల్ బఖర :82)*

2) "విశ్వసించి మంచిపనులు చేసినవారూ, తమ ప్రభువుకే అంకితమై పోయినవారూ నిశ్చయంగా స్వర్గానికి పోతారు. స్వర్గంలోనే వారు శాశ్వతంగా ఉంటారు". *(సూరె హూద్:23)*

3) "విశ్వసించి, సత్కార్యాలు చేసినవారికి ఆతిథ్యంగా ఫిర్‌దౌసు (స్వర్గపు) ఉద్యానవనాలు ఉంటాయి." *(అల్ కహఫ్:107)*

4) "విశ్వసించి, మంచిపనులు చేసేవారికి క్షమాభిక్ష లభిస్తుంది. గౌరవప్రదమైన ఉపాధి కూడా లభిస్తుంది". *(సూరె హజ్:50)*

5) "విశ్వసించి, మంచిపనులు చేసేవారికి వరాలతో నిండి ఉన్న ఉద్యాన వనాలు ఉన్నాయి." *(లుఖ్మాన్:8)*

దివ్యఖురాన్‌లో పై అర్థాన్నిచ్చే వాక్యాలు వందల సంఖ్యలో ఉన్నాయి. వాటిలో కూడా స్వర్గంలోకి ప్రవేశించాలంటే రెండే రెండు విషయాలు అవసరమని చెప్పబడింది. ఒకటి, ఈమాన్ (విశ్వాసం). రెండోది, అమలె సాలిహ్ (సదాచరణ). కనుక దేవుడు అన్వేషించమని ఆదేశించిన 'వసీలా' అంటే సదాచరణేనని పైన పేర్కొనబడిన సూక్తులు చెప్పకనే చెబుతున్నాయి. వసీలా భావనను ఇంకా బాగా అర్థం చేసుకోవాలనుంటే ఈ క్రింద పేర్కొనబడిన హదీసు సంఘటనల్ని గమనించండి.

★ ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి "దైవప్రవక్తా! నాకేదయినా ఆచరణ గురించి చెప్పండి. దాన్ని ఆచరించి నేను స్వర్గానికి వెళ్తాను" అని అన్నాడు. దానికి దైవప్రవక్త (సల్లం) "అల్లాహ్‌ను ఆరాధించు. ఆయనకు సహవర్తులుగా మరెవరినీ నిలబెట్టకు. ఫర్జ్ నమాజుల్ని స్థాపించు. జకాత్ దానం చెల్లించు. రమజాన్ ఉపవాసాలు పాటించు" అని ఉపదేశించారు.

అది విని ఆ వ్యక్తి "ఎవరి చేతుల్లోనయితే నా ప్రాణముందో ఆ దేవుడు సాక్షిగా చెబుతున్నాను. ఈ విషయంలో నేను ఏ మాత్రం అతిగా ప్రవర్తించను" అని చెప్పి వెళ్ళిపోతుండగా దైవప్రవక్త (సల్లం) అతని వైపు చూపిస్తూ, "ఎవరికయినా స్వర్గవాసిని చూడాలనుంటే ఇతన్ని చూడండి" అని అన్నారు. *(బుఖారీ, జకాత్ ప్రకరణం)*

★ ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, ఆయన ఒంటె ముక్కుతాడు పట్టుకొని "దైవప్రవక్తా! నాకు నరకం నుండి దూరం చేసి స్వర్గసమీపానికి చేర్చే విషయం గురించి బోధించండి" అని విన్నవించుకున్నాడు. దానికాయన "అల్లాహ్‌ను ఆరాధించు, ఆయనకు సహవర్తులుగా మరెవరినీ నిలబెట్టకు. నమాజ్ స్థాపించు. జకాత్ చెల్లించు. బంధువులతో సత్సంబంధాలు పెట్టుకో" అని ఉపదేశించారు. *(ముస్లిం, విశ్వాస ప్రకరణం)*

పైన పేర్కొనబడిన ఖురాన్, హదీసు ఆధారాల ద్వారా దివ్యఖురాన్ అన్వేషించమని ఆదేశిస్తోన్న ఆశ్రయం (వసీలా) అంటే వాస్తవానికి విశ్వాసం, సదాచరణల ఆశ్రయమని

https://teluguislam.net

బోధపడుతోంది. ప్రళయదినాన దైవప్రవక్త సిఫారసుకు నోచుకోవటానికి, ఆఖరికి ముక్తిని పొందటానికి ఉపకరించేది కూడా ఆ ఆశ్రయమే.

మహాశయులారా!

ఇప్పటివరకు మీ ముందు ఐదు విషయాలను గురించి సవివరంగా చర్చించటం జరిగింది. ఇప్పుడు మేము అసలు విషయమైన "ఇస్లామీయ సిఫారసు భావన" గురించి చర్చించబోతున్నాం. ఇంతకుముందు చర్చించిన విషయాల వెలుగులో పాఠకులు ఇస్లాంలో నిజమైన సిఫారసు భావన ఏమిటో అతి సులువుగా అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాం. ఇన్శా అల్లాహ్!

## ఇస్లాంలో సిఫారసు భావన

దైవప్రవక్త (సల్లం) ఇహలోకంలోనూ, పరలోకంలోనూ ప్రవక్తలందరికీ నాయకులు. ప్రళయదినాన సిఫారసు ఆరంభం ఆయనతోనే జరుగుతుంది. ఆ సిఫారసును గురించి దైవప్రవక్త (సల్లం) ఒక హదీసులో చాలా విపులంగా వివరించారు. నిజమైన ఇస్లామీయ సిఫారసు భావనను మేము దైవప్రవక్త (సల్లం) వివరించిన హదీసు ద్వారా అర్థం చేసు కున్నంతగా మరే విధంగానూ అర్థం చేసుకోలేం. కనుక ఇక్కడ మేము ఇస్లామీయ సిఫారసు భావనను దైవప్రవక్త హదీసు ఆధారంగానే వివరిస్తున్నాం.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు:

ప్రళయదినాన దేవుడు భూత భవిష్యత్ వర్తమాన కాలాల మానవులందరినీ ఒకే మైదానంలో సమీకరిస్తాడు. ఆ మైదానంలో పిలిచేవాడి పిలుపును అందరూ వినగల్గుతారు. అలాగే చూసేవారు అందరినీ చూడగలుగుతారు. ఆ రోజు సూర్యుడు మానవులకు అతి దగ్గరగా వస్తాడు. దాంతో ఆ మైదానంలోని మానవుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంటుంది.

అప్పుడు వారు పరస్పరం మాట్లాడుకుంటూ, "మనం ఎలాంటి ఆపదలో చిక్కు కున్నామో చూశారా? కనుక ఇప్పుడు మనల్ని గురించి మన ప్రభువు దగ్గర సిఫారసు చేసే వారెవరైనా దొరుకుతారేమో వెతుకుదాం పదండి"' అనుకుంటారు. పరస్పరం సంప్రదింపులు జరుపుకున్నాక హజ్రత్ ఆదం (అలైహి)దగ్గరికి వెళ్ళాలని అందరూ నిశ్చయించుకుంటారు.

అనుకున్న ప్రకారం అందరూ హజ్రత్ ఆదం (అలైహి) దగ్గరికి వెళ్ళి, "(మహాను భావా!) మీరు మానవులందరికీ తండ్రి. దేవుడు మిమ్మల్ని తన చేతులతో తయారు చేసి, మీ శరీరంలో తన ఆత్మను ఊదాడు. దైవదూతలందర్నీ మీ ముందు మోకరిల్లమని ఆదేశించాడు. అందువల్ల మీరు మీ ప్రభువు దగ్గర మా గురించి కాస్త సిఫారసు చేయండి. మేమెలాంటి ఆపదలో చిక్కుకున్నామో చూడండి!" అని విన్నవించుకుంటారు.

అందుకు హజ్రత్ ఆదం (అలైహి) సమాధానమిస్తూ, "ఈ రోజు నా ప్రభువు ఇది వరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు: బహుశా ఇకముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయిపోడేమో! (నేను కూడా ఒక తప్పు చేశాను) ఆయన నన్ను (స్వర్గంలో) ఒక ప్రత్యేక వృక్షం దగ్గరికి వెళ్ళకూడదని వారించాడు. కాని నేనాయన ఆజ్ఞను ఉల్లంఘించి

https://teluguislam.net



ప్రవర్తించాను. అందుకని నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి పట్ల ఆందోళన పడుతున్నాను. (దేవా!) నన్ను క్షమించు. (దేవా!) నన్ను క్షమించు. (దేవా!) నన్ను క్షమించు. మీరు మరొకరి దగ్గరికి వెళ్ళండి. నూహ్ (అలైహి) దగ్గరకు వెళ్ళండి" అని అంటారు.

అప్పుడు వాళ్ళందరూ నూహ్ (అలైహి) దగ్గరికి వెళ్ళి, "నూహ్! మీరు భూలోకవాసుల వైపునకు పంపబడిన మొట్టమొదటి దైవసందేశహరులు. దేవుడు మిమ్మల్ని 'కృతజ్ఞుడయిన దాసుడ'నే బిరుదుతో సత్కరించాడు. అందువల్ల మీరు (దయచేసి) దైవసన్నిధిలో మా గురించి సిఫారసు చేయండి. మేమెలాంటి ఆపదలో చిక్కుకున్నామో చూడండి" అని విన్నవించుకుంటారు.

దానికి హజ్రత్ నూహ్ (అలైహి) "ఈ రోజు నా ప్రభువు ఇదివరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇక ముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయిపోడేమో! నేను నా జాతి ప్రజలను (తొందరపడి) శపించాను. అందుకని నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి పట్ల ఆందోళన పడుతున్నాను. (దేవా!) నన్ను క్షమించు (దేవా!) నన్ను క్షమించు. అందువల్ల మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. (ఓ పని చేయండి) మీరంతా హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) దగ్గరికి వెళ్ళండి" అంటూ వారి విన్నపాన్ని సున్నితంగా నిరాకరిస్తారు.

ఆ తర్వాత మానవులు హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) దగ్గరికి వెళ్ళి, "ఇబ్రాహీం! మీరు దేవుని ప్రవక్త. ఆయనకు ప్రాణస్నేహితులు. కనుక మీరు దయచేసి మా గురించి దేవునికి సిఫారసు చేయండి. మేమెలాంటి విపత్కర పరిస్థితికి లోనయ్యామో చూస్తున్నారు కదా!" అని విన్నవించుకుంటారు.

దానికి హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) "ఈ రోజు నా ప్రభువు ఇదివరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇకముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయి పోడేమో! అదీగాక నేను మూడు సందర్భాలలో అబద్ధమాడాను. అందుకని నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి పట్ల ఆందోళన చెందుతున్నాను. (దేవా!) నన్ను క్షమించు. (దేవా!) నన్ను క్షమించు. కనుక మీరు మరొకరి దగ్గరికి వెళ్ళండి. హజ్రత్ మూసా (అలైహి) దగ్గరికి వెళ్ళండి" అని అంటారు.

దాంతో జనం హజ్రత్ మూసా (అలైహి) దగ్గరికి వెళ్ళి "మూసా! మీరు దేవుని సందేశ హరులు. దేవుడు మీతో నేరుగా సంభాషించి మిమ్మల్ని ప్రత్యేక ప్రవక్తగా నియమించాడు. పైగా ఆయన మీకు యావత్తు మానవుల్లోకెల్లా అత్యధిక గౌరవోన్నతులను ప్రసాదించాడు. అందువల్ల మీరు దయచేసి మా గురించి దేవుని దగ్గర సిఫారసు చేయండి. మా పరిస్థితి చూడండి. మేమెలా ఆపదలో పడి సతమతమవుతున్నామో!" అని అంటారు.

దానికి హజ్రత్ మూసా (అలైహి) "ఈ రోజు నా ప్రభువు ఇదివరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇకముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయి పోడేమో! అదీగాక (నా వల్ల ఒక పొరపాటు జరిగింది) నాకెలాంటి ఆజ్ఞ లభించకపోయినా నేనొక వ్యక్తిని (ఆవేశంలో) హతమార్చాను. అంచేత నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నాను. అందువల్ల మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి.

https://teluguislam.net



హజ్రత్ ఈసా (అలైహి) దగ్గరికి వెళ్ళండి. బహుశా ఆయన మీ పని చేసి పెట్టగలరేమో" అని అంటారు.

ప్రజలు అక్కడ్నుంచి హజ్రత్ ఈసా (అలైహి) దగ్గరికి వెళ్తారు. "ఈసా! మీరు దేవుని ప్రవక్త. దేవుని వచనం కూడా. దేవుడు దాన్ని హజ్రత్ మర్యమ్ (అలైహి) వైపు వది లేశాడు. మీరు దేవుని ఆత్మ(గా) కూడా (ప్రసిద్ధిచెందారు). మీరు శైశవ దశలోనే తల్లి ఒడిలోనుంచి ప్రజలతో మాట్లాడారు. అలాంటి మీరు మా గురించి దేవుని సన్నిధిలో సిఫారసు చేయాలి. మేమెలా సతమతమవుతున్నామో చూస్తున్నారు కదా!" అని అంటారు.

అప్పుడు హజ్రత్ ఈసా (అలైహి) కూడా అదే సమాధానమిస్తూ, "ఈ రోజు నా ప్రభువు ఇదివరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడై ఉన్నాడు. ఇక ముందు కూడా ఎప్పుడూ ఇంత ఉగ్రుడయిపోడేమో!" అని అంటారు. హజ్రత్ ఈసా (అలైహి) ఏదయినా తప్పు చేసినట్లు ఈ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) ప్రస్తావించలేదు. ఆయన ఇంకా ఇలా అంటారు: "స్వయంగా నేను నా పరిస్థితి ఏమవుతుందోనని భయపడి పోతున్నాను. మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. హజ్రత్ ముహమ్మద్ (సల్లం) దగ్గరికి వెళ్ళండి. (ఆయనే మీకు సహాయం చేయగల సమర్థుడు)".

ఆయన జవాబు విని ప్రజలు (ఉసూరుమంటూ) అక్కడ్నుంచి బయలుదేరి ముహమ్మద్ (సల్లం) దగ్గరికి (అంటే నా దగ్గరికి) వస్తారు. "ముహమ్మద్! మీరు దేవుని ప్రవక్త. దైవ ప్రవక్తలందరిలోకెల్లా చిట్టచివరివారు. దేవుడు మీ వెనుకటి, ముందటి పాపాలన్నీ క్షమిం చేశాడు. కనుక దయచేసి మీరయినా మా గురించి దేవుని దగ్గర సిఫారసు చేయండి. మా పరిస్థితి చూస్తున్నారు కదా! మేమెలాంటి ఆపదలో చిక్కుకొని ఉన్నామో!" అని అంటారు.

అప్పుడు నేను (ఆ మైదానం నుండి) బయలుదేరి దేవుని సింహాసనం దగ్గరికి వెళతాను. అక్కడ నా ప్రభువు సన్నిధిలో సాష్టాంపడతాను. అప్పుడు దేవుడు స్తోత్రం కోసం కొన్ని విశేష వచనాలు నా మనసులో నాటుతాడు. అలాంటి స్తోత్ర వచనాలు ఆయన ఇదివరకెప్పుడూ ఎవరికీ నేర్పి ఉండడు. ఆ తరువాత దేవుడు నాతో ఇలా అంటాడు: "ముహమ్మద్! తలపైకెత్తు. ఏం అడగదలచుకున్నావో అడుగు. నీ కోరిక తీరుస్తాను. ఏదయినా సిఫారసు చెయ్యాలనుకుంటే చెయ్యి, నేను నీ సిఫారసును అంగీకరిస్తాను".

అప్పుడు నేను దేవుని దగ్గర సిఫారసు చేస్తాను. నాకు ఒక పరిమితి ఇవ్వబడుతుంది. దాని ప్రకారం నేను అంతమందిని నరకం నుండి వెలికితీసి స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాను. మళ్ళీ దైవసన్నిధిలో హాజరై సాష్టాంగపడతాను. దేవుడు తలచినంతకాలం అదే స్థితిలో ఉంటాను. ఆ తరువాత దేవుడు మళ్ళీ నన్ను సంబోధిస్తూ, "ముహమ్మద్! తలపైకెత్తు. ఏమైనా చెప్పు, వింటాను. నువ్వు అడగదలచుకున్నదేమిటో అడుగు, నీ కోరిక తీరుస్తాను. ఏదయినా సిఫారసు చెయ్యాలనుకుంటే చెయ్యి, నేను నీ సిఫారసును ఆమోదిస్తాను" అని అంటాడు. నేనప్పుడు దేవుడు నాకు నేర్పే విధంగా ఆయన్ని స్తుతిస్తాను. ఆ తరువాత సిఫారసు చేస్తాను. అప్పుడు కూడా నాకో పరిమితి నిర్ణయించబడుతుంది. దాని ప్రకారం నేను అంతమందిని నరకం నుండి వెలికితీసి స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తాను. (ఉల్లేఖకుడు ఇలా అంటున్నాడు: నాకు సరిగ్గా గుర్తులేదు గాని) దైవప్రవక్త (సల్లం) మూడోసారో లేక నాల్గవసారో సిఫారసు

https://teluguislam.net



చేసిన తరువాత ఇలా వేడుకుంటారు: "దేవా! ఇక నరకంలో ఖురాన్ ఆపి వుంచిన వారు తప్ప ఏకదేవోపాసకులెవరూ మిగిలి లేరు (ఖుర్ఆన్ ఆపి వుంచిన వారంటే ఖుర్ఆన్ ఆదేశం ప్రకారం శాశ్వతంగా నరకంలో ఉండేవారని అర్థం). (బుఖారీ -ముస్లిం)

పై హదీసు ద్వారా మనకు ఈ క్రింది విషయాలు బోధపడతాయి.

1) ప్రళయదినాన దేవుడు ఎంత ఉగ్రుడయిపోతాడంటే గొప్ప గొప్ప ప్రవక్తలు సయితం ఆయన సమక్షంలో సిఫారసు చేయడానికి వెనుకాడతారు. ఆ రోజున ప్రవక్తలందరూ దేవుని పట్టు గురించి ఎంతగా భయకంపితులవుతారంటే, ఆ భయంతో వారు కూడా తమల్ని రక్షించేవారు ఎవరైనా వస్తారేమోనని ఎదురు చూస్తుంటారు. ఆ రోజు దైవప్రవక్తల పరిస్థితే అలా ఉంటుందంటే సామాన్య పుణ్యాత్ములు, మహాత్ముల పరిస్థితి గురించి ఇక చెప్పేదేముంది? ఈ విషయం తెలిసి కూడా ఎవరయినా ఆ రోజున షేఖ్ అబ్దుల్ ఖాదిర్ (రహ్మాలై) ముందుకొచ్చి తన గురించి దేవుని దగ్గర సిఫారసు చేస్తారని గాని లేదా ముయీనుద్దీన్ చిష్తీ (రహ్మాలై) తనకు సాయం చేయటానికి వస్తారని గాని లేదా ఖాజా గరీబ్ నవాజ్ (రహ్మాలై) తనకు సాయం చేయటానికి వస్తారని గాని లేదా ఖాజా గరీబ్ నవాజ్ (రహ్మాలై) తనను దేవుని పట్టు నుండి విడిపిస్తారని గాని లేదా సయ్యిద్ అలీ హిజ్వేరీ (రహ్మాలై) తనకు సహాయపడతారని గాని కలలుగంటూ కూర్చుంటే అది వారి అవివేకమే అనుకోవాలి. ఇది ఎలాగుందంటే, ఒక ఉన్నతాధికారి వద్ద అతని నౌకరు ఒకడు తన యజమాని తనకు విధించబోతున్న శిక్షను చూసి భయంతో గజగజా వణుకుతుంటే అదే సమయంలో ఎవడయినా అవసరాల్లో ఉన్న వ్యక్తి వచ్చి ఆ నౌకరు ముందు చేతులు కట్టుకొని నిలబడి "మహానుభావా! మీరే నన్ను కాపాడాలి, మీ యజమాని దగ్గర నా గురించి సిఫారసు చేయాలి" అని వేడుకున్నట్లుంది. కాస్త మీరే ఆలోచించండి! అలాంటి స్థితిలో ఆ నౌకరు తన యజమాని దగ్గర వచ్చిన వ్యక్తి గురించి సిఫారసు చేయగలడా? అతనికేదయినా సహాయం చేయగలడా? చేయలేడు. అతని దగ్గరికి వెళ్ళిన వ్యక్తి మొహం మాడ్చుకొని తిరిగి రావలసి వస్తుంది.

2) ఈ హదీసు ద్వారా బోధపడే రెండో విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) తనకు 'మఖామె మహ్మూద్' స్థానం లభించిన తర్వాత కూడా దేవుని అనుమతి లేనిదే ఎవరి గురించీ సిఫారసు చేయలేరు. అదీగాక అనుమతి గ్రహించటం కోసం ఆయన కొంతకాలం పాటు దేవుని సన్నిధిలో సాష్టాంగ ప్రణామస్థితిలో ఉంటారు. ఆ కాల వ్యవధి ఎంతయినా ఉండొచ్చు. అప్పటి వరకు ఆయన దేవుణ్ణి స్తుతిస్తూ ఉంటారు. దేవుడు తాను తలచినప్పుడు ఆయనకు మానవుల గురించి సిఫారసు చేయటానికి అనుమతిస్తాడు.

ఒక్క నిమిషం ఆలోచించండి!

దేవుడు దైవప్రవక్త (సల్లం)కు పరలోకంలో 'మఖామె మహ్మూద్' పదవిని అనుగ్రహిస్తానని ప్రపంచంలోనే వాగ్దానం చేశాడు. అయినప్పటికీ ప్రళయదినాన ఆయనకు మానవుల గురించి సిఫారసు చేసే ముందు దేవుని నుండి అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. అలాంటప్పుడు ఎవడైనా తాను ప్రళయదినాన తన అభిమానులందరి గురించి దేవునికి సిఫారసు చేస్తానని గానీ, తనను ఆశ్రయించిన వారికి క్షమాభిక్ష పెట్టిస్తానని గానీ, తనపై

https://teluguislam.net



భారం మోపిన వారిని స్వర్గంలోకి తీసుకెళ్తానని గాని ప్రగల్భాలు పలికితే అతనికన్నా పెద్ద దగాకోరు ఇంకెవడుంటాడు? అలాగే ఎవడయినా తన ఊహాజనిత సిఫారసుదారులకు, ముర్షిద్‌లకు కుప్పలు తెప్పలుగా నజరానాలు, నైవేద్యాలు సమర్పించుకొని ఇక ప్రళయ దినాన తన గురించి సిఫారసు స్వీకరించబడటం ఖాయమని తలపోస్తే అతనికన్నా మహామూర్ఖుడు ఇంకెవడుంటాడు?

3) పై హదీసు ద్వారా బోధపడే మూడో విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) లెక్క లేనంత మందిని నరకం నుండి వెలికి తీస్తానని అంటే దేవుడు దానికి ఒప్పుకోడు. ఒక నిర్ణీత సంఖ్యలోనే ఆయన మానవుల్ని నరకం నుండి రక్షించగలరు. ఫలానాస్థాయి విశ్వాసుల వరకు నరకం నుండి వెలికి తీయమని దేవుడు తన ప్రవక్తను ఆదేశిస్తాడు. దీని ద్వారా తెలిసేదేమింటే ముహమ్మద్ (సల్లం) సిఫారసు మూలంగా దేవుడు తలచినవారే నరకం నుండి బ్రతికి బయట పడగలరన్నమాట!

ఇప్పుడు మీరే ఆలోచించండి! ఒకవేళ దేవుడు ప్రళయదినాన షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మలై) గారిని పిలిచి ఆయనకు యాభై లేక వందమంది గురించి సిఫారసు చేసేందుకు అనుమతి ఇచ్చాడనుకోండి. దానికి అబ్దుల్ ఖాదిర్ జీలానీ గారు ఒప్పుకోకుండా "ఓ దేవా! నా అభిమానులు, నన్ను ఆరాధించిన వాళ్ళు లక్షల సంఖ్యలో ఉన్నారు. నేను వారందరినీ నరకం నుండి రక్షిస్తానని" చెప్పి మారాం చేస్తారా? సయ్యిద్ అలీ హిజ్‌వేరీ (రహ్మలై) తాను ఎన్నో వేలమందికి వాగ్దానం చేసి ఉన్నాననీ, కనుక వారినందరినీ నరకం నుండి రక్షించి తీరతానని దేవుని న్యాయస్థానంలో పట్టుబట్టి కూర్చుంటారా? ఇలాంటి భావన, ఇలాంటి ఆలోచన దేవుని, దైవప్రవక్త ఆదేశాల పట్ల ధిక్కారం కాకపోతే మరేమిటి?

4) నాల్గో విషయం - ప్రపంచంలో ఒకే దేవుణ్ణి ఆరాధిస్తూ మరణించిన వారికే పరలోకంలో దైవప్రవక్త (సల్లం)సిఫారసు ప్రయోజనం చేకూర్చగలదు. నరకం నుండి ఏకదైవోపాసకులంతా బయటపడిన తరువాత స్వయంగా దైవప్రవక్తే సిఫారసు చేయటం మానుకుంటారు. పైగా దేవునితో ఇలా విన్నవించుకుంటారు: "దేవా! ఇక నరకంలో ఖుర్‌ఆన్ ఆపి ఉంచినవారు (అంటే దైవతిరస్కారులు, బహుదైవారాధకులు) తప్ప ఇంకెవరూ మిగిలి లేరు."

ఇప్పటి దాకా చెప్పుకున్న విషయాల సారాంశం ఇది:

అ) దేవుని అనుమతి లేనిదే ఏ ప్రవక్తా, ఏ దైవదూతా, మరే మహాత్ముడూ సిఫారసు చేయలేడు.

ఆ) సిఫారసుదారులు దేవుడు అనుమతించినవారి గురించే సిఫారసు చేస్తారు.

ఇ) బహుదైవారాధకుని గురించి దేవుని సన్నిధిలో సిఫారసు చేయటం జరగదు.

ఖురాన్, హదీసుల ద్వారా బోధపడే వాస్తవిక ఇస్లామీయ సిఫారసు భావన ఇదే. దీనికి సంబంధించి మరిన్ని ఆధారాలు మీకు ఈ పుస్తకంలో ముమ్ముందు రాబోయే అధ్యాయాల్లో దొరుకుతాయి. ఇన్షా అల్లాహ్.

https://teluguislam.net



## సిఫారసు భాగ్యానికి నోచుకునేలా చేసే ఆచరణలు

దైవప్రవక్త (సల్లం) చేసే సిఫారసు మూలంగా స్వర్గంలోకి ప్రవేశించే ముస్లింలలో రెండు రకాల వారుంటారు.

1) మొదటి వర్గం వారు నరకంలోకి ప్రవేశించకుండానే కొద్ది కొద్ది మందిగా అందరూ స్వర్గానికి వెళతారు. (దేవుడు మనల్ని కూడా ఆ వర్గంలోనే చేర్చుగాక!)

2) రెండో వర్గం వారు ముందు తాము చేసుకున్న పాపాలకు పరిహారంగా శిక్ష అనుభవించటానికి నరకానికి వెళతారు. ఆ తర్వాత వివిధ సమయాల్లో నరకం నుండి బయటపడి స్వర్గంలోకి ప్రవేశిస్తారు. (దేవుడు మనల్ని ఈ వర్గంలో చేరకుండా రక్షించుగాక!)

మొదటి రకం మానవులనే ఇంకా నాలుగు వర్గాలుగా విభజించవచ్చు.

వాటిలో అదృష్టవంతులతో కూడిన ఒక వర్గం దైవప్రవక్త (సల్లం) సిఫారసు చలువతో ఎలాంటి లెక్క, విచారణ లేకుండానే స్వర్గంలోకి ప్రవేశిస్తుంది.

రెండవ వర్గంవారి కర్మల విచారణ జరుగుతుంది. కాని త్రాసులో వారి పాప కార్యాలకన్నా పుణ్యకార్యాలే ఎక్కువ బరువును తూస్తాయి. దాంతో పాటు దైవప్రవక్త (సల్లం) కూడా సిఫారసు చేయటంతో ఆ అదృష్టవంతులు తిన్నగా స్వర్గానికి వెళతారు.

మూడో వర్గం వారి పరిస్థితి ఎలా ఉంటుందంటే, త్రాసులో వారి పుణ్యకార్యాలు, పాపకార్యాలు సమానంగా ఉంటాయి. ఈ వర్గంవారు మొదట్లో "ఆరాఫ్" అనే చోట ఆగుతారు. ఆరాఫ్ అనేది స్వర్గం మరియు నరకానికి మధ్యఉండే ఓ ఎత్తైన ప్రదేశం. అక్కడ స్వర్గసుఖాలూ ఉండవు. నరక యాతనలూ ఉండవు. ఆరాఫ్ వర్గం వారు ఆ స్థలంలో ఉన్నప్పుడు దైవకారుణ్యాన్ని ఆశిస్తూ ఉంటారు. చివరికి వారు కూడా దైవప్రవక్త (సల్లం) సిఫారసుతో స్వర్గంలోకి ప్రవేశిస్తారు.

ఇకపోతే నాల్గోవర్గం వారు ఎవరంటే, ప్రళయదినాన కర్మలను త్రాసులో తూచినప్పుడు వారి దుష్కర్మలు సత్కర్మలకన్నా ఎక్కువగా ఉంటాయి. దాంతో వారు నరకానికి వెళ్ళటం ఖాయమయిపోతుంది. కాని చివరికి వారు కూడా దైవప్రవక్త (సల్లం) సిఫారసుతో స్వర్గంలోకి ప్రవేశిస్తారు.*

నేరుగా స్వర్గానికి వెళ్ళే ఈ నాలుగు వర్గాలకు చెందిన అదృష్టవంతులైన మానవులు ఒకరి తరువాత మరొకరు ఎంత వ్యవధి తేడాతో స్వర్గానికి వెళతారన్న విషయం దేవునికి మాత్రమే తెలుసు. అయితే ఎవడి విశ్వాసం ఎంత బలంగా ఉంటుందో ఎవరి సదాచరణ ఎంత ఎక్కువగా ఉంటుందో వారు అంతే తొందరగా దైవప్రవక్త సిఫారసు భాగ్యానికి నోచుకుంటారన్న విషయం మాత్రం సుస్పష్టం. దీనికి భిన్నంగా బలహీన విశ్వాసాన్ని కలిగి తక్కువ మోతాదులో సదాచరణ చేసిన వారికి దైవప్రవక్త సిఫారసు ఆలస్యంగా లభిస్తుంది.

రెండవ కోవకు చెందిన విశ్వాసులు తమ పాపాలకు పరిహారంగా కొంతకాలం పాటు నరకంలో శిక్షను అనుభవిస్తారు. ఆ తరువాత దైవప్రవక్త (సల్లం) సిఫారసు సాయంతో నరకం నుండి బయటపడి స్వర్గానికి వెళతారు.

https://teluguislam.net



తక్కువ పాపాలు చేసుకున్న వారికి దైవప్రవక్త సిఫారసు భాగ్యం త్వరగా లభిస్తుంది. ఎక్కువ పాపాలు చేసిన వారికి ఆలస్యంగా లభిస్తుంది. చివరికి తమ హృదయాల్లో ఆవగింజంత లేక అంతకన్నా తక్కువ విశ్వాసమున్న వారికి కూడా దైవప్రవక్త సిఫారసు భాగ్యం లభిస్తుంది.

దీని ద్వారా రెండు విషయాలు బోధపడుతున్నాయి.

1) దైవప్రవక్త (సల్లం) సిఫారసు ఉంటే చాలు ఇక విశ్వాసం, సదాచరణలతో పని లేదని భావించటం అవివేకం.

2) దైవప్రవక్త (సల్లం) సిఫారసు పూర్తిగా విశ్వాసం, సదాచరణలపైనే ఆధారపడి ఉంటుంది. ఎవరి విశ్వాసం ఎంత బలంగా ఉంటుందో, ఎవరి సదాచారణ ఎంత ఎక్కువగా ఉంటుందో అంతే త్వరగా వారు దైవప్రవక్త సిఫారసు భాగ్యానికి నోచుకుంటారు. దీనికి భిన్నంగా ఎవరి విశ్వాసం బలహీనంగా ఉంటుందో, ఎవరి సదాచరణ తక్కువగా ఉంటుందో వారికి దైవప్రవక్త సిఫారసు ఆలస్యంగా లభిస్తుంది.

సత్కార్యాలన్నీ విశ్వాసుల్ని దైవప్రవక్త సిఫారసు సమీపానికి చేరుస్తాయి. అయితే కొన్ని ప్రత్యేక ఆచరణలున్నాయి, వాటిని ఆచరించేవారి గురించి తాను దేవుని దగ్గర సిఫారసు చేస్తానని స్వయంగా దైవప్రవక్తే వాగ్దానం చేశారు. వీలైనంత త్వరగా కారుణ్యమూర్తి సిఫారసు భాగ్యానికి నోచుకోవాలని అభిలషించేవారు ఈ ఆచరణల్ని ప్రపంచంలోని సిరిసంపదలన్నిటికన్నా విలువైనవిగా భావించాలి. మేము వాటిని ఇక్కడ క్లుప్తంగా ప్రస్తావిస్తున్నాం. వాటి వివరాలు వచ్చే అధ్యాయాల్లో కూడా ఉన్నాయి.

### 1) నిత్యం దైవగ్రంథ పారాయణం

ప్రళయదినాన దివ్యఖురాన్ తనను అధ్యయనం చేసేవారి కోసం (దేవుని సన్నిధి)లో సిఫారసుదారుగా వ్యవహరిస్తుందని దైవప్రవక్త (సల్లం) ఒకానొక సందర్భంగా ప్రవచించారు (ముస్లిం). కనుక తామెల్లరూ వీలైనంత ఎక్కువగా దివ్యఖురాన్‌ను పారాయణం చేస్తూ ఉండాలి.

### 2) సూరె బఖరా, సూరె ఆలి ఇమ్రాన్‌ల పారాయణం

పై రెండు సూరాలూ తమల్ని పఠించేవారికి అనుకూలంగా దేవునితో వాదిస్తాయని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు (ముస్లిం). అంటే వారిని మన్నించి స్వర్గంలోకి ప్రవేశింపజేయమని దేవుని దగ్గర సిఫారసు చేస్తాయన్న మాట!

### 3) సూరె ముల్క్‌ను అత్యధికంగా పఠిస్తూ ఉండాలి

సూరెముల్క్ తనను పఠించేవారిని దేవుడు మన్నించేంతవరకు వారి గురించి సిఫారసు చేస్తూనే ఉంటుందని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు (ఇబ్నెమాజా).

### 4) తహజ్జుద్ ఆరాధన

దైవప్రవక్త (సల్లం) తన అనుచరుడు ఒకతనికి హితోపదేశం చేస్తూ, "నా సిఫారసు భాగ్యం పొందాలంటే వీలైనంత ఎక్కువగా నఫిల్ (స్వచ్ఛంద) నమాజులు చెయ్యి" అని

★ 'అఖీదయె తహావియా' గ్రంథంలోని 'షిఫాఅత్' ప్రకరణం.

https://teluguislam.net


అన్నారు (ముస్లిం). నఫిల్ నమాజుల్లో తహజ్జుద్ నమాజ్ అన్నిటికన్నా శ్రేష్ఠమైనదనే విషయాన్ని గ్రహించాలి (ముస్లిం).

### 5) ఉదయం సాయంత్రం పదేసి సార్లు దరూద్ షరీఫ్ పఠించటం

ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు చొప్పున తనపై దరూద్ పఠించే వ్యక్తికి తన సిఫారసు లభిస్తుందని స్వయంగా దైవప్రవక్త (సల్లం) ప్రవచించారు (తబ్రానీ). దరూద్ షరీఫ్ విషయంలో గమనార్హమైన విషయం ఏమిటంటే, పై హదీసులో దైవప్రవక్త (సల్లం) చేసిన వాగ్దానం సంప్రదాయబద్ధమైన (మస్నూన్) దరూద్ షరీఫ్ పఠించే వ్యక్తికే వర్తిస్తుంది. కాల్పనికమైన దరూద్‌లు ఉదాహరణకు దరూదె తాజ్, దరూదె మాహీ, దరూదె లిఖ్ఖీ మొదలగు వాటిని పఠించటం వల్ల ఎలాంటి లాభం ఉండదు. వాటి ద్వారా దైవప్రవక్త సిఫారసు ప్రాప్తించదు. పైగా సంప్రదాయ విరుద్ధమైన దరూద్‌లు ప్రళయదినాన తమపాలిట తలవొంపుగా పరిణమించవచ్చు. నమాజుల్లో చదువబడే దరూదె ఇబ్రాహీమ్ అన్నిటికన్నా శ్రేష్ఠమైన దరూద్. అది చదివితే చాలా ఎక్కువ పుణ్యం లభిస్తుంది. కాని ఎవరైనా సమయాభావం మూలంగా "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వ అలా ఆలి ముహమ్మద్"[1] అని అంటే వారికి కూడా కారుణ్యమూర్తి (సల్లం) సిఫారసు లభించగలదని ఆశించవచ్చు. ఇన్షా అల్లాహ్.

### 6) అజాన్ తరువాత దైవప్రవక్త (సల్లం) కోసం ప్రార్థించటం

ఎవరయినా అజాన్ విన్న తరువాత, "అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దావ తిత్తామ్మహ్ వస్సలాతిల్ ఖాయిమహ్ ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫజీలత వబ్అస్‌హు మఖామం మహ్మూద నిల్లజీ వఅత్తహూ" (దేవా! ఈ పరిపూర్ణ (ఏకదైవోపాసనా) పిలుపుకు, స్థాపించబడే నమాజుకు ప్రభువా! నీవు ముహమ్మద్ (సల్లం)తో వాగ్దానం చేసిన 'వసీలా'ను, వైశిష్ట్యాన్ని, 'మఖామె మహ్మూద్'ను ఆయనకు ప్రసాదించు) అని ప్రార్థిస్తే ప్రళయదినాన అతని గురించి సిఫారసు చేసే పూచీ తనదని దైవప్రవక్త (సల్లం) అన్నారు. (బుఖారీ)[1]

### 7) మూడుసార్లు స్వర్గాన్ని అర్థించటం

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా మూడుసార్లు తనకు స్వర్గాన్ని ప్రసాదించమని దేవుణ్ణి అర్థిస్తే స్వర్గం అతని గురించి సిఫారసు చేస్తుంది. (ఇబ్నెమాజా)

### 8) మూడుసార్లు నరకం నుండి శరణు వేడుకోవటం

దైవప్రవక్త (సల్లం) ప్రవచించారు: ఎవరయినా మూడుసార్లు నరకం నుండి శరణు వేడుకుంటే అతని గురించి నరకం సిఫారసు చేస్తుంది. (ఇబ్నెమాజా)

### 9) మదీనాలో స్థిరపడటం వల్ల కలిగే బాధలపై సహనం వహించటం

దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు. మదీనాలో స్థిరపడినప్పుడు కలిగే బాధలపై సహనం వహించే వ్యక్తి గురించి నేను సిఫారసు చేస్తాను (ముస్లిం).

పై తొమ్మిది ఆచరణలు ప్రళయదినాన మనిషి సిఫారసుకు ఉపకరిస్తాయి. ఇక

---

1) ఈ వాక్యాలు నసాయీలోనివి. దరూద్ షరీఫ్‌కు సంబంధించి మరిన్ని వివరాల కోసం తఫ్హీముస్సున్నహ్ ఆరో భాగమైన 'దరూద్ షరీఫ్ శుభాలు' పుస్తకం చూడండి.

https://teluguislam.net

ఆ సిఫారసు మహాసాగరం నుండి మనిషి సెలయేరును తోడుకుంటాడో లేక కొన్ని చుక్కల తోనే సంతృప్తి చెందుతాడో అది అతనిష్టం.

## కృతజ్ఞత తప్పనిసరి

దేవుడు ప్రతి మానవుడికి లెక్కలేనన్ని వరాలను ప్రసాదించాడు. వాటిలో కొన్ని మనిషి అడక్కుండానే దేవుడు అతనికి ప్రసాదించినవయితే మరికొన్నిటిని అడిగిన తరువాత దేవుడు అతనికి ప్రసాదించాడు. కళ్ళు, ముక్కు, నాలుక, చెవి, గుండె, మెదడు, కాళ్ళు చేతులు మొదలగు వరాలను దేవుడు ప్రతి మానవుడికి అడక్కుండానే ప్రసాదించాడు. ఈ వరాలు ఎంత అమూల్యమైనవంటే దేవుడు దివ్యఖురాన్‌లో వాటిని గురించి ఇలా అంటున్నాడు:

"ఆయన మీకు చెవులు ఇచ్చాడు. కళ్ళు ఇచ్చాడు. ఆలోచించే మనస్సూ ఇచ్చాడు- మీరు కృతజ్ఞులు కావాలని". *(అన్ నహ్ల్:78)*

మరికొన్ని వరాలు ఎలాంటివంటే మానవాళి మనుగడ, దాని ఉనికి వాటిపైనే ఆధారపడి ఉంది. ఉదా : సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, నదులు, సముద్రాలు, కొండలు, గుట్టలు, చెట్లు, గాలి, నీరు మొదలగునవి. ఈ వరాలపై కూడా దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. దివ్యఖురాన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"మేము మిమ్మల్ని ధరణిపై అధికారాలతో వసింపజేశాము.
ఇక్కడ మీ కొరకు ఉపాధి వసతులను ఏర్పాటు చేశాము.
కాని మీరు కృతజ్ఞులు కావటం అనేది బహు అరుదు." *(అల్ ఆరాఫ్:10)*

ఈ వరాలన్నిటినీ దేవుడు ముస్లింలకు ముస్లిమేతరులకు సమానంగా ప్రసాదించాడు. అది కూడా ఎంత ఎక్కువగా ప్రసాదించాడంటే వాటిని మనం లెక్కపెట్టలేము. అల్లాహ్ అంటున్నాడు:

"మీరు అల్లాహ్ (ప్రసాదించిన) అనుగ్రహాలను లెక్కించదలిస్తే, లెక్కించలేరు". *(అన్ నహ్ల్:18)*

వీటన్నిటికన్నా గొప్పవరం మరొకటుంది. దాన్ని దేవుడు కేవలం ముస్లింలకు మాత్రమే ప్రసాదించాడు. అదే (ఈమాన్) విశ్వాసం - దేవుని మీద విశ్వాసం, దైవప్రవక్తల మీద విశ్వాసం, దైవగ్రంథాల మీద విశ్వాసం, దైవదూతల మీద విశ్వాసం, విధి వ్రాతమీద విశ్వాసం, స్వర్గం, నరకం మీద విశ్వాసం. ఆ విశ్వాస భాగ్యాన్ని ప్రసాదించిన తరువాత దేవుడు ఈ సమాజానికి చేసిన మరో మహోపకారం ఏమిటంటే వారిని దైవప్రవక్తలకు నాయకుడైన ముహమ్మద్ ప్రవక్త అనుచర సమాజంగా పుట్టించాడు. ప్రళయదినాన ఆ ప్రవక్తకు 'మఖామె మహ్మూద్' అనే గొప్ప స్థానం లభిస్తుంది. ఆయనగారి 'షిఫాఅతె ఉజ్మా' (మహా సిఫారసు) తోనే సిఫారసు కార్యక్రమం మొదలవుతుంది. అందరికన్నా ముందు ఆయన సిఫారసునే వినటం జరుగుతుంది. అందరికన్నా ముందు ఆయన

---

*1) ముస్లిం గ్రంథంలోని హదీసులో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి: ముఅజ్జిన్ పలుకులకు జవాబు పలికిన తరువాత ఈ విధంగా ప్రార్థించిన వ్యక్తికి నా సిఫారసు అనివార్యమయిపోతుంది.*

https://teluguislam.net


సిఫారసే ఆమోదించబడుతుంది. ఆయన సిఫారసుతోనే స్వర్గద్వారం తెరువబడుతుంది. ఆయన సిఫారసుతోనే విశ్వాసుల్లోని తొట్టతొలి అదృష్టవంతమైన వర్గం ఎలాంటి లెక్క, విచారణ లేకుండా స్వర్గంలోకి ప్రవేశిస్తుంది. ఆయన సిఫారసుతోనే అరాఫ్‌వాసులు స్వర్గంలోకి ప్రవేశిస్తారు. ఆయన సిఫారసుతోనే అనేకమంది తమకు నరకశిక్ష ఖాయమయి నప్పటికీ నరకం నుండి రక్షించబడి స్వర్గంలోకి ప్రవేశిస్తారు. ఆయన సిఫారసుతోనే ఘోర పాపాత్ముల్ని సయితం నరకం నుండి వెలికి తీసి స్వర్గంలోకి ప్రవేశింపజేయటం జరుగు తుంది. ఆయన సిఫారసుతోనే బార్లీ గింజంత విశ్వాసమున్నవారు కూడా నరకం నుండి రక్షించబడి స్వర్గంలోకి ప్రవేశింపజేయ బడతారు. ఆయన సిఫారసుతోనే పరమాణువంత విశ్వాసమున్నవారు కూడా నరకం నుండి రక్షించబడి స్వర్గానికి వెళతారు. ఆయన సిఫారసు తోనే ఆవగింజంత విశ్వాసమున్నవారు కూడా నరకం నుండి రక్షించబడి స్వర్గంలోకి ప్రవేశిస్తారు. దైవప్రవక్త (సల్లం) వైశిష్ట్యాన్ని, ఆయన గొప్పదనాన్ని చూసి ప్రళయదినాన ఇతర దైవప్రవక్తలు కూడా కించిత్ అసూయ చెందుతారు.

ప్రళయదినాన ఇతర దైవప్రవక్తలందరూ "నఫ్సీ, నఫ్సీ' అంటూ తమ ప్రాణాల రక్షణ గురించి చింతిస్తూ ఉంటారు. కాని ప్రవక్తల నాయకుడు ముహమ్మద్ (సల్లం) మాత్రం అలాంటి పరిస్థితిలో కూడా "ప్రభూ! నా అనుచర సమాజం, ప్రభూ! నా అనుచర సమాజం' ' అంటూ తన అనుచర సమాజ మన్నింపు కోసం, దాని క్షేమం కోసం పరితపిస్తూ ఉంటారు.

ఒక్కొక్క ప్రార్థన చొప్పున దైవప్రవక్తలందరి ప్రార్థనలు అంగీకరిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. దైవప్రవక్తలందరూ ప్రపంచంలోనే ఆ ప్రార్థనలు చేసుకున్నారు. కాని మన ప్రవక్త (సల్లం) ఒక్కరే తన ప్రార్థనను తన అనుచర సమాజ సిఫారసు కోసం భద్రపరచు కున్నారు (ముస్లిం). ఇహలోకంలో ఉన్నా పరలోక కాఠిన్యాలను తలచుకొని , 'అల్లాహుమ్మ ఉమ్మతీ, అల్లాహుమ్మ ఉమ్మతీ' అంటూ అశ్రువులు సెలయేరులై ప్రవహించేలా ఏడ్చి తన అనుచర సమాజ మన్నింపు కోసం వేడుకున్న కారుణ్యమూర్తి, మానవ మహోపకారి మన ప్రవక్తే (ముస్లిం). తను కోరుకుంటే తన అనుచర సమాజంలోని సగం మందిని స్వర్గానికి పంపించుకోవచ్చునీ లేదా తను కోరుకుంటే సిఫారసు హక్కును భద్రపరచుకోవచ్చునీ దేవుడు ఎంపిక అధికారాన్ని ప్రసాదించింది మన కారుణ్య ప్రవక్తకే. అప్పుడాయన మనలాంటి పాపాత్ముల రక్షణ కోసం తన సిఫారసు హక్కును దాచి ఉంచుకోవటానికే ఇష్టపడ్డారు. అలాంటి కారుణ్య ప్రవక్త కోసం మనం కోటానుకోట్ల సార్లు కారుణ్య ప్రార్థనలు చేసినా తక్కువే!

దేవుడు అలాంటి దివ్యప్రవక్త అనుచర సమాజంగా పుట్టించి ఉ మ్మతె ముహమ్మదీయాకు ఎంత పెద్ద ఉపకారం చేశాడంటే, ఆ సమాజంలోని ప్రతి వ్యక్తీ తాను తీసుకునే ప్రతి శ్వాసతో పాటు కారుణ్య ప్రభువైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుకున్నా జీవితాంతం ఆ రుణాన్ని తీర్చు కోలేడు. ముఖ్యంగా దైవప్రవక్త (సల్లం) సిఫారసు తప్ప గత్యంతరంలేని నా లాంటి పాపాత్ము లయితే ఆ మహోపకారం లభించినందుకు దైవానికి కృతజ్ఞతలు తెల్పుకోవటాన్ని నమాజ్, ఉపవాసాల్లాగా విధిగా చేసుకోవాలి!

https://teluguislam.net


మాటలతో, చేతలతో రెండు విధాలుగానూ దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మాటలతో కృతజ్ఞతలు తెలుపుకోవటంలో భాగంగా-దేవుణ్ణి స్తుతించాలి. ఆయన పవిత్రతను కొనియాడాలి. ఆయన గొప్పదనాన్ని చాటాలి. ఆయన తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనే మాట నిత్యం నాలుక అంచు మీదుండాలి. దేవుణ్ణి ధ్యానించాలి. అత్యధికంగా సంప్రదాయ బద్ధమైన ప్రార్థనలు (మస్నూన్ దుఆలు) చేసుకుంటూ ఉండాలి.

ఇకపోతే చేతల ద్వారా కృతజ్ఞతలు తెలుపుకునే పద్ధతి ఏమిటంటే-మనిషి తాను అలసిపోయేంత వరకు దేవుణ్ణి ఆరాధించాలి. అత్యధికంగా నఫిల్ (స్వచ్ఛంద) నమాజులు చేయాలి. వీలైనంత ఎక్కువగా నఫిల్ ఉపవాసాలు పాటించాలి. స్వచ్ఛందంగా దానధర్మాలు చేస్తుండాలి. నిత్యం దివ్యఖురాన్‌ను పారాయణం చేస్తూ ఉండాలి. ఇవన్నీ దైవానికి చేతల ద్వారా కృతజ్ఞతలు తెలుపుకునే పద్ధతులు. దివ్యఖురాన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"నిజంగా మీరు అల్లాహ్‌ను ఆరాధించేవారు అయితే
ఆయన చేసిన మేలునకు కృతజ్ఞతలు తెలుపండి". *(అన్ నహ్ల్:114)*

దేవునికి భయపడటం, ఆయన ప్రసన్నతను బడయటం, ఆయనకు విధేయత చూపటం, ఆయనకు భయపడి పాపాలకు దూరంగా ఉండటం కూడా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోవటంతో సమానమే. దేవుడు దివ్యఖురాన్‌లో ఒకచోట ఇలా సెలవిచ్చాడు:

"అల్లాహ్ పట్ల కృతఘ్నతకు దూరంగా ఉండండి.
తద్వారా మీరు కృతజ్ఞులయ్యే అవకాశం ఉంది." *(ఆలి ఇమ్రాన్ :123)*

కనుక మనం మన మాటల ద్వారా, చేతల ద్వారా రెండు విధాలుగానూ దైవానికి తప్పకుండా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. కృతజ్ఞతలు తెలుపుకునే సద్బుద్ధిని ప్రసాదించమని కూడా దేవుణ్ణి వేడుకుంటూ ఉండాలి.

"ప్రభూ! నాకూ, నా తల్లిదండ్రులకూ నీవు ప్రసాదించిన మహాభాగ్యాలకు గాను నీకు కృతజ్ఞతలు తెలిపే, నీవు ఇష్టపడే సత్కార్యాలు చేసే సద్బుద్ధిని ప్రసాదించు. ఇంకా, నా సంతానాన్ని కూడా మంచివారుగా చేసి నాకు సుఖాన్ని ఇవ్వు. నేను నీ సన్నిధిలో పశ్చాత్తాప పడుతూ నీ వైపునకు మరలుతున్నాను. నేను విధేయు (ముస్లిమ్)లైన దాసులలోని వాడను."
*(అల్ అహ్ఖాఫ్:15)*

మహాశయులారా !

దైవకృపవల్ల "తఫ్హీముస్సున్నహ్" పుస్తక పరంపరలోని పదహారవ పుస్తకం 'షిఫాఅత్ ఆదేశాలు' ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. దైవం తలిస్తే దీని తర్వాత 'సమాధి వివరాలు' అనే పుస్తకం రాబోతోంది.

మునుపటిలాగే ఈ పుస్తకంలో కూడా హదీసుల ప్రామాణికత కోసం అన్ని జాగ్రత్తలూ తీసుకోవటం జరిగింది. ఈ విషయంలో ప్రముఖ హదీసువేత్త ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్‌బానీ (రహ్మాలై) గారి పరిశోధనలపై ఆధారపడటం జరిగింది.

గ్రంథ సంకలనం చేస్తున్నప్పుడు నాకు నా పరిమితమైన జ్ఞానం, నిస్సహాయతలతో పాటు నా లోపాలు, బలహీనతలు కూడా తెలుస్తూనే ఉంటాయి. కాని దయామయుడైన

https://teluguislam.net



ప్రభువు కారుణ్యం నా తప్పులకన్నా ఎంతో విస్తృతమైనది. అదే నా పరలోక ప్రయాణానికి సామగ్రి కూడా. కరుణామయుడైన ఆ ప్రభువు నా చిన్న, పెద్ద, వెనుకటి, ముందటి, అంతరంగిక, బాహ్యపరమైన తప్పులన్నిటినీ మన్నిస్తాడని ఆశిస్తున్నాను. నా పరిమిత జ్ఞానాన్ని, నా నిస్సహాయతను తన కారుణ్యతెరల మరుగున ఉంచుతాడని భావిస్తున్నాను.

గతకొన్ని సంవత్సరాలుగా హదీసు పుస్తకాలను వెలువరించటంలో తమ వంతు కృషిని అందజేస్తూ, అడుగడుగునా నాకు అన్ని విధాలా సహాయపడ్తూ వస్తున్న గౌరవనీయులైన పండితులకు, నా సన్నిహితులకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సదా నా శ్రేయోభిలాషులైన పాఠకులకు కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇంకా హదీసు జ్ఞానాన్ని విస్తరింపజేయాలనే ఉద్దేశ్యంతో వివిధ భాషల్లోకి ఈ పుస్తకాలను అనువదిస్తున్న వారందరికీ నా అభినందనలు. కంపోజింగ్, ప్రింటింగ్ లాంటి క్లిష్టమైన సమస్యల్ని అధిగమించ టంలో సోదరులు ఖాలిద్ మహ్మూద్ కైలానీ ఇంకా హారూన్ రషీద్ కైలానీలు నాకు ఎనలేని సహాయాన్ని అందిస్తున్నారు. పరమప్రభువైన అల్లాహ్ వీరందరికి ప్రపంచంలోనూ, పరలోకంలోనూ తన అనుగ్రహాల్ని ప్రసాదించుగాక! ఇహపరాల్లోనూ సమున్నత గౌరవాన్ని ప్రసాదించుగాక! ఆమీన్!

సకలలోక ప్రభువా! మేమంతా నిస్సహాయులం, అల్పులం, పాపాత్ముల మైన నీ దాసులం. హదీసుజ్ఞానాన్ని ప్రచారం చేసే ఉద్దేశ్యంతో మేము చేసిన ఈ చిరుకృషిని నీవు నీ కరుణాకటాక్షాలతో స్వీకరించు. ప్రళయదినాన మేము కారుణ్యప్రవక్త సిఫారసును పొందటానికి దీన్ని సాధనంగా మలచు. ఆమీన్!

"రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంతస్సమీవుల్ అలీం.
వ తుబ్ అలైనా ఇన్నక అంతత్తవ్వాబుర్రహీం".

1 రమ్‌జానుల్ ముబారక్ హి.శ. 1428
సెప్టెంబర్ 2, 2008.

ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ
రియాద్, సౌదీ అరేబియా.

https://teluguislam.net



# షిఫాఅత్ అంటే ఏమిటి?

**1వ అంశం :** షిఫాఅత్ అంటే ఒకరి గురించి సిఫారసు చేయటం. ఆ సిఫారసు మంచిదయినా కావచ్చు లేక చెడ్డదయినా కావచ్చు.

﴿ مَنْ يَّشْفَعْ شَفَاعَةً حَسَنَةً يَّكُنْ لَّهُ نَصِيبٌ مِّنْهَا وَ مَنْ يَّشْفَعْ شَفَاعَةً سَيِّئَةً يَّكُنْ لَّهُ كِفْلٌ مِّنْهَا وَ كَانَ اللهُ عَلٰى كُلِّ شَيْءٍ مُّقِيتًا ۝ ﴾ (85:4)

"మంచి విషయం నిమిత్తం సిఫారసు చేసేవానికి (అది ఆమోదించబడినా లేక ఆమోదించ బడకపోయినా సరే) దాని పుణ్యంలో భాగం లభిస్తుంది. అలాగే చెడు విషయం నిమిత్తం సిఫారసు చేసేవానికి దాని పాపంలో భాగం లభిస్తుంది. అల్లాహ్ ప్రతి వస్తువుపై తన దృష్టిని ఉంచుతాడు". *(అన్ నిసా:85)*

عَنْ مُعَاوِيَةَ بْنِ أَبِي سُفْيَانَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ (( اِشْفَعُوْا تُؤْجَرُوْا. )) رَوَاهُ النَّسَائِيُّ (صحيح)

హజ్రత్ ముఆవియా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (మంచి విషయం నిమిత్తం) సిఫారసు చేయండి. పుణ్యం లభిస్తుంది. *(నసాయి - సహీహ్)*[1]

**2వ అంశం :** షరీఅత్ పరంగా 'షిఫాఅత్' అంటే దైవదూతలు, దైవప్రవక్తలు, ఇంకా మహాత్ములైన విశ్వాసులు ప్రళయదినాన ఏకదేవోపాసకులయిన పాపాత్ముల గురించి దేవునికి సిపారసు చేయటం. దాని తరువాత వారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు.

عَنْ اَبِيْ سَعِيْدِ نِ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ مَرْفُوْعًا قَالَ (( فَيَقُوْلُ اللهُ عَزَّوَجَلَّ شَفَعَتِ الْمَلَائِكَةُ وَ شَفَعَ النَّبِيُّوْنَ وَ شَفَعَ الْمُؤْمِنُوْنَ وَ لَمْ يَبْقَ اِلاَّ اَرْحَمُ الرَّاحِمِيْنَ فَيَقْبِضُ قَبْضَةً مِّنَ النَّارِ فَيُخْرِجُ مِنْهَا قَوْمًا لَمْ يَعْمَلُوْا خَيْرًا قَطُّ. )) رَوَاهُ مُسْلِمٌ (1)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం ప్రళయదినాన దేవుడు ఇలా అంటాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు:

"నా దూతలు సిఫారసు చేశారు. ప్రవక్తలు కూడా సిఫారసు చేశారు. విశ్వాసులూ సిఫారసు చేశారు. ఇక ఎవరూ మిగల్లేదు ఒక్క కరుణామయు లందరిలో గొప్ప కరుణామయుడు (అంటే నేను) తప్ప."

అలా అని దేవుడు నరకం నుండి తన పిడికిలి నిండా మానవుల్ని పట్టుకొని నరకం నుండి బయటికి తీస్తాడు. వారు (ఏకదైవోపాసకులై ఉంటారు. కాని జీవితంలో) ఒక్క మంచి పనయినా చేసి ఉండరు. *(ముస్లిం)*[2]

---

*1) అల్బానీగారి సహీహ్ సుననె నసాయి జకాత్ ప్రకరణం.* (సహీహ్ సుననే నసాయి 2557) *2) సహీహ్ ముస్లిం విశ్వాస ప్రకరణం.*

https://teluguislam.net



# సిఫారసు అనేది తథ్యం

**3వ అంశం:** ఏకదైవోపాసకులైన పాపాత్ముల్ని సిఫారసు అనంతరం దేవుడు నరకం నుండి వెలికితీసి స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాడు.

عَنْ حَمَّادِ بْنِ زَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قُلْتُ لِعَمْرِو بْنِ دِيْنَارٍ أَسَمِعْتَ جَابِرَ بْنَ عَبْدِ اللهِ يُحَدِّثُ عَنْ رَسُوْلِ اللهِ ﷺ إِنَّ اللهَ عَزَّوَجَلَّ يُخْرِجُ قَوْمًا مِنَ النَّارِ بِالشَّفَاعَةِ قَالَ نَعَمْ رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ హమ్మాద్ బిన్ జైద్ (రహ్మాలై) కథనం: నేనొకసారి అమ్ర్ బిన్ దీనార్ (రహ్మాలై)తో మాట్లాడుతూ "దేవుడు సిఫారసు మూలంగా కొంతమందిని నరకం నుండి వెలికితీస్తాడనే హదీసును జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) దైవప్రవక్త నుండి ఉల్లేఖిస్తుండగా మీరు విన్నారా?'' అని అడిగాను. దానికాయన "అవును విన్నాను" అని సమాధానమిచ్చారు. *(ముస్లిం)*[1]

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ سَمِعَهُ مِنَ النَّبِيِّ ﷺ بِأُذُنَيْهِ يَقُوْلُ (( إِنَّ اللهَ عَزَّوَجَلَّ يُخْرِجُ نَاسًا مِنَ النَّارِ فَيُدْخِلُهُمُ الْجَنَّةَ . )) رَوَاهُ مُسْلِمٌ

"దేవుడు కొంతమందిని (సిఫారసు జరిగిన తరువాత) నరకం నుండి వెలికితీసి స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాడు" అని దైవప్రవక్త (సల్లం) చెబుతుండగా హజ్రత్ జాబిర్ (రజి) తన చెవులారా విన్నారు. *(ముస్లిం)*[2]

---

*1)* సహీహ్ ముస్లిం విశ్వాసాల ప్రకరణం.

*2)* సహీహ్ ముస్లిం విశ్వాసాల ప్రకరణం.

https://teluguislam.net



# 'సిఫారసు' విషయంలో బహుదైవత్వ భావనలు

**4వ అంశం:** ప్రవక్తలు, పుణ్యాత్ములు, మహాత్ములు ప్రళయదినాన దేవుని దగ్గర సిఫారసు చేసి తాము తలచిన వారందరికి క్షమాభిక్ష పెట్టించగలరని, దేవుడు వారి సిఫారసు త్రోసిపుచ్చడని నమ్మటం బహుదైవత్వ (షిర్క్) విశ్వాసం.

﴿ وَ يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللهِ مَا لَا يَضُرُّهُمْ وَ لَا يَنْفَعُهُمْ وَ يَقُوْلُوْنَ هٰؤُلَآءِ شُفَعَآؤُنَا عِنْدَ اللهِ قُلْ أَتُنَبِّئُوْنَ اللهَ بِمَا لَا يَعْلَمُ فِي السَّمٰوٰتِ وَ لَا فِي الْاَرْضِ سُبْحٰنَهٗ وَ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ○ ﴾ (18:10)

"ఈ ప్రజలు అల్లాహ్‌ను త్రోసిరాజని తమకు నష్టాన్ని గానీ, లాభాన్ని గానీ కలిగించలేని వారిని పూజిస్తున్నారు. పైగా "వారు మా గురించి అల్లాహ్ దగ్గర సిఫారసు చేస్తారు" అని అంటున్నారు. ప్రవక్తా! వారితో ఇలా అను: ఆకాశాలలో గానీ, భూమిలో గానీ అల్లాహ్ ఎరుగని విషయాన్ని గురించి ఆయనకు మీరు తెలుపుతున్నారా?" ఆయన పరిశుద్ధుడు. ఈ ప్రజలు చేసే షిర్కుకు అతీతుడూ, ఉన్నతుడూను". *(యూనుస్:18)*

﴿ وَ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللهِ اٰلِهَةً لَعَلَّهُمْ يُنْصَرُوْنَ ○ لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَهُمْ وَ هُمْ لَهُمْ جُنْدٌ مُّحْضَرُوْنَ ○ ﴾ (75-74:36)

"వారు అల్లాహ్‌ను కాదని ఇతరులను దేవుళ్ళుగా చేసుకున్నారు. తమకు వారి నుండి సహాయం లభిస్తుందని ఆశలు పెట్టుకొని ఉన్నారు. కాని వాస్తవానికి వారు (ఆ మిథ్యా దేవుళ్ళు) వారికి ఏ సహాయమూ చేయలేరు. అయినా ప్రజలు వారి కోసం సైన్యం లాగా సర్వ సన్నద్ధులై ఉన్నారు." *(యాసీన్: 74-75)*

﴿ وَالَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖ أَوْلِيَآءَ مَا نَعْبُدُهُمْ إِلَّا لِيُقَرِّبُوْنَآ إِلَى اللهِ زُلْفٰى إِنَّ اللهَ يَحْكُمُ بَيْنَهُمْ فِيْ مَا هُمْ فِيْهِ يَخْتَلِفُوْنَ ○ إِنَّ اللهَ لَا يَهْدِيْ مَنْ هُوَ كٰذِبٌ كَفَّارٌ ○ ﴾ (3:39)

"ఇక ఆయనను (అల్లాహ్‌ను) కాదని ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు, "వారు మమ్మల్ని అల్లాహ్ దగ్గరికి చేరుస్తారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాం" అని అంటారు. అల్లాహ్ నిశ్చయంగా వారు విభేదిస్తున్న అన్ని విషయాలను గురించి వారి మధ్య తీర్పు చెబుతాడు. అసత్యవాదీ, సత్యధిక్కారీ అయిన ఏ వ్యక్తికీ అల్లాహ్ సన్మార్గం చూపడు." *(సూరె జుమర్:3)*

https://teluguislam.net



**5వ అంశం :** ఫలానా ఆయన దేవునికి ప్రియమయిన దాసుడనీ, దేవుడు తన అధికారాల్లో కొన్నింటిని అతనికి ప్రదానం చేశాడనీ, తత్కారణంగా ప్రళయ దినాన ఆయన సిఫారసు తమల్ని దైవశిక్ష నుండి విడిపిస్తుందనే విశ్వాసం షిర్క్ (బహుదైవత్వ) విశ్వాసం.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ كَانَ الْمُشْرِكُوْنَ يَقُولُونَ لَبَّيْكَ لَا شَرِيكَ لَكَ قَالَ فَيَقُولُ رَسُوْلُ اللهِ ﷺ (( وَيْلَكُمْ قَدْ قَدْ فَيَقُولُونَ إِلَّا شَرِيكًا هُوَ لَكَ تَمْلِكُهُ وَمَا مَلَكَ يَقُولُونَ هَذَا وَهُمْ يَطُوفُونَ بِالْبَيْتِ.)) رَوَاهُ مُسْلِمٌ (١)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: (అజ్ఞాన కాలంలో) బహుదైవారాధకులు (తల్బియాను) ఈ విధంగా పఠించేవారు: "ప్రభూ! నీ సన్నిధిలో హాజరయ్యాము. నీకు సాటి రాగల వారెవరూ లేరు. కాని ఒక భాగస్వామి మాత్రం ఉన్నాడు. అతనికి కూడా యజమాని నీవే. అతనికి ఎలాంటి అధికారం లేదు."

బహుదైవారాధకులు పై విధంగా నినదిస్తూ దైవగృహం (కాబా) గృహం చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారు.

ఆ వాక్యాలు విన్నప్పుడల్లా దైవప్రవక్త (సల్లం) (తన అనుచరుల్ని మందలిస్తూ) "మీరు నాశనమయిపోదురుగాక! నీకు సాటి రాగలవారెవరూ లేరు అని అనండి చాలు. (ఆ తరువాత బహుదైవారాధకులు చెప్పే మాటలు చెప్పకండి)" అని అనేవారు. (ముస్లిం)★

**గమనిక :** అజ్ఞాన కాలపు బహుదైవారాధకుల 'తల్బియా'ను పరిశీలించగా బోధపడే విషయం ఏమిటంటే వారు కూడా సర్వసృష్టికి కర్త, యజమాని, పాలకుడు ఒక్క అల్లాహ్‌యేనని నమ్మేవారు.కాకపోతే తమలోని పుణ్యాత్ముల్ని, మహాత్ముల్ని తమను దేవుని దగ్గరకు చేర్చే మధ్యవర్తులుగా, సిఫారసుదారులగా భావించేవారు. దేవుడు తన అధికారాల్లో కొన్నింటిని వారికి ప్రదానం చేశాడని గుడ్డిగా నమ్మేవారు. అందుకే దైవప్రవక్త (సల్లం) ఆ విశ్వాసాన్ని బహు దైవత్వ విశ్వాసంగా ఖరారు చేస్తూ తల్బియాలో నుంచి "ఒక భాగస్వామి తప్ప" అనే వాక్యాన్ని తొలగించేశారు. అనుచరుల్ని దాన్ని పఠించవద్దని వారించారు.

★ సహీహ్ ముస్లిం హజ్ ప్రకరణం

https://teluguislam.net



# బహుదైవత్వ సిఫారసు భావనలన్నీ బూటకాలే !

**6వ అంశం :** ప్రళయదినాన బహుదైవత్వ విశ్వాసుల గురించి సిఫారసు చేసే వారెవరూ ఉండరు.

﴿ وَ ذَكِّرْ بِهِ أَنْ تُبْسَلَ نَفْسٌ بِمَا كَسَبَتْ لَيْسَ لَهَا مِنْ دُوْنِ اللهِ وَلِيٌّ وَّ لَا شَفِيْعٌ وَ إِنْ تَعْدِلْ كُلَّ عَدْلٍ لَّا يُؤْخَذْ مِنْهَا ۝ ﴾ (70:6)

"ప్రవక్తా! ఈ ఖురానును వినిపించి (ప్రజలకు) హితబోధ చెయ్యి. హెచ్చరిక చేస్తూ ఉండు. ఎందుకంటే, ఏ వ్యక్తీ తాను చేసిన చేష్టల దుష్ఫలితంలో చిక్కుకోకూడదు. అది కూడా అల్లాహ్ నుండి రక్షించగల సహాయకుడూ, రక్షకుడూ, ఇంకా సిఫారసు చేసేవాడూ ఎవడూ లేని స్థితిలో. ఇంకా అతడు సాధ్యమైన ప్రతిదానినీ పరిహారంగా ఇచ్చి విడుదల కావాలని కోరినా, అది కూడా అతడి నుండి స్వీకరించబడని స్థితిలో". *(సూరె అన్ఆమ్:70)*

﴿ يَأَيُّهَا الَّذِيْنَ أَمَنُوْآ اَنْفِقُوْا مِمَّا رَزَقْنٰكُمْ مِّنْ قَبْلِ أَنْ يَّأْتِيَ يَوْمٌ لَا بَيْعٌ فِيْهِ وَ لَا خُلَّةٌ وَّ لَا شَفَاعَةٌ وَالْكٰفِرُوْنَ هُمُ الظّٰلِمُوْنَ ۝ ﴾ (254:2)

"విశ్వసించిన ప్రజలారా! క్రయవిక్రయాలు కూడా జరగని, మైత్రీ ఉపయోగపడని, సిఫారసు కూడా చెల్లని, ఆ (చివరి) దినము రాకపూర్వమే, మేము మీకు ప్రసాదించిన సిరిసంపదల నుండి (మా మార్గంలో) ఖర్చు పెట్టండి. వాస్తవంగా అవిశ్వాసమార్గం అవలంబించే వారే దుర్మార్గులు." *(సూరె బఖర:254)*

﴿ وَ اتَّقُوْا يَوْمًا لَّا تَجْزِىْ نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْئًا وَّ لَا يُقْبَلُ مِنْهَا عَدْلٌ وَّ لَا تَنْفَعُهَا شَفَاعَةٌ وَّ لَا هُمْ يُنْصَرُوْنَ ۝ ﴾ (123:2)

"భయపడండి ఆ దినానికి-ఆ నాడు ఎవరూ ఎవరికీ ఏ మాత్రమూ ఉపయోగపడరు. ఎవరినుండీ పరిహారం స్వీకరించబడదు. ఏ సిఫారసూ ఎవరికీ లాభకరం కాదు. ఇంకా ఈ అపరాధులకు ఎక్కడ నుండీ ఏ సహాయమూ లభించదు." *(సూరె బఖర:123)*

﴿ فَمَا تَنْفَعُهُمْ شَفَاعَةُ الشّٰفِعِيْنَ ۝ ﴾ (48:74)

"తీర్పు దినంనాడు సిఫారసు చేసేవారి సిఫారసు వారికి (అంటే బహుదైవారాధకులకు) ఏ మాత్రం ఉపయోగపడదు." *(ముద్దస్సిర్:48)*

https://teluguislam.net



**7వ అంశం : ఎంత పెద్ద మహాత్ముడయినా దేవుడు శిక్షించదలచిన వారి గురించి సిఫారసు చేయటానికి సాహసించలేడు**

﴿ وَ اَنْذِرْهُمْ يَوْمَ الْاٰزِفَةِ اِذِ الْقُلُوْبُ لَدَى الْحَنَاجِرِ كٰظِمِيْنَ مَا لِلظّٰلِمِيْنَ مِنْ حَمِيْمٍ وَّ لَا شَفِيْعٍ يُّطَاعُ ○﴾ **(18:40)**

"ఓ ప్రవక్తా! దగ్గరపడిన ఆ రోజును గురించి వారిని భయపెట్టు. అప్పుడు గుండెలు గొంతులకు అడ్డం పడుతూ ఉంటాయి. ప్రజలు దుఃఖాన్ని దిగమ్రింగి మౌనంగా నిలబడి ఉంటారు. దుర్మార్గులకు ఆప్తమిత్రుడుగానీ, మాట చెల్లుబడి అయ్యే సిఫారసుదారు గానీ ఎవ్వడూ ఉండడు." *(సూరె మూమిన్:18)*

﴿ اَللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ مَالَكُمْ مِّنْ دُوْنِهٖ مِنْ وَّلِيٍّ وَّ لَا شَفِيْعٍ اَفَلَا تَتَذَكَّرُوْنَ ○﴾ **(4:32)**

"ఆకాశాలనూ, భూమినీ, వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులనూ ఆరు రోజులలో సృష్టించిన వాడు, దాని తరువాత అధికార పీఠాన్ని అధిష్టించినవాడు అల్లాహ్‌యే. ఆయన తప్ప మిమ్మల్ని ఆదుకునేవాడూ, మీకు సహాయం చేసేవాడూ ఎవడూ లేడు. అలాంటప్పుడు మీరు ఆలోచించరెందుకని?" *(సూరె సజ్‌దహ్:4)*

﴿ يَوْمَ لَا تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْـًٔا وَ الْاَمْرُ يَوْمَئِذٍ لِّلّٰهِ ○﴾ **(19:82)**

"ఆ రోజున ఏ మనిషి కొరకూ ఏదైనా చెయ్యటమనేది ఎవరికీ సాధ్యం కాదు. ఆనాడు తీర్పు ఇచ్చే అధికారం పూర్తిగా అల్లాహ్ చేతుల్లోనే ఉంటుంది.' *(సూరె ఇన్ఫితార్:19)*

**8వ అంశం :** ప్రళయదినాన బహుదైవారాధకులు తమ సిఫారసుదారుల్ని వెతుక్కుంటారు. కాని వారికి ఒక్క సిఫారసుదారూ కనిపించడు.

﴿ يَوْمَ يَاْتِيْ تَاْوِيْلُهٗ يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ قَدْ جَآءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا لَنَآ اَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِيْ كُنَّا نَعْمَلُ قَدْ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَ ضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ○﴾ **(53:7)**

"ముగింపు వచ్చే రోజున దానిని నిర్లక్ష్యం చేస్తూ వచ్చినవారే ఇలా అంటారు: యథార్థంగానే మా ప్రభువు పంపిన ప్రవక్తలు సత్యం తీసుకొని వచ్చారు. అయితే మా కొరకు సిఫారసు చేయటానికి, సిఫారసుదారులెవరైనా మాకు లభిస్తారా? లేదా మేము మళ్ళీ తిరిగి పంపబడగలమా? పూర్వం మేము చేస్తూ ఉండిన దానికి బదులుగా, ఇప్పుడు మరొక పద్ధతి ప్రకారం పనిచేసి చూపించటానికి? -వారు తమను తాము నష్టంలో పడవేసు కున్నారు. వారు సృష్టించిన అసత్యాలు సమస్తమూ ఈ రోజు వారి నుండి తప్పుకున్నాయి."

*(సూరె ఆరాఫ్:53)*

https://teluguislam.net



**9వ అంశం:** తమ సిఫారసుని అంగీకరించమని దేవుణ్ణి బలవంతపెట్టగలిగే అభిమాన దాసులెవరూ యావత్తు సృష్టిలోనే లేరు.

﴿ وَ اَنْذِرْ بِهِ الَّذِيْنَ يَخَافُوْنَ اَنْ يُّحْشَرُوْٓا اِلٰى رَبِّهِمْ لَيْسَ لَهُمْ مِّنْ دُوْنِهٖ وَلِيٌّ وَّ لَا شَفِيْعٌ لَّعَلَّهُمْ يَتَّقُوْنَ ۝ ﴾ (51:6)

"ప్రవక్తా తమ ప్రభువు ముందు ఆయన తప్ప తమకు అండగా నిలిచి, సహాయం చేసే (అధికారం గల) వాడుగానీ, లేదా తమకొరకు సిఫారసు చేసేవాడుగానీ ఎవడూ ఉండని స్థితిలో ఎప్పుడైనా హాజరు కాలసివస్తుందని భయపడుతూ ఉండేవారికి నీవు దీని (ఖురాన్) ద్వారా ఉపదేశించు. బహుశా వారు (ఈ ఉపదేశం వల్లనైనా జాగరూకులై) భయభక్తుల వైఖరి అవలంబిస్తారేమో!" *(సూరె అన్‌ఆమ్:51)*

﴿ اَ فَمَنْ حَقَّ عَلَيْهِ كَلِمَةُ الْعَذَابِ اَفَاَنْتَ تُنْقِذُ مَنْ فِى النَّارِ ۝ ﴾

(19:39)

"ప్రవక్తా! శిక్షా నిర్ణయం రూఢి అయిపోయిన వ్యక్తిని ఎవడు రక్షించగలడు? అగ్ని (నరకం) లో పడిపోయిన వాణ్ణి నీవు రక్షించగలవా?" *(సూరె జుమర్:19)*

﴿ ءَ اَتَّخِذُ مِنْ دُوْنِهٖٓ اٰلِهَةً اِنْ يُّرِدْنِ الرَّحْمٰنُ بِضُرٍّ لَّا تُغْنِ عَنِّىْ شَفَاعَتُهُمْ شَيْئًا وَّ لَا يُنْقِذُوْنِ ۝ ﴾ (23:36)

"ఆయన (అల్లాహ్)ను కాదని నేను ఇతరులను ఆరాధ్యులుగా చేసుకోవాలా? వాస్తవానికి ఒకవేళ కరుణామయుడైన దేవుడు నాకేదయినా నష్టం కలిగించదలిస్తే నాకు వారి సిఫారసు ఏ విధంగానూ ఉపయోగపడదు, వారు నన్ను విడిపించనూ లేరు."

*(సూరె యాసీన్:23)*

**10వ అంశం:** ప్రజలు స్వయంగా ఊహించుకుంటున్న సిఫారసుదారులు ప్రళయదినాన ఎవరికీ ఎలాంటి ప్రయోజనాన్నీ చేకూర్చలేరు.

﴿ اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ شُفَعَآءَ قُلْ اَوَلَوْ كَانُوْا لَا يَمْلِكُوْنَ شَيْئًا وَّ لَا يَعْقِلُوْنَ ۝ ﴾ (43:39)

"దేవుణ్ణి వదలిపెట్టి వారు ఇతరులను సిఫారసుదారులుగా చేసుకున్నారా? వారికి ఇలా చెప్పు, "వారికి కించిత్తు అధికారం ఉన్నా లేకపోయినా, వారికి అవగాహన ఉన్నా లేకపోయినా వారు సిఫారసు చేయగలరా?" *(సూరె జుమర్:43)*

**11వ అంశం:** ప్రళయదినాన బహుదైవారాధకులు స్వయంగా తమ విశ్వాసాలన్నీ పనికిరాకుండా పోయాయని ఒప్పుకుంటారు.

https://teluguislam.net



﴿ تَاللّٰهِ اِنْ كُنَّا لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝ اِذْ نُسَوِّيْكُمْ بِرَبِّ الْعٰلَمِيْنَ ۝ وَ مَآ
اَضَلَّنَآ اِلاَّ الْمُجْرِمُوْنَ ۝ فَمَا لَنَا مِنْ شٰفِعِيْنَ ۝ وَ لاَ صَدِيْقٍ حَمِيْمٍ ۝ فَلَوْ اَنَّ
لَنَا كَرَّةً فَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝﴾ (102-97:26)

"దేవుని సాక్షిగా చెబుతున్నాము. సకల లోకాల ప్రభువుతో సమానమైన స్థానాన్ని మీకు ఇచ్చినప్పుడు మేము స్పష్టమైన మార్గ భ్రష్టత్వానికి గురి అయ్యాము. మమ్మల్ని మార్గం తప్పించిన వారు నిజంగానే అపరాధులు. ఇప్పుడు మాకు సిఫారసు చేసేవాడుగానీ, ప్రాణస్నేహితుడు గానీ ఎవడూ లేడు. అయ్యో! ఒకసారి మళ్ళీ (ప్రపంచానికి) మరలి వెళ్ళే అవకాశం మాకు దొరికితే, మేము తప్పకుండా విశ్వాసులమవుతాము." *(సూరె షుఅరా 26 : 102)*

﴿وَ يَوْمَ تَقُوْمُ السَّاعَةُ يُبْلِسُ الْمُجْرِمُوْنَ ۝ وَ لَمْ يَكُنْ لَّهُمْ مِّنْ
شُرَكَآئِهِمْ شُفَعٰٓؤُا وَ كَانُوْا بِشُرَكَآئِهِمْ كٰفِرِيْنَ ۝﴾(13-12:30)

"ఆ గడియ నెలకొన్న నాడు, అపరాధులు దిగ్భ్రమకు లోనవుతారు. వారు అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టిన వారెవరూ (ఆరోజు) వారి గురించి సిఫారసు చేయరు. అప్పుడు వారు తాము కల్పించుకున్న దైవాలను సయితం తిరస్కరిస్తారు." *(సూరె జుమర్:12-13)*

**12వ అంశం :** బహుదైవారాధకుని గురించి చేయబడే సిఫారసు అతనికి ఎలాంటి ప్రయోజనాన్నీ చేకూర్చజాలదు

عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ (( يَلْقٰى اِبْرَاهِيْمُ
عَلَيْهِ السَّلاَمُ اَبَاهُ آزَرَ يَوْمَ الْقِيَامَةِ وَ عَلٰى وَجْهِ آزَرَ قَتَرَةٌ وَ غَبَرَةٌ فَيَقُوْلُ لَهُ
اِبْرَاهِيْمُ اَلَمْ اَقُلْ لَكَ لاَ تَعْصِنِيْ فَيَقُوْلُ اَبُوْهُ فَالْيَوْمَ لاَ اَعْصِيْكَ فَيَقُوْلُ اِبْرَاهِيْمُ
يَا رَبِّ اِنَّكَ وَعَدْتَنِيْ اَنْ لاَ تُخْزِنِيْ يَوْمَ يُبْعَثُوْنَ فَاَيُّ خِزْيٍ اَخْزٰى مِنْ اَبِي
الْاَبْعَدِ؟ فَيَقُوْلُ اللّٰهُ تَعَالٰى اِنِّيْ حَرَّمْتُ الْجَنَّةَ عَلَى الْكَافِرِيْنَ ثُمَّ يُقَالُ يَا اِبْرَاهِيْمُ
مَا تَحْتَ رِجْلَيْكَ فَيَنْظُرُ فَاِذَا هُوَ بِذِيْخٍ مُلْتَطِخٍ فَيُؤْخَذُ بِقَوَائِمِهِ فَيُلْقٰى فِي النَّارِ
.)) رَوَاهُ الْبُخَارِيُّ (1)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ప్రళయదినాన హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహి) తన తండ్రి ఆజర్‌ను కలుసుకుంటారు. ఆ సమయంలోఆయన తండ్రి మొహం నల్లగా దుమ్ముకొట్టుకొని ఉంటుంది. ఇబ్రాహీం (అలైహి) తన తండ్రితో "ప్రపంచంలో ఉన్నప్పుడు, నా మాటల్ని కొట్టి పారేయకండి అని నేను మీతో చెప్పానా?" అంటారు. "సరే! ఈ రోజు నీ మాట వింటాను" అంటాడు ఆజరు. అప్పుడు హజ్రత్ ఇబ్రాహీమ్ దేవుణ్ణి ప్రార్థిస్తూ ఇలా అంటారు: "ప్రభూ! నీవు నన్ను ప్రళయదినాన పరాభవం పాలు చేయనని వాగ్దానం చేశావు కదా! కాని నా తండ్రి నీ

https://teluguislam.net



కరుణకు నోచుకోలేకపోయాడు. ఈ రోజు నాకు దీనికన్నా అవమానకరమైన విషయం ఇంకేముంటుంది".

దానికి దేవుడు "(అది సరే) కాని నా పట్ల కృతఘ్నుతా వైఖరి అవలంబించిన వారి కోసం నేను స్వర్గాన్ని నిషేధించి ఉన్నాను కదా!" అని అంటాడు. తరువాత "ఇబ్రాహీం! నీ కాళ్ళదగ్గర ఏముందో చూడు!" అని అంటాడు. ఇబ్రాహీం (అలైహి) తన ముందు చూసు కుంటారు. అక్కడ ఒక తేలు పెంటలో పొర్లాడుతూ ఉంటుంది. దాని కాళ్ళుపట్టుకొని నరకంలో పడవేయటం జరుగుతుంది. *(బుఖారీ)*★

**13వ అంశం:** సిఫారసు విషయంలో గుడ్డినమ్మకాలు గలవారిని దివ్యఖురాన్ అపహాస్యం చేస్తోంది.

﴿ وَ لَقَدْ جِئْتُمُوْنَا فُرَادٰى كَمَا خَلَقْنٰكُمْ اَوَّلَ مَرَّةٍ وَّ تَرَكْتُمْ مَّا خَوَّلْنٰكُمْ وَرَآءَ ظُهُوْرِكُمْ وَ مَا نَرٰى مَعَكُمْ شُفَعَآءَكُمُ الَّذِيْنَ زَعَمْتُمْ اَنَّهُمْ فِيْكُمْ شُرَكٰٓؤُا لَقَدْ تَّقَطَّعَ بَيْنَكُمْ وَ ضَلَّ عَنْكُمْ مَّا كُنْتُمْ تَزْعُمُوْنَ ۝ ﴾ (94:6)

ప్రళయదినాన దేవుడు బహుదైవారాధకులతో ఇలా అంటాడు: "ఇదిగో మేము మిమ్మల్ని మొదటిసారి ఒంటరిగా సృష్టించినట్లే ఇప్పుడు కూడా మీరు మా ముందు ఒంటరిగా హాజరయ్యారు. మేము ప్రపంచంలో మీకు ప్రసాదించినదంతా మీరు అక్కడే వదలిపెట్టి వచ్చారు. ఇప్పుడు మీ వెంట మీ పనులు నెరవేరటంలో కొంత పాత్ర ఉందని మీరు భావించిన మీ సిఫారసుదారులను కూడా మేము చూడటం లేదు. ఇప్పుడు మీ మధ్య సంబంధాలు అన్నీ తెగిపోయాయి.ఎవరిని గురించి మీరు గర్వపడేవారో వారందరూ మీకు కనుమరుగై పోయారు". *(సూరె అన్ఆమ్:94)*

---

★ సహీహ్ బుఖారీ సృష్టి ఆరంభ ప్రకరణం

https://teluguislam.net



# సిఫారసు విషయంలో ఇస్లామీయ భావన

**14వ అంశం:** సిఫారసు చేయటానికి ఎవరిని అనుమతించాలో, మరెవరిని అనుమతించకూడదో నిర్ణయించే అధికారం ఒక్క అల్లాహ్‌కు మాత్రమే ఉంది.

**15వ అంశం:** ఎవరి గురించి సిఫారసును ఆమోదించాలో మరెవరి గురించి ఆమోదించకూడదో నిర్ణయించే అధికారం కూడా కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది.

﴿ يَوْمَ لَا تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْئًا وَ الْأَمْرُ يَوْمَئِذٍ لِّلَّهِ ۝ ﴾ (19:82)

"ఆ రోజున ఏ మనిషి కొరకూ ఏదైనా చెయ్యటమనేది ఎవరికీ సాధ్యం కాదు. ఆనాడు తీర్పు ఇచ్చే అధికారం పూర్తిగా అల్లాహ్ చేతుల్లోనే ఉంటుంది". *(సూరె ఇన్‌ఫితార్:19)*

﴿ مَنْ ذَا الَّذِيْ يَشْفَعُ عِنْدَهُ إِلَّا بِإِذْنِهِ ۝ ﴾ (255:2)

"దేవుని సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు? *(సూరె బఖర:255)*

﴿ مَا مِنْ شَفِيْعٍ إِلَّا مِنْ بَعْدِ إِذْنِهِ ۝ ﴾ (3:10)

"దేవుడు అనుమతి ఇస్తే తప్ప ఎవడూ సిఫారసు చేయలేడు." *(సూరె యూనుస్:3)*

﴿ قُلْ لِّلَّهِ الشَّفَاعَةُ جَمِيْعًا لَهُ مُلْكُ السَّمٰوَاتِ وَالْأَرْضِ ثُمَّ إِلَيْهِ تُرْجَعُوْنَ ۝ ﴾ (44:39)

"ప్రవక్తా! వారికి ఇలా చెప్పు: సిఫారసు అనేది పూర్తిగా అల్లాహ్ చేతిలోనే ఉన్నది. భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి ఆయనే. తరువాత ఆయన వైపునకే మీరు మరలించబడతారు." *(సూరె జుమర్:44)*

**16వ అంశం:** ప్రళయదినాన దేవుడు అనుమతించిన వారే సిఫారసు చేస్తారు. వారు కూడా దేవుడు సూచించిన వారి గురించే సిఫారసు చేస్తారు.

﴿ يَوْمَئِذٍ لَّا تَنْفَعُ الشَّفَاعَةُ إِلَّا مَنْ أَذِنَ لَهُ الرَّحْمٰنُ وَ رَضِيَ لَهُ قَوْلًا ۝ ﴾ (109:20)

"ఆ రోజున సిఫారసు ఏ మాత్రమూ పని చెయ్యదు. కరుణామయుడు ఎవరికయినా అనుమతిని ఇచ్చి అతని మాటను ఆలకించటానికి ఇష్టపడితే తప్ప." *(సూరె తాహా:109)*

https://teluguislam.net



"అల్లాహ్ ఏ వ్యక్తి విషయంలో సిఫారసుకు అనుమతి ఇచ్చాడో, ఆ వ్యక్తికి తప్ప మరెవరికినీ ఏ సిఫారసూ అల్లాహ్ సమక్షంలో లాభదాయకం కాదు." (సూరె సబా:23)

﴿ وَ لَا تَنْفَعُ الشَّفَاعَةُ عِنْدَهُ إِلَّا لِمَنْ أَذِنَ لَهُ ۝﴾ (23:34)

"ఆ రోజున నోరెత్తటానికి ఎవరికీ గుండెలు ఉండవు, దేవుని అనుమతితో ఏమైనా మనవి చేసుకోవటం తప్ప". (సూరె హూద్:105)

﴿يَوْمَ يَأْتِ لَا تَكَلَّمُ نَفْسٌ إِلَّا بِإِذْنِهِ ﴾ (105:11)

**17వ అంశం:** ఏకదైవోపాసన సత్యమని ధృవీకరించి, ఆపై దాన్ని ఆచరించిన వారే సిఫారసు చేయటానికి అర్హులు.

﴿ وَ لَا يَمْلِكُ الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهِ الشَّفَاعَةَ إِلَّا مَنْ شَهِدَ بِالْحَقِّ وَ هُمْ يَعْلَمُوْنَ ۝﴾ (86:43)

"అల్లాహ్‌ను కాదని బహుదైవారాధకులు వేడుకునే దేవుళ్ళకు సిఫారసు చేసే అధికారం ఏ మాత్రమూ లేదు. జ్ఞానం ఆధారంగా సత్యవాక్కు (ఏకదైవోపాసన) ను ధృవీకరించినవారికి తప్ప". (సూరె జుఖ్రుఫ్:86)

**18వ అంశం:** ప్రళయదినాన దేవుని ఔన్నత్యాన్ని, ఆయన గొప్పదనాన్ని చూసి భయంతో (ఒక్క ముహమ్మద్ (సల్లం) తప్ప మిగతా) దైవ ప్రవక్తలందరూ ఆఖరికి ఇబ్రాహీమ్ (అలైహి), మూసా (అలైహి), ఈసా (అలైహి) లాంటి అగ్రప్రవక్తలు సయితం దైవసన్నిధిలో సిఫారసు చేయటానికి వెనుకాడతారు.

గమనిక: 31వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**19వ అంశం:** బహుదైవారాధనకు పాల్పడనివారి సిఫారసు మాత్రమే స్వీకరించ బడుతుంది.

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا إِنِّي سَمِعْتُ رَسُولَ اللّٰهِ ﷺ يَقُولُ (( مَا مِنْ رَجُلٍ مُسْلِمٍ يَمُوتُ فَيَقُومُ عَلَى جَنَازَتِهِ أَرْبَعُونَ رَجُلًا لَا يُشْرِكُونَ بِاللّٰهِ شَيْئًا إِلَّا شَفَّعَهُمُ اللّٰهُ فِيهِ )) رَوَاهُ مُسْلِمٌ (1)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) తెలియజేశారు: ఏ ముస్లిం అయినా చనిపోయినప్పుడు, అతని జనాజా నమాజులో అల్లాహ్‌కు ఇతరుల్ని సాటి కల్పించని వారు నలభై మంది గనక పాల్గొంటే ఆ మృతుని విషయంలో ఆ నలభై మంది చేసే సిఫారసును దేవుడు ఆమోదిస్తాడు. (ముస్లిం)★

**20వ అంశం:** సిఫారసు స్వీకరించబడేది కూడా బహుదైవారాధనకు ఒడిగట్టని వారి గురించి మాత్రమే!

గమనిక: 35వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

---

★ సహీహ్ ముస్లిం జనాయెజ్ ప్రకరణం

https://teluguislam.net



# దైవదూతల సిఫారసు

**21వ అంశం :** దైవదూతల నాయకుడయిన జిబ్రయీల్ (అలైహి) కూడా దేవుని అనుమతి లేనిదే ఎవరి గురించీ సిఫారసు చేయలేరు.

**22వ అంశం :** దైవదూతలు తమకు దేవుడు సూచించిన వారి గురించి మాత్రమే సిఫారసు చేస్తారు.

﴿يَوْمَ يَقُوْمُ الرُّوْحُ وَ الْمَلٰئِكَةُ صَفًّا لاَّ يَتَكَلَّمُوْنَ اِلاَّ مَنْ اَذِنَ لَهُ الرَّحْمٰنُ وَ قَالَ صَوَابًا ۝﴾ (38:78)

"జిబ్రయీల్, ఇతర దూతలు బారులు తీరి నిలబడే రోజున కరుణా మయుడు అనుమతించినవారు తప్ప మరెవ్వరూ మాట్లాడలేరు. అది కూడా సవ్యమైన మాట పలికేవారు మాత్రమే మాట్లాడతారు." *(సూరె నబా:38)*

﴿وَ لاَ يَشْفَعُوْنَ اِلاَّ لِمَنِ ارْتَضٰى وَ هُمْ مِّنْ خَشْيَتِهٖ مُشْفِقُوْنَ ۝﴾ (28:21)

"దైవదూతలు ఎవరి గురించీ సిఫారసు చేయరు, సిఫారసు వినటానికి అల్లాహ్ ఇష్టపడిన వాని విషయంలో తప్ప. ఆయన భయం వల్ల వారు భీతావహులై ఉంటారు" *(సూరె అంబియా:28)*

﴿لاَ يَعْصُوْنَ اللّٰهَ مَآ اَمَرَهُمْ وَ يَفْعَلُوْنَ مَا يُؤْمَرُوْنَ ۝﴾ (6:66)

"దైవదూతలు ఎన్నటికీ అల్లాహ్ ఆజ్ఞను ఉల్లంఘించరు. వారు తమకు ఏ ఆజ్ఞ ఇచ్చినా దానిని పాటిస్తారు." *(సూరె తహ్రీమ్:6)*

**23వ అంశం :**

ఆకాశాలలో ఉన్న దైవదూతలందరూ కలిసికట్టుగా ఎవరి గురించ యినా సిఫారసు చేసి అతన్ని దేవుని పట్టునుండి విడిపించదలచు కున్నా, దేవుడు తలచుకోనంతవరకూ అది సాధ్యమయ్యే పనికాదు.

﴿وَ كَمْ مِّنْ مَّلَكٍ فِى السَّمٰوَاتِ لاَ تُغْنِىْ شَفَاعَتُهُمْ شَيْئًا اِلاَّ مِنْۢ بَعْدِ اَنْ يَّاْذَنَ اللّٰهُ لِمَنْ يَّشَآءُ وَ يَرْضٰى ۝﴾ (26:53)

"ఆకాశాలలో ఎంతోమంది దైవదూతలు ఉన్నారు. కాని వారి సిఫారసు ఏ మాత్రం ఉపయోగపడదు. అల్లాహ్ తాను ఎవరి గురించైతే ఏదైనా విన్నపం వినదలుస్తాడో, ఎవడైతే ఆయనకు ఇష్టుడో అలాంటి వ్యక్తి విషయంలో దానికి అనుమతి ఇస్తేనే తప్ప". *(సూరె నజ్మ్:26)*

https://teluguislam.net



# దైవప్రవక్తల సిఫారసు

**24వ అంశం:** హజ్రత్ ఆదం (అలైహి), నూహ్ (అలైహి), ఇబ్రాహీమ్ (అలైహి), మూసా (అలైహి) ఇంకా ఈసా (అలైహి) లు ఎంత గొప్పవారయినప్పటికీ ప్రళయదినాన వారు సయితం దైవానికి భయపడి సిఫారసు చేయటానికి వెనుకాడతారు.

గమనిక: 31వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**25వ అంశం:** ప్రళయదినాన హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహి) తన తండ్రి గురించి సిఫారసు చేస్తారు. కాని దేవుడు దాన్ని నిష్కర్షగా త్రోసిపుచ్చుతాడు.

గమనిక: 12వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**26వ అంశం :** హజ్రత్ నూహ్ (అలైహి) తన కన్న కుమారుని గురించి సిఫారసు చేస్తే దేవుడు దాన్ని ఆమోదించలేదు.

గమనిక: 36వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**27వ అంశం :** హజ్రత్ ఈసా (అలైహి) ప్రళయదినాన దేవుని సన్నిధిలో తన అనుచర సమాజం గురించి కడు వినమ్రతతో, ఎంతో వినయంగా దేవునికి భయపడుతూ సిఫారసు చేస్తారు.

﴿ اِنْ تُعَذِّبْهُمْ فَاِنَّهُمْ عِبَادُكَ وَ اِنْ تَغْفِرْلَهُمْ فَاِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝﴾ (118:5)

"దేవా! ఇప్పుడు ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే (నిన్ను అడ్డుకునే వాడెవడూ లేడు.ఎందుకంటే) వారు నీ దాసులు. ఒకవేళ క్షమించినట్లయితే నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు." *(సూరె మాయిద:118)*

**28వ అంశం :** కపట విశ్వాసి అయిన అబ్దుల్లాహ్ బిన్ ఉబై మరణించి నప్పుడు దైవప్రవక్త (సల్లం) అతని జనాజా నమాజు చేసి అతని గురించి దైవానికి సిఫారసు చేశారు. కాని దేవుడు ఆ సిఫారసును అంగీకరించలేదు.

https://teluguislam.net



عَنْ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ لَمَّا تُوُفِّيَ عَبْدُ اللهِ بْنُ أُبَيٍّ جَاءَ ابْنُهُ عَبْدُ اللهِ بْنُ عَبْدِ اللهِ إِلَى رَسُولِ اللهِ ﷺ فَسَأَلَهُ أَنْ يُعْطِيَهُ قَمِيصَهُ يُكَفِّنُ فِيهِ أَبَاهُ فَأَعْطَاهُ ثُمَّ سَأَلَهُ أَنْ يُصَلِّيَ عَلَيْهِ فَقَامَ رَسُولُ اللهِ ﷺ لِيُصَلِّيَ عَلَيْهِ فَقَامَ عُمَرُ فَأَخَذَ بِثَوْبِ رَسُولِ اللهِ ﷺ فَقَالَ يَا رَسُولَ اللهِ ﷺ أَتُصَلِّي عَلَيْهِ وَقَدْ نَهَاكَ رَبُّكَ أَنْ تُصَلِّيَ عَلَيْهِ فَقَالَ رَسُولُ اللهِ ﷺ (( إِنَّمَا خَيَّرَنِي اللهُ فَقَالَ اسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ إِنْ تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِينَ مَرَّةً وَسَأَزِيدُهُ عَلَى السَّبْعِينَ)) قَالَ إِنَّهُ مُنَافِقٌ قَالَ فَصَلَّى عَلَيْهِ رَسُولُ اللهِ ﷺ فَأَنْزَلَ اللهُ ﴿وَلَا تُصَلِّ عَلَى أَحَدٍ مِنْهُمْ مَاتَ أَبَدًا وَلَا تَقُمْ عَلَى قَبْرِهِ﴾ رَوَاهُ الْبُخَارِيُّ (1)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం : అబ్దుల్లాహ్ బిన్ ఉబై (కపటుల సర్దారు) చనిపోయినప్పుడు అతని కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ఉబై (ఈయన దైవప్రవక్త అనుచరుడు) ప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి తన తండ్రి శవానికి వస్త్ర సంస్కారాలు చేయటానికి తమ చొక్కా ఇవ్వండని విన్నవించుకున్నారు. దైవప్రవక్త (సల్లం) అతని విన్నపాన్ని మన్నించి అతనికి తన చొక్కా ఇచ్చారు. తరువాత అబ్దుల్లాహ్ (రజి) తన తండ్రికి జనాజా నమాజు చేయించమని కోరారు. ఆయన కోరిక ప్రకారం దైవప్రవక్త (సల్లం) జనాజా నమాజ్ చేయించటానికి కూడా బయలుదేరారు.

అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఆయన అంగవస్త్రాన్ని పట్టుకొని "దైవప్రవక్తా! అతని జనాజా నమాజ్ చేయవద్దని దేవుడు మిమ్మల్ని వారించాడు కదా! మరలాంటప్పుడు మీరు అతనికి జనాజా నమాజ్ ఎలా చేయిస్తారు?" అంటూ ఆయన్ని ఆపటానికి ప్రయత్నించారు. దానికి దైవప్రవక్త (సల్లం) "దేవుడు (నన్ను వారించలేదు. వాస్తవానికి ఆయన) నాకు ఈ విషయంలో నిర్ణయాధికారం ఇచ్చాడు. "నీవు అలాంటి ప్రజలను క్షమించవలసినదిగా విజ్ఞాపన చేసినా చేయకపోయినా (ఒకటే); ఒకవేళ నీవు వారిని క్షమించమని డెబ్భైసార్లు విజ్ఞాపన చేసినా అల్లాహ్ వారిని ఎంత మాత్రం క్షమించడు" అని అంటున్నాడు. అందుకని నేను డెబ్భై కన్నా ఎక్కువ సార్లు విజ్ఞాపన చేసుకుంటాను" అన్నారు. అందుకు ఉమర్ "దైవప్రవక్తా! అతను (జీవితాంతం) కపటిగా బతికాడు" అన్నారు. కాని (దైవప్రవక్త (సల్లం) ఆయన మాట వినలేదు.) అబ్దుల్లాహ్ బిన్ ఉబైకు జనాజా నమాజ్ చేయించారు. అప్పుడు దివ్యఖురాన్‌లోని ఈ సూక్తి అవతరించింది.

"ఇక ముందు వారిలో ఎవడైనా మరణిస్తే, అతడి జనాజా నమాజును కూడా నీవు ఎంతమాత్రం చెయ్యకు. ఎన్నడూ అతని సమాధి దగ్గర నిలబడకు". *(సూరె తౌబా:84)* *(బుఖారీ)*★

---

★ సహీహ్ బుఖారీ వ్యాఖ్యానాల ప్రకరణం

https://teluguislam.net


# సిఫారసు స్వీకరణకు నియమాలు

**29వ అంశం:** సిఫారసు స్వీకరించబడటానికి మూడు నియమాలు అవసరం.

1) సిఫారసుదారుకు దేవుని అనుమతి లభించాలి.

2) సిఫారసు పొందేవానికి కూడా దేవుని అనుమతి ఉండాలి.

3) సిఫారసు పొందేవాడు ఏకదైవోపాసకుడై ఉండాలి.

## 1) సిఫారసుదారునికి దేవుని అనుమతి

**30వ అంశం:** దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులు దేవుని అనుమతితో సిఫారసు చేస్తారు.

﴿ مَنْ ذَالَّذِىْ يَشْفَعُ عِنْدَهُ اِلاَّ بِاِذْنِهٖ ۝ ﴾ (255:2)

"దేవుని సమ్ముఖంలో ఆయన అనుమతి లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు? *(సూరె బఖర:255)*

﴿ مَا مِنْ شَفِيْعٍ اِلاَّ مِنْ بَعْدِ اِذْنِهٖ ۝ ﴾ (3:10)

"దేవుడు అనుమతి ఇస్తే తప్ప ఎవడూ సిఫారసు చేయలేడు". *(సూరె యూనుస్:3)*

﴿ قُلْ لِّلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا ۝ ﴾ (44:39)

"సిఫారసు అనేది పూర్తిగా అల్లాహ్ చేతిలోనే ఉంది". *(సూరె జుమర్:44)*

**31వ అంశం:** ప్రవక్తల నాయకులు ముహమ్మద్ (సల్లం) సయితం సిఫారసు చేసే ముందు దేవుణ్ణి అనుమతి కోరుతారు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ أُتِيَ رَسُولَ اللهِ ﷺ بِلَحْمٍ فَرُفِعَ إِلَيْهِ الذِّرَاعُ وَكَانَتْ تُعْجِبُهُ فَنَهَسَ مِنْهَا نَهْسَةً ثُمَّ قَالَ (( أَنَا سَيِّدُ النَّاسِ يَوْمَ الْقِيَامَةِ وَهَلْ تَدْرُونَ مِمَّ ذَالِكَ يَجْمَعُ اللهُ النَّاسَ الْأَوَّلِينَ وَالْآخِرِينَ فِي صَعِيدٍ وَاحِدٍ يُسْمِعُهُمْ الدَّاعِي وَيَنْفُذُهُمْ الْبَصَرُ وَتَدْنُو الشَّمْسُ فَيَبْلُغُ النَّاسَ مِنْ الْغَمِّ وَالْكَرْبِ مَا لَا يُطِيقُونَ وَلَا يَحْتَمِلُونَ فَيَقُولُ النَّاسُ أَلَا تَرَوْنَ مَا قَدْ بَلَغَكُمْ أَلَا تَنْظُرُونَ مَنْ يَشْفَعُ لَكُمْ إِلَى رَبِّكُمْ فَيَقُولُ بَعْضُ النَّاسِ لِبَعْضٍ عَلَيْكُمْ بِآدَمَ فَيَأْتُونَ آدَمَ عَلَيْهِ السَّلَامُ فَيَقُولُونَ لَهُ أَنْتَ أَبُو الْبَشَرِ خَلَقَكَ اللَّهُ بِيَدِهِ وَنَفَخَ

https://teluguislam.net



فِيكَ مِنْ رُوحِهِ وَأَمَرَ الْمَلَائِكَةَ فَسَجَدُوا لَكَ اشْفَعْ لَنَا إِلَى رَبِّكَ أَلَا تَرَى إِلَى
مَا نَحْنُ فِيهِ؟ أَلَا تَرَى إِلَى مَا قَدْ بَلَغَنَا؟ فَيَقُولُ آدَمُ إِنَّ رَبِّي قَدْ غَضِبَ الْيَوْمَ
غَضَبًا لَمْ يَغْضَبْ قَبْلَهُ مِثْلَهُ وَلَنْ يَغْضَبَ بَعْدَهُ مِثْلَهُ وَإِنَّهُ قَدْ نَهَانِي عَنْ الشَّجَرَةِ
فَعَصَيْتُهُ نَفْسِي نَفْسِي نَفْسِي اذْهَبُوا إِلَى غَيْرِي اذْهَبُوا إِلَى نُوحٍ فَيَأْتُونَ نُوحًا
عَلَيْهِ السَّلَامُ فَيَقُولُونَ يَا نُوحُ إِنَّكَ أَنْتَ أَوَّلُ الرُّسُلِ إِلَى أَهْلِ الْأَرْضِ و قَدْ
وَحُسْنِ الثَّنَاءِ عَلَيْهِ شَيْئًا لَمْ يَفْتَحْهُ عَلَى أَحَدٍ قَبْلِي ثُمَّ يُقَالُ يَا مُحَمَّدُ ارْفَعْ
رَأْسَكَ سَلْ تُعْطَهْ وَاشْفَعْ تُشَفَّعْ .)) رَوَاهُ الْبُخَارِيُّ (1)

హ|జత్ అబూ హురైరా (రజి) కథనం: ఒక రోజు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి కొంత మాంసం (కానుకగా) వచ్చింది. దైవప్రవక్త (సల్లం)కు ముందరికాళ్ళ మాంసమంటే ఎంతో ఇష్టం. అందువల్ల ఆ మాంసంతో నుంచి ఆయనకు ముందరికాళ్ళ మాంసం కొంత సమర్పించటం జరిగింది. అందులో కొంత మాంసం తిని ఆయన ఇలా చెప్పటం మొదలుపెట్టారు:

ప్రళయదినాన నేను యావత్తు మానవులకు నాయకుణ్ణవుతాను. అది ఎలా జరుగుతుందో తెలుసా? ప్రళయదినాన భూత భవిష్యత్ వర్తమాన కాలాల మానవులంతా ఒకే మైదానంలో సమీకరించబడతారు. ఆ మైదానంలో పిలిచేవాడి పిలుపును అందరూ వినగల్గుతారు. అలాగే చూసేవారు అందరినీ చూడగల్గుతారు. ఆ రోజు సూర్యుడు మానవులకు అతి దగ్గరగా వస్తాడు. మానవులు తీవ్రమైన ఆందోళనతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. పరిస్థితి చాలా దుర్భరంగా ఉంటుంది.

ఆ స్థితిలో వారు పరస్పరం మాట్లాడుకుంటూ, 'సోదరులారా! మనం ఎలాంటి ఆపదలో చిక్కుకున్నామో గమనించారా?" అంటారు కొందరు. "ఎందుకు గమనించలేదు? మనల్ని గురించి మన ప్రభువు దగ్గర సిఫారసు చేయగలవారెవరైనా దొరుకుతారేమో వెతుకుదాం పదండి" అంటారు మరికొందరు. ఆ తరువాత వారు పరస్పరం సంప్రదించుకొని హ|జత్ ఆదం (అలైహి) దగ్గరికి వెళ్ళాలని నిర్ణయించుకుంటారు.

అనుకున్న ప్రకారం అందరూ హ|జత్ ఆదం (అలైహి) దగ్గరకు వెళ్ళి "(మహానుభావా!) మీరు మానవులందరికీ తండ్రి. దేవుడు మిమ్మల్ని తన చేతులతో తయారుచేసి, మీ శరీరంలో తన ఆత్మను ఊదాడు. అంతేకాదు, దైవదూతలందర్నీ మీ ముందు మోకరిల్లమని ఆదేశించాడు. అందువల్ల మీరు మీ ప్రభువుదగ్గర మా గురించి కాస్త సిఫారసు చేయండి. మా పరిస్థితి చూడండి, మేమెలాంటి ఆపదలో చిక్కుకున్నామో"[1] అని అంటారు.

దానికి హ|జత్ ఆదం (అలైహి) సమాధానమిస్తూ, "ఈ రోజు నా ప్రభువు ఇది వరకు ఎన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇక ముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయిపోడు. (అదీగాక నేనొక తప్పు చేశాను.) ఆయన నన్ను ఒక ప్రత్యేక వృక్షం

1. వేరొక హదీసులో ఆ పరిస్థితిని గురించి ఈ విధంగా చెప్పబడింది: "ఆ రోజు సూర్యుడు మానవులకు ఒక మైలు దూరంలో ఉంటాడు. మానవులు తాము చేసుకున్న పాపకార్యాలను బట్టి చెమటలో మునిగిపోయి ఉంటారు."

https://teluguislam.net


దగ్గరికి వెళ్ళకూడదని ఆజ్ఞాపించాడు. కాని నేనాయన ఆజ్ఞను పాటించలేకపోయాను. నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి పట్ల ఆందోళన పడుతున్నాను. అందువల్ల మీరు మరొకరి దగ్గరికి వెళ్ళండి. హజ్రత్ నూహ్ (అలైహి) దగ్గరికి వెళ్ళండి" అని అంటారు.

అప్పుడు మానవులంతా హజ్రత్ నూహ్ (అలైహిస్ సలాం) దగ్గరకు వెళ్ళి, "నూహ్! మీరు యావత్తు ప్రపంచంలో మొట్టమొదటి దైవ సందేశహరులు. దేవుడు మీకు 'కృతజ్ఞుడయిన దాసుడ'ని బిరుదు ఇచ్చాడు. అందువల్ల మీరు దేవుని సన్నిధిలో మా గురించి కాస్త సిఫారసు చేయండి. మేమెలా ఆపదలో పడిపోయామో చూడండి" అని అంటారు.

దానికి హజ్రత్ నూహ్ (అలైహిస్ సలాం), "ఈ రోజు నా ప్రభువు ఇది వరకెన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇక ముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయిపోడు. (అదీగాక నేనొక తప్పు చేశాను.) నేను నా జాతి ప్రజలను శపించాను. ఏమయినప్పటికీ నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి పట్ల ఆందోళన పడుతున్నాను. అందువల్ల మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) దగ్గరకు వెళ్ళండి" అని అంటారు.

జనం అక్కణ్ణుంచి హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) దగ్గరకు వెళ్ళి, "ఇబ్రాహీమ్! మీరు దేవుని ప్రవక్త. యావత్తు ప్రపంచంలోనే దేవునికి (ప్రాణ) స్నేహితులు. కనుక మీరు మా గురించి దేవునికి సిఫారసు చేయండి. చూస్తున్నారు కదా మా స్థితి, మేమెలా ఆపదలో చిక్కుకున్నామో?" అని అంటారు.

అది విని హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) "ఈ రోజు నా ప్రభువు ఇదివరకెన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇకముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయిపోడు. (అదీగాక నేనొక తప్పు చేశాను.) నేను మూడు సందర్భాలలో అబద్ధమాడాను.★ ఏమైనా నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళన పడుతున్నాను. అంచేత

---

★ ఇబ్రాహీమ్ (అలైహిస్ సలాం) పలికిన మూడు అబద్ధాలు ఇవి:

అ) ఒకసారి ఆయన ప్రభుత్వ దేవాలయంలో జొరబడి విగ్రహాలను ధ్వంసం చేశారు. ప్రజలు ఆయన్ని పిలిపించి దాని గురించి విచారిస్తే, వాటిలోని పెద్ద విగ్రహం ఆ పని చేసిందని అబద్ధం చెప్పారు (సూరె అంబియా:63) బహుదైవారాధకులు చేసే 'విగ్రహ పూజ' బూటకమయినదని నిరూపించటానికే ఇబ్రాహీం (అలైహి) ఆ విధంగా అబద్ధం చెప్పారు.

ఆ) ప్రజలు తాము జాతీయ పండుగనాడు జరుపుకునే వేడుకకు హజ్రత్ ఇబ్రాహీం (అలైహి) ను కూడా ఆహ్వానించారు. కాని అప్పుడాయన తనకు ఒంట్లో నలతగా ఉందని చెప్పి తప్పించుకున్నారు. (సూరె సాప్ఫాత్:89) విగ్రహాలను ధ్వంసం చేసి, తన జాతిప్రజలు చేసే విగ్రహ పూజ బూటకమయినదని నిరూపించటానికి ఆయన ముందుగానే వ్యూహరచన చేసుకున్నారు. ప్రజలతో అబద్ధం చెప్పి ఊళ్ళో తానొక్కడే ఉన్నప్పుడు అదను చూసి తన వ్యూహాన్ని అమలు పరిచారు. పై రెండు అబద్ధాలు ఆయన 'విగ్రహ పూజ' బూటకమయినదనే విషయాన్ని నిరూపించే ఉద్దేశ్యంతో చెప్పినవి.

ఇ) ఇకపోతే మూడవ అబద్ధం ఏమిటంటే,ఆయన తనదేశం నుండి తన సతీమణి వెంట వలస వెళ్ళినప్పుడు ఈజిప్ట్ గుండా వెళ్లారు. అక్కడి ప్రజలు తన వెంట ఉన్న స్త్రీ ఎవరని అడిగితే, ఆమె తన సోదరి అని చెప్పారు. ఈజిప్ట్ చక్రవర్తి అందమైన పడతుల్ని తమ భర్తల నుండి స్వాధీనం చేసుకొని వారిమీద దౌర్జన్యం చేసేవాడు. కాని వారి వెంట వారి సోదరుడుగాని, ఇతర బంధువు గాని ఉంటే మాత్రం వారిని వదలివేసేవాడు. హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహి) తన భార్యను ఆ దుర్మార్గుడి బారి నుండి కాపాడు కోవటానికి ఆమె తన సోదరి అని అబద్ధం చెప్పారు. షరీఅత్ పరంగా చూస్తే అలా చెప్పడంలోనూ తప్పులేదు. *(సూరె నహ్ల్:106)*

https://teluguislam.net



మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. హజ్రత్ మూసా (అలైహి) దగ్గరకు వెళ్ళండి" అని అంటారు.

జనం అక్కణ్ణుంచి హజ్రత్ మూసా (అలైహి) దగ్గరకు వెళ్ళి "మూసా! మీరు దేవుని సందేశహరులు. దేవుడు మీతో నేరుగా సంభాషించి, మిమ్మల్ని ప్రత్యేక ప్రవక్తగా నియమించాడు. పైగా ఆయన మీకు యావత్తు మానవుల్లోకెల్లా అత్యధిక గౌరవోన్నతులను ప్రసాదించాడు. అందువల్ల మీరు మా గురించి దేవుని దగ్గర సిఫారసు చేయండి. మా పరిస్థితి చూడండి, మేమెలా ఆపదలో పడి సతమతమవుతున్నామో" అని అంటారు.

హజ్రత్ మూసా (అలైహి) ఈ మాటలు విని "ఈ రోజు నా ప్రభువు ఇదివరకెన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు, ఇక ముందు కూడా ఎన్నడూ ఇంత ఉగ్రుడయిపోడు. అదీగాక (నా వల్ల ఒక పొరపాటు జరిగిపోయింది) నా కెలాంటి ఆజ్ఞ లభించకపోయినా నేనొక వ్యక్తిని (తొందరపడి) హతమార్చాను. దాని కారణంగా నేనిప్పుడు స్వయంగా నా పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళన పడుతున్నాను. అందువల్ల మీరు మరొకరి దగ్గరికి వెళ్ళండి. హజ్రత్ ఈసా (అలైహి) దగ్గరికి వెళ్ళండి" అని అంటారు.

ప్రజలు అక్కడ్నుంచి హజ్రత్ ఈసా (అలైహి) దగ్గరకు వెళ్తారు. "ఈసా! మీరు దేవుని ప్రవక్త; దైవ వచనం కూడా. దేవుడు దాన్ని హజ్రత్ మర్యం (అలైహి)వైపు వదిలాడు. మీరు దేవుని ఆత్మ(గా) కూడా (ప్రసిద్ధి చెందారు). మీరు శైశవ దశలోనే తల్లి ఒడి నుంచి జనంతో మాట్లాడతారు. అలాంటి మీరు మా గురించి కాస్త దేవుని దగ్గర సిఫారసు చేయాలి. చూస్తున్నారు కదా మా పరిస్థితి, మేమెలా ఆపదలో పడి సతమతమవుతున్నామో" అని అంటారు.

దానికి హజ్రత్ ఈసా (అలైహి) సమాధానమిస్తూ, "సోదరులారా! ఈ రోజు నా ప్రభువు ఇదివరకెన్నడూ లేనంత ఆగ్రహోదగ్రుడయి ఉన్నాడు. ఇక ముందు కూడా ఇంత ఉగ్రుడయిపోడు" అని అంటారు. ఇక్కడ హజ్రత్ ఈసా(అలైహి) ఏదయినా తప్పు చేసినట్లు దైవప్రవక్త (సల్లం) ప్రస్తావించలేదు. "(ఈ స్థితిలో నేను మీకు ఎలాంటి సహాయం చేయలేను.) స్వయంగా నేను నా పరిస్థితి ఏమవుతోందనని భయపడి పోతున్నాను. మీరు మరొకరి దగ్గరకు వెళ్ళండి. హజ్రత్ ముహమ్మద్ (సల్లం) దగ్గరికి వెళ్ళండి" అని అంటారు.

ఆయన మాటలు విని జనం (నిరాశతో) అక్కడ్నుంచి బయలుదేరి ముహమ్మద్ (సల్లం) దగ్గరకు (అంటే నా దగ్గరకు) వస్తారు. "ముహమ్మద్! మీరు దేవుని ప్రవక్త. దైవ ప్రవక్తలందరిలోకెల్లా చిట్టచివరి వారు. దేవుడు మీ వెనుకటి, ముందటి తప్పులన్నీ క్షమించేశాడు. కనుక మీరు మా గురించి దేవుని దగ్గర సిఫారసు చేయండి, చూస్తున్నారు కదా మా పరిస్థితి, మేమెలా ఆపదలో చిక్కుకొని సతమతమవుతున్నామో!" అని అంటారు.

అప్పుడు నేను బయలుదేరి దైవ సింహాసనం దగ్గరికి చేరుకుంటాను. అక్కడ నా ప్రభువు ముందు సాష్టాంగపడతాను. అప్పుడు దేవుడు స్తోత్రం కోసం కొన్ని విశేష వచనాలు నా మనసులో నాటుతాడు. అలాంటి స్తోత్రవచనాలు ఇదివరకెన్నడూ ఎవరికీ నేర్పి ఉండడు.

https://teluguislam.net



ఆ తరువాత దేవుడు నన్ను సంబోధిస్తూ "ముహమ్మద్! తలపైకెత్తు. నువ్వు అడగదలచుకున్న దేమిటో అడుగు, నీ కోరిక తీరుస్తాను. ఏదయినా సిఫారసు చెయ్యాలనుకుంటే చెయ్యి. నేను నీ సిఫారసు ఆమోదిస్తాను" అని అంటాడు. *(బుఖారీ)*★

## 2) సిఫారసు పొందేవారికి దేవుని అనుమతి

**32వ అంశం :** తమకు దేవుని అనుమతి లభించిన తరువాత ప్రవక్తలు, దైవ దూతలు, విశ్వాసులు దేవుడు కోరిన వారి గురించి మాత్రమే సిఫారసు చేస్తారు.

﴿ وَ لاَ تَنْفَعُ الشَّفَاعَةُ عِنْدَه إلاَّ لِمَنْ أَذِنَ لَهُ ۝ ﴾ (23:34)

"అల్లాహ్ ఏ వ్యక్తి విషయంలో సిఫారసుకు అనుమతి ఇచ్చాడో, ఆ వ్యక్తికి తప్ప మరెవరికినీ ఏ సిఫారసూ అల్లాహ్ సమక్షంలో లాభదాయకం కాదు." *(సూరె సబా:23)*

﴿يَوْمَئِذٍ لاَّ تَنْفَعُ الشَّفَاعَةُ اِلاَّ مَنْ اَذِنَ لَهُ الرَّحْمٰنُ وَ رَضِىَ لَهٗ قَوْلاً۝﴾ (109:20)

"ఆ రోజున సిఫారసు ఏ మాత్రమూ పని చెయ్యదు. కరుణామయుడు ఎవరికయినా దానికి అనుమతిని ఇచ్చి అతని మాటను ఆలకించటానికి ఇష్టపడితే తప్ప." *(సూరె తాహా:109)*

﴿ وَ لاَ يَشْفَعُوْنَ اِلاَّ لِمَنِ ارْتَضٰى وَ هُمْ مِّنْ خَشْيَتِهٖ مُشْفِقُوْنَ ۝ ﴾ (28:21)

"దైవదూతలు ఎవరి గురించీ సిఫారసు చేయరు, సిఫారసు వినటానికి అల్లాహ్ ఇష్టపడిన వాని విషయంలో తప్ప. ఆయన భయం వల్ల వారు భీతావహులై ఉంటారు." *(సూరె అంబియా:28)*

**33వ అంశం :** దేవుడు దైవప్రవక్త (సల్లం)కు సిఫారసు చేసే అనుమతి ఇచ్చిన తరువాత ఆయనకు ఒక పరిమితిని విధిస్తాడు. దాని ప్రకారం ఆయన దేవుడు సూచించిన వారిని మాత్రమే నరకం నుండి రక్షిస్తారు.

గమనిక: 73,74,75 అంశాలలోని హదీసులు చూడండి.

## 3) సిఫారసు పొందగోరే వ్యక్తి ఏకదైవోపాసకుడై ఉండాలి

**34వ అంశం :** బహుదైవారాధకుల గురించి సిఫారసు చేయకూడదని దేవుడు తన ప్రవక్తను, విశ్వాసుల్ని వారించాడు.

﴿ مَا كَانَ لِلنَّبِىِّ وَالَّذِيْنَ اٰمَنُوْآ اَنْ يَّسْتَغْفِرُوْا لِلْمُشْرِكِيْنَ وَ لَوْ كَانُوْآ اُولِىْ قُرْبٰى مِنْ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ اَنَّهُمْ اَصْحٰبُ الْجَحِيْمِ ۝ ﴾ (113:9)

★ సహీహ్ బుఖారీ వ్యాఖ్యానాల ప్రకరణం

https://teluguislam.net



"బహుదైవారాధకులు నరకానికి అర్హులని స్పష్టమైనప్పటికీ వారిని గురించి సిఫారసు చేయటం ప్రవక్తకూ, విశ్వాసులకూ తగని పని. వారు వారికి బంధువులైనా సరే; *(సూరె తౌబా:113)*

**35వ అంశం:** జీవితాంతం స్వచ్ఛమైన ఏకదేవతా సిద్ధాంతంపై నిలకడగా ఉండినవానికే సిఫారసు వల్ల ప్రయోజనం కల్గుతుంది.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ (( أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللَّهُ خَالِصًا مِنْ قَلْبِهِ أَوْ نَفْسِهِ)) رَوَاهُ الْبُخَارِيُّ (1)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు:

"నిష్కల్మష హృదయంతో (లేదా) మనో నిశ్చయంతో అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడని పలికిన వారే ప్రళయ దినాన నా సిఫారసు పొందే అదృష్టవంతులు". *(బుఖారీ)*[1]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ ((لِكُلِّ نَبِيٍّ دَعْوَةٌ مُسْتَجَابَةٌ فَتَعَجَّلَ كُلُّ نَبِيٍّ دَعْوَتَهُ وَإِنِّي اخْتَبَأْتُ دَعْوَتِي شَفَاعَةً لِأُمَّتِي يَوْمَ الْقِيَامَةِ فَهِيَ نَائِلَةٌ إِنْ شَاءَ اللَّهُ مَنْ مَاتَ مِنْ أُمَّتِي لَا يُشْرِكُ بِاللَّهِ شَيْئًا.)) رَوَاهُ مُسْلِمٌ (2)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు.

"ప్రతి ప్రవక్తకూ ఒక ప్రార్థన చేసుకునే అవకాశం ఉంది. అయితే ప్రవక్తలందరూ తొందరపడి (ప్రపంచంలోనే) దాని స్వీకృతి కోసం ప్రార్థించుకున్నారు. కాని నేను మాత్రం నా ప్రార్థనను ప్రళయదినాన నా అనుచర సమాజ సిఫారసు కోసం భద్రపరచుకున్నాను. నేను చేయబోయే ఆ సిఫారసు దైవంతో పాటు ఇతరుల్ని సాటికల్పించకుండా చనిపోయిన వారందరికీ లభిస్తుంది. (ముస్లిం)[2]

**36వ అంశం:** బహుదైవారాధకుడయిన కుమారుని గురించి నూహ్ (అలైహి) చేసిన సిఫారసు ఆమోదించబడలేదు.

﴿ وَ نَادٰى نُوْحٌ رَّبَّهٗ فَقَالَ رَبِّ اِنَّ ابْنِىْ مِنْ اَهْلِىْ وَ اِنَّ وَعْدَكَ الْحَقُّ وَ اَنْتَ اَحْكَمُ الْحٰكِمِيْنَ ○ قَالَ يٰنُوْحُ اِنَّهٗ لَيْسَ مِنْ اَهْلِكَ اِنَّهٗ عَمَلٌ غَيْرُ صَالِحٍ فَلَا تَسْئَلْنِ مَا لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ اِنِّىْۤ اَعِظُكَ اَنْ تَكُوْنَ مِنَ الْجٰهِلِيْنَ ○ قَالَ رَبِّ اِنِّىْۤ اَعُوْذُبِكَ اَنْ اَسْئَلَكَ مَا لَيْسَ لِىْ بِهٖ عِلْمٌ وَ اِلَّا تَغْفِرْلِىْ وَ تَرْحَمْنِىْۤ اَكُنْ مِّنَ الْخٰسِرِيْنَ ○﴾ (11:45-47)

1) సహీహ్ బుఖారీ విద్యా ప్రకరణం
2) సహీహ్ ముస్లిం విశ్వాసాల ప్రకరణం

https://teluguislam.net


నూహ్ తన ప్రభువుతో ఇలా మొరపెట్టుకున్నాడు: "ప్రభూ! నా కుమారుడు నా కుటుంబంలోని వాడు. నీ వాగ్దానం నిజమైనటువంటిది, నీవు పాలకులలోకెల్లా గొప్పవాడవు, ఉత్తముడవు." సమాధానంగా ఇలా అనబడింది: "నూహ్! అతడు నీ కుటుంబంలోని వాడు కాడు. వాడొక దుర్వర్తనుడు. కనుక ఏ విషయం యొక్క యధార్థం నీకు తెలియదో ఆ విషయం గురించి నన్ను వేడుకోకు. నిన్ను నువ్వు అజ్ఞానుల మాదిరిగా చేసుకోకు" అని నేను నీకు ఉపదేశిస్తున్నాను. నూహ్ వెంటనే ఇలా విన్నవించుకున్నాడు: "ప్రభూ! నాకు తెలియని దానిని గురించి నిన్ను అడగటం నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. నీవు గనక నన్ను క్షమించకపోతే, నన్ను కరుణించకపోతే నేను సర్వనాశనం అయిపోతాను."

*(సూరె హూద్:45-47)*

https://teluguislam.net



# సిఫారసు దారులు

**37వ అంశం:** అందరికంటే ముందు దైవప్రవక్త (సల్లం) సిఫారసు చేస్తారు.

عَنْ أَبِي سَعِيدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( أَنَا سَيِّدُ وُلْدِ آدَمَ وَلاَ فَخْرَ وَأَنَا أَوَّلُ مَنْ تَنْشَقُّ الْأَرْضُ عَنْهُ يَوْمَ الْقِيَامَةِ وَلَا فَخْرَ وَأَنَا أَوَّلُ شَافِعٍ وَأَوَّلُ مُشَفَّعٍ وَلَا فَخْرَ وَلِوَاءُ الْحَمْدِ بِيَدِيْ يَوْمَ الْقِيَامَةِ وَلَا فَخْرَ ))
رَوَاهُ ابْنُ مَاجَةَ (١) (صحيح)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు:

"ప్రళయ దినాన నేను యావత్తు ఆదం సంతతికి నాయకునిగా ఉంటాను. అందరి కంటే ముందు నా సమాధి తెరువబడుతుంది. నేను నా గొప్పదనం గురించి చెప్పుకోవటం లేదు (వాస్తవాన్ని తెలియజేస్తున్నాను). అంతే కాదు, అందరికంటే ముందు నేను సిఫారసు చేస్తాను. అందరికన్నా ముందు నా సిఫారసే ఆమోదించ బడుతుంది. నేను నా గొప్పదనం గురించి చెప్పుకోవటం లేదు. ప్రళయదినాన స్తోత్రపతాకం నా చేతుల్లోనే ఉంటుంది. ఇవి గొప్పలు కావు." (ఇబ్నెమాజా-సహీహ్)★

గమనిక: ప్రళయదినాన ప్రతి ప్రవక్తకూ ఒక పతాకం ఇవ్వబడుతుంది. ఆ పతాకాల చుట్టూ ఆయా ప్రవక్తల అనుచర సమాజాలు సమీకరించబడి ఉంటాయి. ముహమ్మద్ (సల్లం) శుభహస్తాల్లో "లివావుల్ హమ్ద్" అనే పేరుగల పతాకం ఉంటుంది. అది ఇతర పతాకా లన్నిటికన్నా ఎత్తుగా ఉంటుంది.

**38వ అంశం:** దైవప్రవక్త (సల్లం) సిఫారసు అనంతరం ఇతర దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులు సిఫారసు చేస్తారు.

عَنْ أَبِيْ سَعِيْدِ نِ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ فَيَقُوْلُ اللهُ عَزَّوَجَلَّ شَفَعَتِ الْمَلَائِكَةُ وَ شَفَعَ النَّبِيُّوْنَ وَ شَفَعَ الْمُؤْمِنُوْنَ وَ لَمْ يَبْقَ إِلاَّ أَرْحَمُ الرَّاحِمِيْنَ فَيَقْبِضُ قَبْضَةً مِنَ النَّارِ فَيُخْرِجُ مِنْهَا قَوْمًا لَمْ يَعْمَلُوْا خَيْرًا قَطُّ)) رَوَاهُ مُسْلِمٌ (١)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి)కథనం ప్రకారం ప్రళయదినాన దేవుడు ఇలా అంటాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు:

---

★ సహీహ్ సుననె ఇబ్నెమాజ 4308వ హదీసు

https://teluguislam.net



"నా దూతలు సిఫారసు చేశారు. ప్రవక్తలు కూడా సిఫారసు చేశారు. విశ్వాసులూ సిఫారసు చేశారు. ఇక ఎవరూ మిగల్లేదు ఒక్క కరుణామయులలోకెల్లా గొప్పవాడు (అంటే నేను) తప్ప".

అలా అని దేవుడు నరకం నుండి తన పిడికిలి నిండా మానవుల్ని పట్టుకొని బయటికి తీస్తాడు. వారు (జీవితంలో) ఒక్క మంచి పనయినా చేసి ఉండరు. (ముస్లిం)★

గమనిక: దైవప్రవక్తలు, దైవదూతలు, మహాత్ములు, అమరవీరులు మొదలగు వారి గౌరవోన్నతుల్ని ఇనుమడింపజేయటానికి వారికి సిఫారసు చేసే అవకాశాన్ని కల్పించటం జరుగుతుంది. ఆ సమయంలో దైవప్రవక్తలు తమ తమ అనుచర సమాజాల గురించి సిఫారసు చేస్తారు. అమరవీరులు తమ బంధుమిత్రుల గురించి సిఫారసు చేస్తారు. మరి దైవదూతలు ఎవరి గురించి సిఫారసు చేస్తారు? అంటే - ఇతర సిఫారసుదారులు తమ సంబంధీకుల గురించి సిఫారసు చేసినట్లుగా బహుశా వారు కూడా ప్రపంచంలో తమతో సంబంధమున్న వారి గురించి సిఫారసు చేయవచ్చు. ఉదా: ఒక మనిషి రక్షణ నిమిత్తం నియమించబడిన దైవదూతలు ఆ మనిషి గురించి సిఫారసు చేస్తారు. అదే విధంగా ఫజ్ర్, అస్ర్ నమాజులకు హాజరయ్యే దైవదూతలు ఆయా నమాజులకు హాజరయిన మానవుల గురించి సిఫారసు చేస్తారు. (వాస్తవం అల్లాహ్‌కు తెలుసు.)

**39వ అంశం:** ఒక అమరగతుడు (షహీద్) తన దగ్గరి బంధువుల్లో నుండి డెబ్బైమంది గురించి సిఫారసు చేస్తాడు.

عَنِ الْمِقْدَامِ بْنِ مَعْدِيكَرِبَ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ (( لِلشَّهِيدِ عِنْدَ اللهِ سِتُّ خِصَالٍ يُغْفَرُ لَهُ فِي أَوَّلِ دُفْعَةٍ مِنْ دَمِهِ وَيَرَى مَقْعَدَهُ مِنَ الْجَنَّةِ وَيُجَارُ مِنْ عَذَابِ الْقَبْرِ وَيَأْمَنُ مِنَ الْفَزَعِ الْأَكْبَرِ وَيُحَلَّى حُلَّةَ الْإِيمَانِ وَيُزَوَّجُ مِنَ الْحُورِ الْعِينِ وَيُشَفَّعُ فِي سَبْعِينَ إِنْسَانًا مِنْ أَقَارِبِهِ )) رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ మిఖ్‌దామ్ బిన్ మాదీకరిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అమరవీరునికి దేవుని దగ్గర ఆరు విశిష్ఠతలు లభిస్తాయి.

1) అతని నెత్తురు భూమిమీద పడగానే దేవుడు అతని పాపాలన్నిటినీ మన్నించేస్తాడు.

2) స్వర్గంలో అతనికి తన (కోసం నిర్మించబడిన) ఇల్లు చూపెట్టడం జరుగుతుంది.

3) అతను సమాధియాతన నుండి రక్షించబడతాడు.

4) ప్రళయదినాన (కలిగే) ఆందోళన బారి నుండి సురక్షితంగా ఉంటాడు.

5) అతనికి విశ్వాస దుస్తులు తొడిగించటం జరుగుతుంది. విశాలమైన నేత్రాలుగల స్వర్గకన్యతో వివాహం చేయటం జరుగుతుంది.

---

★ సహీహ్ ముస్లిం విశ్వాసాల ప్రకరణం

https://teluguislam.net



6) ప్రళయదినాన తన దగ్గరి బంధువుల్లో నుండి డెబ్భై మంది గురించి సిఫారసు చేసే హక్కు ఇవ్వబడుతుంది. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

**40వ అంశం : దైవప్రవక్త (సల్లం) అనుచర సమాజంలోని కొంతమంది మహాత్ములకు కూడా సిఫారసు చేసే అనుమతి లభిస్తుంది.**

عَنْ عَبْدِ اللهِ بْنِ شَقِيقٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ ((يَدْخُلُ الْجَنَّةَ بِشَفَاعَةِ رَجُلٍ مِنْ أُمَّتِي أَكْثَرُ مِنْ بَنِي تَمِيمٍ قِيلَ يَا رَسُولَ اللهِ ﷺ سِوَاكَ ؟ قَالَ سِوَايَ.)) رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

దైవప్రవక్త (సల్లం)ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ షఖీఖ్(రజి) తెలియజేశారు : నా అనుచర సమాజంలోని ఒక వ్యక్తి సిఫారసు మూలంగా బనూతమీమ్ తెగవారి కన్నా ఎక్కువమంది స్వర్గంలోకి ప్రవేశిస్తారు."

అది విని అనుచరులు, "దైవప్రవక్తా! మీరు కాకుండా ఇంకో వ్యక్తా అతను?" అని సందేహపడగా, "అవును, ఇంకొకతను" అని ఆయన సమాధానమిచ్చారు. (తిర్మిజీ-సహీహ్)[2]

**41వ అంశం : విశ్వాసులు తాము స్వర్గంలోకి ప్రవేశించిన తరువాత తమ బంధుమిత్రులు, సన్నిహితుల గురించి సిఫారసు చేసి వారిని నరకం నుండి రక్షిస్తారు.**

عَنْ أَبِي سَعِيدِ نِ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ فِي حَدِيثِ رُؤْيَةِ اللهِ تعالى قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ فَمَا أَنْتُمْ بِأَشَدَّ لِي مُنَاشَدَةً فِي الْحَقِّ قَدْ تَبَيَّنَ لَكُمْ مِنَ الْمُؤْمِنِ يَوْمَئِذٍ لِلْجَبَّارِ فَإِذَا رَأَوْا أَنَّهُمْ قَدْ نَجَوْا فِي إِخْوَانِهِمْ ، يَقُولُونَ رَبَّنَا إِخْوَانُنَا كَانُوا يُصَلُّونَ مَعَنَا وَ يَصُومُونَ مَعَنَا وَ يَعْمَلُونَ مَعَنَا ، فَيَقُولُ اللهُ تَعَالَى اِذْهَبُوا فَمَنْ وَجَدْتُمْ فِي قَلْبِهِ مِثْقَالَ دِينَارٍ مِنْ إِيمَانٍ فَأَخْرِجُوهُ ، وَ يحرمُ اللهُ صُوَرَهُمْ عَلَى النَّارِ، فَيَأْتُونَهُمْ وَ بَعْضُهُمْ قَدْ غَابَ فِي النَّارِ إِلَى قدمه و إِلَى أَنْصَافِ سَاقَيْهِ ، فَيُخْرِجُونَ مَنْ عَرَفُوا ثُمَّ يَعُودُونَ . فَيَقُولُ اذْهَبُوا فَمَنْ وَجَدْتُمْ فِي قَلْبِهِ مِثْقَالَ نِصْفِ دِينَارٍ فَأَخْرِجُوهُ ، فَيُخْرِجُونَ مَنْ عَرَفُوا ثُمَّ يَعُودُونَ . فَيَقُولُ اذْهَبُوا فَمَنْ وَجَدْتُمْ فِي قَلْبِهِ مِثْقَالَ ذَرَّةٍ مِنْ إِيمَانٍ فَأَخْرِجُوهُ ، فَيُخْرِجُونَ مَنْ عَرَفُوا.)) مُتَّفَقٌ عَلَيْهِ ،

1) సహీహ్ సుననె ఇబ్నెమాజ 2799వ హదీసు
2) సహీహ్ సుననె తిర్మిజీ 2438వ హదీసు

https://teluguislam.net


హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) దైవదర్శనానికి సంబంధించిన హదీసులో దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారని తెలియజేశారు:

ఈ రోజు మీరు ఒక హక్కు గురించి నన్ను ఎంత గట్టిగా అడుగుతారో, ప్రళయదినాన విశ్వాసులు తమ సోదరుల్ని కాపాడుకోవటానికి అంతకంటే గట్టిగా దేవుడ్ని అడుగుతారు. తాము ముక్తిని పొంది ప్రశాంతంగా ఉన్నప్పటికీ నరకంలో పడిపోయిన తమ విశ్వాససోదరుల్ని కాపాడటానికి దేవుడ్ని పరిపరి విధాలా ప్రార్థిస్తారు! "ప్రభూ! మా ఈ సోదరులు మాతోపాటు నమాజ్ చేస్తుండేవారు; ఉపవాసాలు పాటిస్తూ ఉండేవారు; ఇతర పుణ్యకార్యాలు కూడా చేస్తుండేవారు. (కనుక వీరిని క్షమించు)" అని వేడుకుంటారు.

దేవుడు వారి వేడుకోలును మన్నించి, "సరే వెళ్ళండి. మనసులో ఒక దీనారు అంత విశ్వాసం ఉన్నవారిని సయితం నరకం నుండి బయటకు తీసుకొని రండి" అని అంటాడు. అప్పుడు వారు నరకంలో ఉన్న తమ విశ్వాససోదరుల్ని రక్షించటానికి వారి దగ్గరికి వెళ్తారు. వారిలో కొందరు పాదాల వరకు, మరికొందరు పిక్కల వరకు మంటల్లో చిక్కుకొని ఉంటారు. మంటలు ఆ పాపాత్ముల ముఖాలను మాడ్చకుండా దేవుడు అగ్నిని నిషేధించి ఉంటాడు. దాంతో విశ్వాసులు తాము గుర్తించిన వారినందర్నీ నరకం నుండి రక్షించి తీసుకొని వెళ్తారు.

ఆ తర్వాత మళ్ళీ దేవుని సన్నిధికి వెళ్ళి నరకంలో ఉన్న సోదర విశ్వాసుల గురించి సిఫారసు చేస్తారు. అప్పుడు దేవుడు, "సరే వెళ్ళండి. మనసులో అర్థదీనారంత విశ్వాసం ఉన్న వారిని కూడా నరకం నుండి బయటికి తీసుకొచ్చుకోండి" అంటాడు. వారు వెళ్ళి తాము గుర్తించగలిగిన వారినందర్నీ నరకం నుండి బయటికి తీస్తారు. తరువాత మళ్ళీ దేవుని దగ్గరకు వెళ్ళి విన్నవించుకుంటారు. అప్పుడు కూడా దేవుడు "సరే వెళ్ళండి. మనసులో ఆవగింజంత విశ్వాసమున్న వారిని కూడా నరకం నుండి బయటికి తీసుకొచ్చు కోండి" అని అంటాడు. వారు మూడవసారి వెళ్ళి తాము గుర్తించగలిగిన వారినందర్నీ నరకం నుండి బయటకు తీసి రక్షిస్తారు. (బుఖారీ -ముస్లిం)★

**42వ అంశం :** ఉపవాస వ్రతం, దివ్యఖురాన్ పారాయణం ప్రళయదినాన సిఫారసు చేస్తాయి.

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عَمْرٍو رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ قَالَ
((اَلصِّيَامُ وَالْقُرْآنُ يَشْفَعَانِ لِلْعَبْدِ يَوْمَ الْقِيَامَةِ يَقُولُ الصِّيَامُ أَيْ رَبِّ مَنَعْتُهُ
الطَّعَامَ وَالشَّهَوَاتِ فَشَفِّعْنِي فِيهِ وَيَقُولُ الْقُرْآنُ مَنَعْتُهُ النَّوْمَ بِاللَّيْلِ فَشَفِّعْنِي فِيهِ
قَالَ فَيُشَفَّعَانِ)) رَوَاهُ أَحْمَدُ وَالطَّبَرَانِيُّ (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఉపవాసం మరియు ఖురాన్ (ఈ రెండూ కూడా) ప్రళయదినాన దాసుని గురించి సిఫారసు చేస్తాయి. ఉపవాసం ఇలా అంటుంది. "ప్రభూ! నేను ఈ దాసుణ్ణి

★ అల్లులు వల్ మర్జాన్, మొదటిభాగం-115వ హదీసు.

https://teluguislam.net


అన్నపానీయాల నుండి, మనోవాంఛలు తీర్చుకోవటం నుండి ఆపి వుంచాను. కనుక ఇతని విషయంలో నీవు నా సిఫారసుని ఆమోదించు". తర్వాత ఖురాన్ ఇలా విన్నవించు కుంటుంది: "ప్రభూ! నేను ఈ దాసుణ్ణి (నమాజుల కోసం) రాత్రిళ్ళు నిద్రపోకుండా ఆపి ఉంచాను. కనుక ఇతని విషయంలో నీవు నా సిఫారసును ఆమోదించు."

ఆ విధంగా వారిరువురి సిఫారసూ ఆమోదించబడుతుంది.

(అహ్మద్, తబ్రానీ-సహీహ్)[1]

గమనిక: ఈ శీర్షికకు సంబంధించిన మరో హదీసు 52వ అంశం క్రింద ఉంది.

**43వ అంశం:** సూరె బఖర, సూరె ఆలిఇమ్రాన్‌లు తమల్ని పఠించినవారి గురించి సిఫారసు చేస్తాయి.

عَنِ النَّوَاسِ بْنِ سَمْعَانَ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ النَّبِىَّ ﷺ قَالَ يُؤْتَى بِالْقُرْآنِ يَوْمَ الْقِيٰمَةِ وَ أَهْلِهِ الَّذِيْنَ كَانُوْا يَعْمَلُوْنَ بِهِ تَقْدُمُهُ سُوْرَةُ الْبَقَرَةِ وَ آلُ عِمْرَانَ كَأَنَّهُمَا غَمَامَتَانِ أَوْ ظُلَّتَانِ سَوْدَاوَانِ بَيْنَهُمَا شَرْقٌ أَوْ كَأَنَّهُمَا فِرْقَانِ مِنْ طَيْرٍ صَوَافَّ تُحَاجَّانِ عَنْ صَاحِبِهِمَا . رَوَاهُ مُسْلِمٌ

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ నవ్వాస్ బిన్ సమ్ఆన్ (రజి) తెలియజేశారు: ప్రళయదినాన దివ్యఖురాన్ మరియు దాని ఆదేశాలను ఆచరించేవారు (దైవసన్నిధికి) వస్తారు. సూరె బఖర, సూరె ఆలి ఇమ్రాన్‌లు (జ్యోతి రూపంలో) వారి ముందు నడుస్తుంటాయి. అవి, రెండు మబ్బుతునకల్లా లేక మధ్యనుంచి వెలుగును విరజిమ్ముతున్న రెండు ఛాయల్లాగా ఉంటాయి. లేక బారులు తీరి విహరిస్తున్న రెండు విహంగపంక్తుల్లాగా ఉంటాయి. అవి తమల్ని పఠించిన వారి తరపున (దేవుని సన్నిధిలో) వాదిస్తాయి. (ముస్లిం)[2]

**44వ అంశం:** సూరె ముల్క్ కూడా తనను పఠించిన వారి గురించి సిఫారసు చేస్తుంది.

عَنْ اَبِىْ هُرَيْرَةَ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( إِنَّ سُوْرَةً فِى الْقُرْآنِ ثَلَاثُوْنَ آيَةً شَفَعَتْ لِرَجُلٍ حَتّٰى غُفِرَلَهُ وَ هِىَ تَبَارَكَ الَّذِىْ بِيَدِهِ الْمُلْكُ
رَوَاهُ اَحْمَدُ وَ التِّرْمِذِىُّ وَ أَبُوْدَاوُدَ وَ النَّسَائِىُّ وَ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: "దివ్యఖురాన్‌లో ముప్ఫై వాక్యాలతో కూడిన ఒక సూరా ఉంది. (ప్రళయదినాన) అది

---

1) అల్‌బానీ గారి సహీహ్ తర్‌గీబ్ వత్తర్‌హీబ్-973
2) సహీహ్ ముస్లిం ఖురాన్ మహిమోన్నతల ప్రకరణం

https://teluguislam.net


తనను పఠించినవాని గురించి సిఫారసు చేసి అతనికి క్షమాభిక్ష లభించేలా చేస్తుంది. అది "తబారకల్లజీ బియదిహిల్ ముల్కు........"సూరా.

(అహ్మద్, తిర్మిజీ, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా-సహీహ్)[1]

**45వ అంశం :** మూడుసార్లు నరకం నుండి శరణువేడుకునే వారి గురించి స్వయంగా నరకమే సిఫారసు చేస్తుంది.

**46వ అంశం :** మూడుసార్లు స్వర్గం ప్రసాదించమని అర్థించేవారి గురించి స్వర్గమే సిఫారసు చేస్తుంది.

عَنْ أنس بْنِ مَالِكٍ رَضِىَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ ((مَنْ سَئَلَ اللهَ الْجَنَّةَ ثَلَاثَ مَرَّاتٍ قَالَتِ الْجَنَّةُ ((أَللّٰهُمَّ أَدْخِلْهُ الْجَنَّةَ )) وَ مَنِ اسْتَجَارَ مِنَ النَّارِ ثَلَاثَ مَرَّاتٍ قَالَتِ النَّارُ ((أَللّٰهُمَّ أَجِرْهُ مِنَ النَّارِ)) رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా మూడుసార్లు దేవుణ్ణి స్వర్గం ప్రసాదించమని కోరుకుంటే స్వర్గం అతని కోసం ప్రార్థిస్తూ, "దేవా! ఇతన్ని స్వర్గంలోకి ప్రవేశింపజెయ్యి" అని అంటుంది. ఎవరయినా మూడు సార్లు నరకం నుండి శరణు వేడుకుంటే, అందుకు నరకం అతని కోసం ప్రార్థిస్తూ, "దేవా! ఇతన్ని నరకం నుండి కాపాడు" అని అంటుంది. (ఇబ్నెమాజా-సహీహ్)[2]

1) సహీహ్ సుననె ఇబ్నెమాజా 3786వ హదీసు

2)సహీహ్ సుననె ఇబ్నెమాజా 4340వ హదీసు

https://teluguislam.net



# సిఫారసు పొందటానికి పాటించవలసిన ఆచరణాలు

**47వ అంశం:** అజాన్ తర్వాత దైవప్రవక్త (సల్లం)కు 'వసీలా' మరియు 'మఖామె మహ్మూద్' స్థానాలు లభించాలని దేవుణ్ణి కోరుకుంటే ప్రళయదినాన దైవప్రవక్త (సల్లం) సిఫారసు భాగ్యం లభిస్తుంది.

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ قَالَ (( مَنْ قَالَ حِينَ يَسْمَعُ النِّدَاءَ اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلَاةِ الْقَائِمَةِ آتِ مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَضِيلَةَ وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ حَلَّتْ لَهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ )) رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: ఎవరయినా అజాన్ విన్న తరువాత-

"అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దావతిత్తామ్మహ్
వస్సలాతిల్ ఖాయిమహ్ ఆతి ముహమ్మదనిల్
వసీలత వల్ ఫజీలత వబ్అస్హు మఖామం
మహ్మూదనిల్లజీ వ అత్తహూ"

దేవా! (ఏకదైవోపాసనకు సంబంధించిన)ఈ సంపూర్ణ పిలుపుకు, జరగబోయే నమాజుకు స్వామీ! నువ్వు ముహమ్మద్ (సల్లం)కు ప్రసాదిస్తానని వాగ్దానం చేసిన 'వసీలా'ను, వైశిష్ట్యాన్ని, 'మఖామె మహ్మూద్'ను ఆయనకు ప్రసాదించు.

-అని ప్రార్థిస్తే ప్రళయదినాన అతనికి నా సిఫారసు లభిస్తుంది. (బుఖారీ)★

గమనిక: 'వసీలా' అనేది స్వర్గంలో ఓ ఉన్నత స్థానం. అది దైవప్రవక్త (సల్లం)కు లభిస్తుంది. 'మఖామె మహ్మూద్" అనేది సిఫారసు పదవి.

**48వ అంశం:** ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు చొప్పున దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపుతూ ఉంటే ప్రళయదినాన దైవప్రవక్త (సల్లం) సిఫారసు లభిస్తుంది.

---

★ సహీహ్ బుఖారీ అజాన్ ప్రకరణం

https://teluguislam.net



عَنْ اَبِى الدَّرْدَاء رَضِىَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ مَنْ صَلّٰى عَلَىَّ حِيْنَ يُصْبِحُ عَشْرًا وَ حِيْنَ يُمْسِىْ عَشْرًا اَدْرَكَتْهُ شَفَاعَتِىْ يَوْمَ الْقِيَامَة )) رَوَاهُ الطَّبَرَانِىُّ (حسن)

హజ్రత్ అబూదర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు చొప్పున నాపై దరూద్ పంపుతూ ఉంటే, ప్రళయదినాన అతనికి నా సిఫారసు లభిస్తుంది. (తబ్రానీ-హసన్)[1]

**49వ అంశం : రమజాన్ నెలలో ఉపవాసాలు ఉండటం వల్ల, నమాజ్ చేయటం వల్ల సిఫారసు పొందే అవకాశం ఉంది.**

గమనిక: 42వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**50 వ అంశం : దైవం తలిస్తే ఎక్కువగా నఫిల్ ఆరాధనలు చేయటం వల్ల దైవ ప్రవక్త (సల్లం) సిఫారసు లభిస్తుంది.**

عن رَبِيعَةَ بْن كَعْبٍ الْأَسْلَمِيُّ رضى الله عَنْهُ قَالَ كُنْتُ أَبِيتُ مع رَسُول اللهِ ﷺ فَأَتَيْتُهُ بوضوئِه وَحَاجَتِهِ فَقَالَ لِيْ (( سَلْ)) فَقُلْتُ اَسْأَلُكَ مُرَافَقَتَكَ فِي الْجَنَّةِ قال (( أَوْ غَيْرَ ذَلِكَ )) قُلْتُ هُوَ ذَاكَ قَالَ ((فَأَعِنِّي عَلَى نَفْسِكَ بِكَثْرَةِ السُّجُودِ)) رَوَاهُ مُسْلِمٌ (2)

హజ్రత్ రబీయా బిన్ కాబ్ అస్లమీ (రజి) కథనం: నేను రాత్రిపూట దైవప్రవక్త (సల్లం) దగ్గర ఉండి ఆయనకు వుజూ చేసుకోవటానికి నీళ్ళు అందివ్వటం, ఇతర అవసరమైన వస్తువులు తెచ్చివ్వటం చేసేవాణ్ణి. ఒకరోజు ఆయన నాతో, “ఏమైనా కోరుకో!” అని అన్నారు. నేను, “స్వర్గంలో నాకు మీ తోడు కావాలి” అన్నాను. “ఇంకా ఏమైనా” అని అడిగారాయన. “అది చాలు” అన్నాను నేను. “మరయితే ఎక్కువగా సజ్దాలు చేసి నాకు సహాయపడు (అంటే ఎక్కువగా నఫిల్ నమాజులు చెయ్యి. దాంతో నేను నీకు సులభంగా సిఫారసు చేయగల్గుతాను)” అని అన్నారు. (ముస్లిం)[2]

**51వ అంశం : మదీనా నగరంలో బసచేసి అక్కడ ఎదురయ్యే పరీక్షలపై సహనం వహిస్తే దైవప్రవక్త (సల్లం) సిఫారసు లభించే అవకాశం ఉంది.**

عَنْ ابْنِ عُمَرَ رضى الله عَنْهُمَا قَالَ سَمِعْتُ رسول اللهِ ﷺ يَقُولُ (( مَنْ صَبَرَ عَلَى لَأْوَائِهَا كُنْتُ لَهُ شَفِيعًا أَوْ شَهِيدًا يَوْمَ الْقِيَامَةِ )) رَوَاهُ مُسْلِمٌ (1)

1) అల్ బానీగారి సహీహ్ జామె ఉస్ సగీర్-2633

2) సహీహ్ ముస్లిం మిష్కాతుల్ మసాబీహ్, నమాజ్ ప్రకరణం

https://teluguislam.net



దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) తెలియజేశారు: ఎవరయినా మదీనాలో బసచేసినప్పుడు కలిగే బాధల్ని ఓర్చుకుంటే, ప్రళయదినాన నేను అతని విశ్వాసాన్ని ధృవీకరిస్తాను లేదా అతని గురించి సిఫారసు చేస్తాను. (ముస్లిం)[1]

**52వ అంశం:** ఎక్కువగా ఖురాన్ పారాయణం చేసేవారి గురించి దివ్యఖురాన్ సిఫారసు చేస్తుంది.

عَنْ أَبِيْ أُمَامَةَ الْبَاهِلِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللهِ يَقُوْلُ اقْرَءُوا الْقُرْآنَ فَإِنَّهُ يَأْتِيْ يَوْمَ الْقِيمَةِ شَفِيْعًا لِاَصْحَابِهِ . رَوَاهُ مُسْلِمٌ (2)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఉమామా బాహిలీ(రజి) తెలియజేశారు: "ఖురాన్ పారాయణం చేయండి. ప్రళయదినాన అది తనను పారాయణం చేసేవారి కొరకు సిఫారసుదారుగా వస్తుంది. (ముస్లిం)[2]

**53 వ అంశం:** సూరె ముల్క్ తనను పఠించిన వారి గురించి సిఫారసు చేస్తుంది.

గమనిక: 44వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**54 వ అంశం:** సూరె బఖరా, సూరె ఆలిఇమ్రాన్‌లు తమను పఠించే వారి గురించి సిఫారసు చేస్తాయి.

గమనిక: 43వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**55 వ అంశం:** ఎవరయినా మూడుసార్లు దేవుణ్ణి స్వర్గం ప్రసాదించమని ప్రార్థిస్తే, అతని గురించి స్వర్గమే సిఫారసు చేస్తుంది.

**56 వ అంశం:** ఎవరయినా మూడుసార్లు నరకం బారి నుండి దేవుని శరణు వేడుకుంటే, అతని గురించి నరకం సిఫారసు చేస్తుంది.

గమనిక: 45,46 అంశాల క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

---

1) సహీహ్ ముస్లిం హజ్ ప్రకరణం
2) సహీహ్ ముస్లిం ఖురాన్ మహిమోన్నతల ప్రకరణం

https://teluguislam.net



# సిఫారసు పొందలేనివారు

**57వ అంశం :** బహుదైవత్వాన్ని నమ్ముతూ అదే స్థితిలో చనిపోయినవారు దైవప్రవక్త (సల్లం) సిఫారసు పొందజాలరు.

గమనిక: 12వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**58 వ అంశం :** దైవప్రవక్త సిఫారసును తిరస్కరించినవానికి ఆయన సిఫారసు లభించదు.

عَنْ اَنَسِ بْنِ مَالِكٍ رَضِىَ ا للهُ عَنْهُ قَالَ مَنْ كَذَّبَ بِالشَّفَاعَةِ فَلَيْسَ لَهُ نَصِيْبٌ فِيْهَا . رَوَاهُ سَعِيْدِ بْنِ مَنْصُوْرٍ

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజీ) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: "సిఫారసు తథ్యమన్న విషయాన్ని తిరస్కరించినవాడికి సిఫారసు భాగ్యం ఏ మాత్రం లభించదు". (సయీద్ బిన్ మన్సూర్)★

★ ఫత్‌హుల్ బారీ

https://teluguislam.net



# సిఫారసుకు అనుమతించబడేవారు

## 59 వ అంశం :

దైవప్రవక్తలు, దైవదూతలకు కాక సిఫారసు చేసే అనుమతి ఇంకా ఎవరికి లభిస్తుందన్న విషయం ఒక్క దేవునికి మాత్రమే తెలుసు.

## 60 వ అంశం :

తమంతట తాము ఎవరినయినా మహాత్ముడిగా లేక పుణ్యాత్ముడిగా ఖరారు చేసి దైవసన్నిధిలో ఆయన తమ గురించి సిఫారసు చేస్తాడని తలపోయటం ఒట్టి భ్రమ మాత్రమే.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( إِنَّ أَوَّلَ النَّاسِ يُقْضَى يَوْمَ الْقِيَامَةِ عَلَيْهِ رَجُلٌ اسْتُشْهِدَ فَأُتِيَ بِهِ فَعَرَّفَهُ نِعَمَهُ فَعَرَفَهَا قَالَ فَمَا عَمِلْتَ فِيهَا قَالَ قَاتَلْتُ فِيكَ حَتَّى اسْتُشْهِدْتُ قَالَ كَذَبْتَ وَلَكِنَّكَ قَاتَلْتَ لِأَنْ يُقَالَ جَرِيءٌ فَقَدْ قِيلَ ثُمَّ أُمِرَ بِهِ فَسُحِبَ عَلَى وَجْهِهِ حَتَّى أُلْقِيَ فِي النَّارِ وَرَجُلٌ تَعَلَّمَ الْعِلْمَ وَعَلَّمَهُ وَقَرَأَ الْقُرْآنَ فَأُتِيَ بِهِ فَعَرَّفَهُ نِعَمَهُ فَعَرَفَهَا قَالَ فَمَا عَمِلْتَ فِيهَا قَالَ تَعَلَّمْتُ الْعِلْمَ وَعَلَّمْتُهُ وَقَرَأْتُ فِيكَ الْقُرْآنَ قَالَ كَذَبْتَ وَلَكِنَّكَ تَعَلَّمْتَ الْعِلْمَ لِيُقَالَ إِنَّكَ عَالِمٌ وَقَرَأْتَ الْقُرْآنَ لِيُقَالَ هُوَ قَارِئٌ فَقَدْ قِيلَ ثُمَّ أُمِرَ بِهِ فَسُحِبَ عَلَى وَجْهِهِ حَتَّى أُلْقِيَ فِي النَّارِ وَرَجُلٌ وَسَّعَ اللهُ عَلَيْهِ وَأَعْطَاهُ مِنْ أَصْنَافِ الْمَالِ كُلِّهِ فَأُتِيَ بِهِ فَعَرَّفَهُ نِعَمَهُ فَعَرَفَهَا قَالَ فَمَا عَمِلْتَ فِيهَا قَالَ مَا تَرَكْتُ مِنْ سَبِيلٍ تُحِبُّ أَنْ يُنْفَقَ فِيهَا إِلَّا أَنْفَقْتُ فِيهَا لَكَ قَالَ كَذَبْتَ وَلَكِنَّكَ فَعَلْتَ لِيُقَالَ هُوَ جَوَادٌ فَقَدْ قِيلَ ثُمَّ أُمِرَ بِهِ فَسُحِبَ عَلَى وَجْهِهِ ثُمَّ أُلْقِيَ فِي النَّارِ . )) رَوَاهُ مُسْلِمٌ (1)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు:

ప్రళయదినాన అందరికంటే ముందు ఒక అమరవీరుణ్ణి దైవసన్నిధిలో హాజరు పరచటం జరుగుతుంది. దేవుడు అతనికి తాను ప్రసాదించిన వరాలను గుర్తు చేస్తాడు. ఆ అమరవీరుడు తనకు అనుగ్రహించబడిన వరాలన్నీ దేవుడు ప్రసాదించినవేనని ఒప్పుకుంటాడు. అప్పుడు దేవుడు అతన్ని అడుగుతాడు, ఆ వరాల హక్కును నెరవేర్చటానికి

https://teluguislam.net



నువ్వు ఏం చేశావని. దానికతను, "అల్లాహ్ ! నేను నీ మార్గంలో పోరాడుతూ చివరికి నా ప్రాణాలు సయితం అర్పించాను" అంటాడు. "లేదు, నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజల చేత 'వీరుడు' అనిపించుకోవాలన్న ఉద్దేశ్యంతోనే నువ్వు యుద్ధాలు చేశావు. లోకం నిన్ను అమర వీరునిగా గుర్తించింది. నువ్వు కోరుకున్నది నీకు ప్రపంచంలోనే దొరికి పోయింది" అంటాడు దేవుడు. ఆ తర్వాత అతన్ని బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయమని దైవదూతల్ని ఆజ్ఞాపించటం జరుగుతుంది.

ఆ తర్వాత మరో వ్యక్తిని దైవసన్నిధిలో హాజరుపరుస్తారు. అతను ప్రపంచంలో తాను స్వయంగా విద్య నేర్చుకోవటమేగాక ఇతరులకు కూడా బోధించి ఉంటాడు. ఖురాన్ చదివి ఉంటాడు. దేవుడు అతనికి తన వరాలను గుర్తు చేస్తాడు. ఆ వ్యక్తి తన దగ్గరున్న అనుగ్రహాలన్నీ దైవం ప్రసాదించినవేనని ఒప్పుకుంటాడు. అప్పుడు దేవుడు ఆ అనుగ్రహాలకు కృతజ్ఞతగా నువ్వు ఏం చేశావని అడుగుతాడు. "దేవా! నేను విద్య నేర్చుకున్నాను. ప్రజలకు బోధించాను. నీ కోసం ప్రజలకు ఖుర్ఆన్ చదివి వినిపించాను" అంటాడతను. ఆ మాట విని దేవుడు, "నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజల చేత పండితుడు అని అనిపించుకోవాలని మాత్రమే నువ్వు విద్య నేర్చుకున్నావు. ప్రజలచేత 'ఖారీ' (ఖురాన్‌ను మధురాతి మధురంగా పారాయణం చేసేవాడు) అని అనిపించుకోవాలన్న ఉద్దేశ్యంతో నువ్వు ఖురాన్ చదివి వినిపించేవాడివి. నువ్వు కోరుకున్నది ప్రపంచంలోనే జరిగిపోయింది" అని అంటాడు. ఆ తర్వాత అతన్ని కూడా బోర్లా ఈడ్చుకొని వెళ్ళి నరకంలో పడవేయమని దైవదూతల్ని ఆజ్ఞాపించటం జరుగుతుంది.

ఆ తర్వాత మూడో వ్యక్తిని హాజరుపరచటం జరుగుతుంది. దేవుడు అతనికి ప్రపంచంలో అన్ని రకాల సిరిసంపదల్ని ఒసగి ఉంటాడు. దేవుడు అతనికి తన అనుగ్రహాలను గుర్తు చేస్తాడు. ఆ వ్యక్తి ఆ అనుగ్రహాలన్నీ దైవం ప్రసాదించినవేనని ఒప్పుకుంటాడు. ఆ తర్వాత దేవుడు అడుగుతాడు, ఆ అనుగ్రహాల హక్కును నెరవేర్చటానికి నువ్వు ఏం చేశావని. దానికతను "దేవా! నువ్వు ఇష్టపడే ప్రతి చోటా నేను డబ్బు ఖర్చుపెట్టాను" అంటాడు. "లేదు, నువ్వు అబద్ధం చెబుతున్నావు. ప్రజలు నిన్ను దానశీలి అని పిలవాలని నువ్వు ధనం ఖర్చు పెట్టావు. నువ్వు కోరుకున్నట్లుగానే ప్రజలు నిన్ను దానశీలి అని పిలిచారు" అని చెబుతాడు దేవుడు. ఆ తర్వాత అతన్ని కూడా బోర్లా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళి నరకంలో పడవేయమని దైవదూతలకు ఆజ్ఞ అవుతుంది. (ముస్లిం)[1]

عن عمر بن الخطاب رضى الله عنه قال قيل يا رسول الله ﷺ إن فلانا قد استشهد قال (( كلا قد رأيته في النار بعباءة قد غلها.)) رواه الترمذى (2)

(صحيح)

1) సహీహ్ ముస్లిం పదవుల ప్రకరణం

https://teluguislam.net



హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) సన్నిధిలో "ఫలానా వ్యక్తి అమరగతినొందాడు (తత్ఫలితంగా అతను స్వర్గంలోకి ప్రవేశించాడు)" అనే విషయం ప్రస్తావనకు వచ్చింది.

అది విని దైవప్రవక్త (సల్లం) "అసంభవం. నేనతన్ని విజయప్రాప్తిలో నుండి ఓ దుప్పటిని దొంగిలించిన నేరానికి నరకంలో (శిక్ష అనుభవిస్తూ) ఉండగా చూశాను" అని అన్నారు. *(తిర్మిజీ-సహీహ్)*★

గమనిక: పుణ్యాత్ముల్ని, మహాత్ముల్ని దేవుని సన్నిధిలో సిఫారసు చేసేవారిగా, మధ్యవర్తులుగా తలపోసి వారికి నజరానాలు సమర్పించు కోవటం, మొక్కుబడులు చేసు కోవటం లాంటి చేష్టలకు పాల్పడితే దారుణమైన బహుదైవారాధనకు ఒడిగట్టినట్లవుతుంది. ఈ వైఖరి ఎంతో వినాశనకరమైనది. అదీగాక పైన పేర్కొనబడిన హదీసుల వెలుగు లోనయితే ఈ ధోరణి ఒట్టి అవివేకమే అవుతుంది. ఎందుకంటే నిజానికి ఎవడు పుణ్యాత్ముడు మరెవడు పాపాత్ముడు అన్న సంగతి దేవునికి తప్ప మరెవరికీ తెలియదు.

---

★ సహీహ్ సుననె తిర్మిజీ - *1574*వ హదీసు, అబ్వాబుస్సియర్

https://teluguislam.net



# స్వర్గానికి తీసుకుపోయేబదులు సిఫారసునే ఎంచుకున్నారు

**61వ అంశం:** దైవప్రవక్త (సల్లం)కు తను కోరుకుంటే తన అనుచర సమాజంలోని సగం మందిని ఎలాంటి విచారణ లేకుండానే స్వర్గానికి తీసుకెళ్ళవచ్చనీ లేదా యావత్తు సమాజం కోసం సిఫారసు చేసుకోవచ్చనే ఎంపిక అధికారాన్ని ఇచ్చినప్పుడు ఆయన (సల్లం) సిఫారసునే ఎంచుకున్నారు.

عَنْ عَوْفَ ابْنِ مَالِكِ الْاَشْجَعِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ ((أَ تَدْرُوْنَ مَا خَيَّرَنِيْ رَبِّيَ اللَّيْلَةَ ؟)) قُلْنَا اَللهُ وَ رَسُوْلُهُ اَعْلَمُ قَالَ ((فَإِنَّه خَيَّرَنِيْ بَيْنَ أَنْ يَدْخُلَ نِصْفُ أُمَّتِي الْجَنَّةَ، وَ بَيْنَ الشَّفَاعَةِ. فَاخْتَرْتُ الشَّفَاعَةَ)) قُلْنَا يَا رَسُوْلَ اللهِ ! اُدْعُ اللهَ اَنْ يَجْعَلَنَا مِنْ اَهْلِهَا . قَالَ (( هِيَ لِكُلِّ مُسْلِمٍ)) رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ అష్జయీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఓసారి మమ్మల్ని ఉద్దేశ్యించి, "గత రాత్రి నా ప్రభువు నాకు ఏం అధికారం ఇచ్చాడో తెలుసా?' ' అని అన్నారు. "దేవుడు, దైవప్రవక్తకే బాగా తెలుసు!" అని మేము విన్నవించుకున్నాం. "నా కిష్టమయితే నా అనుచర సమాజంలోని సగం మందిని (ఎలాంటి విచారణ లేకుండా) స్వర్గానికి పంపుతాడట. లేదా (యావత్తు సమాజం కోసం) నేను సిఫారసు చేసుకోవచ్చునట! నేను మాత్రం సిఫారసునే ఎంచుకున్నాను" అని చెప్పారాయన. అందుకు మేము, "దైవ ప్రవక్తా! మమ్మల్ని కూడా మీ సిఫారసు పొందేవారిలా చేయమని దేవుణ్ణి ప్రార్థించండి" అని కోరాం. అందుకాయన, "నా సిఫారసు (నా అనుచర సమాజంలోని) ప్రతి ఒక్క ముస్లింకూ లభిస్తుంది" అని అన్నారు. (ఇబ్నెమాజా-సహీహ్)★

عَنْ عَوْفِ بْنِ مَالِكٍ الْأَشْجَعِيِّ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( أَتَانِي آتٍ مِنْ عِنْدِ رَبِّي فَخَيَّرَنِي بَيْنَ أَنْ يُدْخِلَ نِصْفُ أُمَّتِي الْجَنَّةَ وَبَيْنَ الشَّفَاعَةِ فَاخْتَرْتُ الشَّفَاعَةَ وَهِيَ لِمَنْ مَاتَ لَا يُشْرِكُ بِاللَّهِ شَيْئًا. )) رَوَاهُ التِّرْمِذِيُّ ، (صحيح)

---

★ సహీహ్ సుననె ఇబ్నెమాజా-అల్‌బానీ-3485

https://teluguislam.net



హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నా ప్రభువు దగ్గర్నుండి వచ్చే అతను (అంటే జిబ్రయీల్) నా దగ్గరికి వచ్చి సగం సమాజాన్ని స్వర్గానికి తీసుకెళ్ళటమో లేక మొత్తం సమాజం కోసం సిఫారసు చేయటమో ఏది కావాలో కోరుకోమన్నారు. అప్పుడు నేను సిఫారసు చేయటాన్నే ఎంచుకున్నాను. (కనుక వినండి!) చనిపోయే వరకూ అల్లాహ్‌కు ఇతరుల్ని భాగస్వాములుగా నిలబెట్టకుండా ఉండే ప్రతి వ్యక్తికీ నా సిఫారసు లభిస్తుంది. *(తిర్మిజీ-సహీహ్)*★

★ సహీహ్ సునన్ తిర్మిజీ-అల్‌బానీ-రెండవ సంపుటి, *1986* వ హదీసు.

https://teluguislam.net



# మఖామె మహ్మూద్

**62 వ అంశం :** మఖామె మహ్మూద్ అనేది సిఫారసుకు సంబంధించిన అత్యున్నత స్థానం. ప్రళయదినాన ఆ స్థానం దైవప్రవక్త (సల్లం)కు లభిస్తుంది.

﴿ وَ مِنَ اللَّيْلِ فَتَهَجَّدْ بِهٖ نَافِلَةً لَّكَ عَسٰى اَنْ يَّبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُوْدًا ۝ ﴾ (79:17)

"(ఓ ప్రవక్తా!) రాత్రిపూట తహజ్జుద్ నమాజు చెయ్యి. ఇది నీకు అదనపు నమాజు. నీ ప్రభువు నిన్ను ప్రశంసనీయమైన ఉన్నత స్థానం (మఖామె మహ్మూద్) పై ప్రతిష్టింప జేయటం అసంభవం ఏమీ కాదు." *(బనీ ఇస్రాయిల్-79)*

عَنْ كَعْبِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ ((اِذَا كَانَ يَوْمَ الْقِيَامَةِ كُنْتُ اَنَا وَ اُمَّتِيْ عَلَى تَلٍّ فَيَكْسُوْنِيْ حُلَّةً خَضْرَاءَ ثُمَّ يَأْذَنُ لِيْ تَبَارَكَ وَ تَعَالَى اَنْ أَقُوْلَ مَا شَاءَ اللهُ اَقُوْلُ وَ ذٰلِكَ الْمَقَامُ الْمَحْمُوْدُ.)) رَوَاهُ الْحَاكِمُ (1) (صحيح)

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన నేనూ మరియు నా అనుచర సమాజం ఓ గుట్టపైన నిలబడి ఉంటాం. దేవుడు నాకు ఓ జత ఆకుపచ్చని దుస్తులు అనుగ్రహిస్తాడు. తర్వాత నాకు మాట్లాడేందుకు అనుమతిని ప్రసాదిస్తాడు. నేను దేవుడు తలచినది మాట్లాడతాను. 'మఖామె మహ్మూద్' అంటే అదే! *(హాకిమ్-సహీహ్)*[1]

**63 వ అంశం :** ప్రళయదినాన దేవుని ఔన్నత్యానికి, ఆయన ఆగ్రహానికి భయపడి దైవప్రవక్తలందరూ సిఫారసు చేయటానికి వెనుకాడినప్పుడు ముహమ్మద్ (సల్లం) తనకు లభించే "మఖామె మహ్మూద్" పదవి ఆధారంగా మహోన్నతమైన దైవసన్నిధిలో సిఫారసు చేయటానికి సాహసించగల్గుతారు.

గమనిక: 31వ అంశంలోని హదీసు చూడండి.

**64 వ అంశం :** 'మఖామె మహ్మూద్'పై గతించిన, భవిష్యత్ తరాల మానవు లందరూ ఈర్ష్య చెందుతారు.

قَالَ حُذَيْفَةُ رَضِيَ اللهُ عَنْهُ فَذٰلِكَ الْمَقَامُ الْمَحْمُوْدُ الَّذِیْ يَغْبِطُهُ الْاَوَّلُوْنَ وَالْاٰخِرُوْنَ . رَوَاهُ الْبَزَّارُ (1) (صحيح)

హజ్రత్ హుజైఫా (రజి) ఉవాచ:- మఖామె మహ్మూద్పై గతించిన, భవిష్యత్ తరాల మానవులందరూ అసూయ చెందుతారు. *(బజ్జార్-సహీహ్)*[2]

---

*1) అల్ బానీగారి కితాబుస్సున్నహ్ గ్రంథం 785 వ హదీసు. 2) అల్‌బానీ గారి కితాబుస్సున్నహ్ గ్రంథం 789వ హదీసు.*

https://teluguislam.net



# సిఫారసు రకాలు

**65 వ అంశం :** సిఫారసును ఈ క్రింది రకాలుగా వర్గీకరించవచ్చు.

1) షిఫాఅతె కుబ్రా (మహోన్నత సిఫారసు)

2) స్వర్గప్రవేశం కొరకు చేయబడే సిఫారసు

3) ఆరాఫ్ జనుల కొరకు చేయబడే సిఫారసు

4) ఘోర పాపాత్ముల కొరకు చేయబడే సిఫారసు

5) స్వర్గంలో పదోన్నతి కొరకు చేయబడే సిఫారసు

6) నరకంలో శిక్షను తగ్గించటం కొరకు చేయబడే సిఫారసు

గమనిక: రాబోయే అధ్యాయాల్లో వీటన్నిటి గురించి సవివరంగా చర్చించటం జరిగింది.

# 1. షిఫాఅతె కుబ్రా

**66 వ అంశం :** షిఫాఅతె కుబ్రా కేవలం ప్రవక్తల నాయకులయిన ముహమ్మద్ (సల్లం)కే ప్రత్యేకం.

عن جَابِرِ بْنُ عَبْدِ ا للهِ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ أُعْطِيْتُ خَمْسًا لَمْ يُعْطَهُنَّ أَحَدٌ قَبْلِي نُصِرْتُ بِالرُّعْبِ مَسِيرَةَ شَهْرٍ وَجُعِلَتْ لِي الْأَرْضُ مَسْجِدًا وَطَهُورًا فَأَيُّمَا رَجُلٍ مِنْ أُمَّتِي أَدْرَكَتْهُ الصَّلَاةُ فَلْيُصَلِّ وَأُحِلَّتْ لِي الْمَغَانِمُ وَلَمْ تَحِلَّ لِأَحَدٍ قَبْلِي وَأُعْطِيتُ الشَّفَاعَةَ وَكَانَ النَّبِيُّ يُبْعَثُ إِلَى قَوْمِهِ خَاصَّةً وَبُعِثْتُ إِلَى النَّاسِ عَامَّةً .)) رَوَاهُ الْبُخَارِيُّ (1)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నాకు పూర్వం ఏ ప్రవక్తకూ అనుగ్రహించబడని ఐదు వరాలు నాకు అనుగ్రహించబడ్డాయి.

1) శత్రువు కొన్ని నెలల ప్రయాణమంత దూరంలో ఉండగానే అతనిలో నన్ను గురించి భయాన్ని పుట్టించి నాకు సహాయం చేయటం జరిగింది.

2) నా కోసం మొత్తం భూమిని మస్జిద్‌గా చేయటం జరిగింది. దాని మట్టిని పరిశుభ్రం చేసేదిగా లెక్కించటం జరిగింది. కనుక నా అనుచర సమాజంలోని వారు ఎక్కడ నమాజ్ వేళ అయితే అక్కడే నమాజ్ చేసుకోవచ్చు.

https://teluguislam.net



3) యుద్ధప్రాప్తి నా కొరకు హలాల్ చేయబడింది. నాకు పూర్వం ఏ ప్రవక్తకూ అది సమ్మతించబడలేదు.

4) నాకు సిఫారసు చేయటానికి అనుమతిని ప్రసాదించటం జరిగింది.

5) (నాకు పూర్వం) ప్రతి ప్రవక్త ప్రత్యేకంగా తన జాతి వైపుకే పంపబడేవాడు. కాని నేను ప్రపంచ మానవులందరి కోసం పంపబడ్డాను. (బుఖారీ)★

**67వ అంశం:** ప్రళయదినాన హష్ర్ మైదానంలో మానవులు ఆకలికి, దాహానికి గురై, చెమటలో మునిగిపోతూ చాలాకాలం వరకు నిలబడి చివరికి విసిగి వేసారి త్వరగా తమ ఆచరణల లెక్క తెమిలి పోయేందుకు దైవసన్నిధిలో సిఫారసు చేయమని ముందుగా ఆదం (అలైహిస్సలాం) దగ్గరకు, ఆ తర్వాత నూహ్ (అలైహి) దగ్గరకు, ఆ తర్వాత ఇబ్రాహీమ్, మూసా (అలైహి)ల దగ్గరకు వెళతారు. కాని వాళ్ళందరూ సిఫారసు చేయటానికి వెనుకాడతారు. చివరికి మానవులంతా దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్తారు. అప్పుడాయన వారి కోసం దైవసన్నిధిలో సిఫారసు చేస్తారు. దీన్నే "షిఫాఅతె కుబ్రా" లేదా "షిఫాఅతె ఉజ్మా" అని అంటారు.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( يَجْمَعُ اللهُ النَّاسَ يَوْمَ الْقِيَامَةِ فَيَقُولُونَ لَوْ اسْتَشْفَعْنَا عَلَى رَبِّنَا حَتَّى يُرِيحَنَا مِنْ مَكَانِنَا فَيَأْتُونَ آدَمَ عَلَيْهِ السَّلَامِ فَيَقُولُونَ أَنْتَ الَّذِي خَلَقَكَ اللهُ بِيَدِهِ وَنَفَخَ فِيكَ مِنْ رُوحِهِ وَأَمَرَ الْمَلَائِكَةَ فَسَجَدُوا لَكَ فَاشْفَعْ لَنَا عِنْدَ رَبِّنَا فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ وَيَذْكُرُ خَطِيئَتَهُ وَيَقُولُ ائْتُوا نُوحًا عَلَيْهِ السَّلَامِ أَوَّلَ رَسُولٍ بَعَثَهُ اللهُ فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ وَيَذْكُرُ خَطِيئَتَهُ ائْتُوا إِبْرَاهِيمَ عَلَيْهِ السَّلَامِ الَّذِي اتَّخَذَهُ اللهُ خَلِيلًا فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ وَيَذْكُرُ خَطِيئَتَهُ ائْتُوا مُوسَى الَّذِي كَلَّمَهُ اللهُ فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ فَيَذْكُرُ خَطِيئَتَهُ ائْتُوا عِيسَى فَيَأْتُونَهُ فَيَقُولُ لَسْتُ هُنَاكُمْ ائْتُوا مُحَمَّدًا ﷺ فَقَدْ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ وَمَا تَأَخَّرَ فَيَأْتُونِي فَأَسْتَأْذِنُ عَلَى رَبِّي فَإِذَا رَأَيْتُهُ وَقَعْتُ سَاجِدًا فَيَدَعُنِي مَا شَاءَ اللهُ ثُمَّ يُقَالُ لِي ارْفَعْ رَأْسَكَ سَلْ تُعْطَهْ وَقُلْ يُسْمَعْ وَاشْفَعْ تُشَفَّعْ فَأَرْفَعُ رَأْسِي فَأَحْمَدُ رَبِّي بِتَحْمِيدٍ يُعَلِّمُنِي ثُمَّ أَشْفَعُ)) مُتَّفَقٌ عَلَيْهِ

---

★ సహీహ్ బుఖారీ కితాబుత్తయమ్ముమ్

https://teluguislam.net



హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన మానవులు (హష్ర్ మైదానంలో సమీకరించబడతారు. (అక్కడి పరిస్థితిని భరించలేక) "ఇక్కడి నుంచి మమ్మల్ని విముక్తి కలిగించటానికి ఎవరయినా దేవుని సన్నిధిలో సిఫారసు చేస్తే బాగుండు" అని అనుకొని అందరూ కలసి ఆదం (అలైహి) దగ్గరికి వెళ్తారు.

ఆయనకు (తమ పరిస్థితిని వివరించి) "దేవుడు మిమ్మల్ని తన చేతులతో సృష్టించాడు. మీలో తన ఆత్మను ఊదాడు. దైవదూతల్ని ఆజ్ఞాపించగానే వారు మీకు సాష్టాంగ ప్రణామం చేశారు. అందుకని (త్వరగా మా ఆచరణల లెక్క తెమలి మాకు ఇక్కడి దుర్భర పరిస్థితి నుండి ముక్తి లభించేందుకు వీలుగా) మీరు దేవుని దగ్గర మా కోసం సిఫారసు చేయండి" అని అంటారు. దానికి హజ్రత్ ఆదం (అలైహి) తాను చేసిన ఒక తప్పును ప్రస్తావిస్తూ, "నేను మీ కోసం సిఫారసు చేసేటంతటి వాడ్ని కాను. మీరు నూహ్ (అలైహి) దగ్గరకు వెళ్ళండి. ఎందుకంటే దేవుడు ప్రభవింపజేసిన సందేశహరులలో ఆయన మొట్టమొదటి వారు" అని అంటారు.

అప్పుడు ప్రజలు అక్కణ్ణుంచి నూహ్ (అలైహి) దగ్గరకు వెళ్తారు. అయితే ఆయన కూడా తాను చేసిన తప్పును ప్రస్తావిస్తూ, "నేనంతటివాణ్ణి కాను. మీరు ఇబ్రాహీమ్ దగ్గరకు వెళ్ళండి. ఆయన్ని దేవుడు తన మిత్రుడిగా చేసుకున్నాడు" అని అంటారు.

ప్రజలు ఉసూరుమంటూ అక్కణ్ణుంచి ఇబ్రాహీమ్ (అలైహి) దగ్గరకు వెళ్తారు. కాని ఆయన కూడా తను చేసిన తప్పును ప్రస్తావిస్తూ, "నేనందుకు తగినవాణ్ని కాను. మీరు మూసా (అలైహి) దగ్గరకు వెళ్ళండి. దేవుడు (ప్రపంచంలో) ఆయనతో ప్రత్యక్ష సంభాషణ జరిపాడు" అని అంటారు.

ప్రజలు అక్కణ్ణుంచి మూసా (అలైహి) దగ్గరకు వెళ్తారు. అయితే ఆయన కూడా, "నేను మిమ్మల్ని గురించి సిఫారసు చేసేటంతటి వాడ్నికాను. మీరు ఈసా (అలైహి) దగ్గరకు వెళితే ప్రయోజనం ఉంటుంది" అని అంటారు.

ప్రజలు అక్కణ్ణుంచి ఈసా (అలైహి) దగ్గరకు వెళ్తారు. ఆయన కూడా "ఈ రోజు నేను మీ గురించి సిఫారసు చేసేటంతటి వాడ్ని కాను. మీరు ముహమ్మద్ (సల్లం) దగ్గరికి వెళ్ళండి. ఆయన వల్ల జరిగిన భూత భవిష్యత్ కాలాల పొరపాట్లన్నిటినీ క్షమించటం జరిగింది" అని అంటారు.

ఆ తర్వాత ప్రజలు నా దగ్గరకు వస్తారు. నేను దైవ సన్నిధిలో హాజరు కావడానికి అనుమతి కోరుతాను. ఆయన దర్శన భాగ్యం కలగగానే సాష్టాంగపడిపోతాను. దేవుడు తాను తలచినంత కాలం నన్ను అదే స్థితిలో ఉంచుతాడు. ఆ తర్వాత "ముహమ్మద్! తల పైకెత్తు. నీవు కోరదలచుకున్నదేమిటో కోరుకో, నీకు ఇవ్వటం జరుగుతుంది. నువ్వేదయినా చెప్పదలచుకుంటే చెప్పు. దాన్ని అంగీకరించటం జరుగుతుంది. నువ్వేదయినా సిఫారసు చేయదలిస్తే చెయ్యి. దాన్ని కూడా ఆమోదించటం జరుగుతుంది" అని అంటాడు.

అప్పుడు నేను తల పైకెత్తి, దేవుడు (ఆ సమయంలో) నాకు నేర్పిన విధంగా నేను

https://teluguislam.net



నా ప్రభువు ఔన్నత్యాన్ని స్తుతిస్తాను. ఆ తర్వాత మానవుల కోసం సిఫారసు చేస్తాను. (నా సిఫారసు అంగీకరించబడుతుంది). (బుఖారీ -ముస్లిం)[1]

عَنْ اُبَیِّ ابْنِ كَعْبٍ رَضِیَ اللّٰہُ عَنْہُ أَنَّ رَسُوْلَ اللّٰہِ ﷺ قَالَ(( إِذَا كَانَ یَوْمَ الْقِیَامَۃِ كُنْتُ إِمَامَ النَّبِیِّیْنَ وَ خَطِیْبَھُمْ وَ صَاحِبَ شَفَاعَتِھِمْ غَیْرَ فَخْرٍ.)) رَوَاہُ التِّرْمِذِیُّ (1) (حسن)

హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయ దినాన నేను దైవ ప్రవక్తలందరికీ నాయకునిగా, ప్రతినిధిగా, వారి కొరకు సిఫారసు చేసేవానిగా వ్యవహరిస్తాను. ఇవి డాంబికాలు కావు సుమా!" తిర్మిజీ-హసన్)[2]

గమనిక: దైవప్రవక్త (సల్లం) గారి "షిఫాఅతె కుబ్రా" వల్ల ఇతర దైవప్రవక్తలు సమేతంగా మానవులందరూ ప్రయోజనం పొందుతారు. అందుకనే ఆయన తాను ఆ రోజు దైవ ప్రవక్తలకు కూడా సిఫారసుదారుగా వ్యవహరిస్తానని చెప్పారు.

## 2. స్వర్గప్రవేశం కొరకు చేయబడే సిఫారసు

**68 వ అంశం :** దైవప్రవక్త (సల్లం) అందరికంటే ముందు తన అనుచర సమాజం కోసం సిఫారసు చేస్తారు. దాంతో ఆయన అనుచర సమాజంలోని మొట్టమొదటి అదృష్టవంతమైన సమూహాన్ని ఎలాంటి విచారణ లేకుండా కుడిద్వారం గుండా స్వర్గంలో ప్రవేశించటానికి అనుమతించబడుతుంది.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰہُ عَنْهُ فِيْ حَدِيْثِ الشَّفَاعَةِ قَالَ قَالَ رَسُوْلُ اللّٰہِ ﷺ ......... (( فَأَنْطَلِقُ فَآتِي تَحْتَ الْعَرْشِ فَأَقَعُ سَاجِدًا لِرَبِّي عَزَّوَجَلَّ ثُمَّ يَفْتَحُ اللّٰہُ عَلَيَّ وَيُلْهِمُنِي مِنْ مَحَامِدِهِ وَحُسْنِ الثَّنَاءِ عَلَيْهِ شَيْئًا لَمْ يَفْتَحْهُ لِأَحَدٍ قَبْلِي ثُمَّ يُقَالُ يَا مُحَمَّدُ ﷺ ارْفَعْ رَأْسَكَ سَلْ تُعْطَهْ اشْفَعْ تُشَفَّعْ فَأَرْفَعُ رَأْسِي فَأَقُولُ يَا رَبِّ أُمَّتِي أُمَّتِي فَيُقَالُ يَا مُحَمَّدُ ﷺ أَدْخِلِ الْجَنَّةَ مِنْ أُمَّتِكَ مَنْ لَا حِسَابَ عَلَيْهِ مِنَ الْبَابِ الْأَيْمَنِ مِنْ أَبْوَابِ الْجَنَّةِ وَهُمْ شُرَكَاءُ النَّاسِ فِيمَا سِوَى ذٰلِكَ مِنَ الْأَبْوَابِ .)) مُتَّفَقٌ عَلَيْهِ (1)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) సిఫారసుకు సంబంధించిన సుదీర్ఘ హదీసులో ఈ విధంగా ప్రవచించారు:

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 118వ హదీసు*

*2) సహీహ్ సుననె తిర్మిజీ 3613వ హదీసు, బాబు మా జాఅ ఫీ ఫజ్లిన్నబీ (3/2859)*

https://teluguislam.net



"…. నేను బయలుదేరి దైవపీఠం దగ్గరికి చేరుకుంటాను. అక్కడ నా ప్రభువు సన్నిధిలో సాష్టాంగపడతాను. అప్పుడు తనను స్తుతించటం కోసం దేవుడు కొన్ని విశేష వచనాలు నా మనసులో నాటుతాడు. అలాంటి స్తోత్ర వచనాలు ఇదివరకెప్పుడూ ఎవరికీ నేర్పి ఉండడు. ఆ తర్వాత ఆయన నన్ను సంబోధిస్తూ, "ముహమ్మద్! తలపైకెత్తు. నువ్వు అడగదలచుకున్న దేమిటో అడుగు, నీ కోరిక తీర్చబడుతుంది. ఏదయినా సిఫారసు చెయ్యాలనుకుంటే చెయ్యి. దాన్ని ఆమోదించటం జరుగుతుంది" అని అంటాడు.

నేను తలపైకెత్తి, "ప్రభూ! నా అనుచర సమాజం, నా అనుచర సమాజం (పాపాల్ని మన్నించు)" అని అంటాను. దానికి దేవుడు నా ప్రార్థనను మన్నించి, "సరే. ముహమ్మద్ వెళ్ళు. వెళ్ళి నీ అనుచర సమాజంలోని న్యాయవిచారణ పరిధి నుండి మినహాయించబడిన వారందరిని తీసుకొని కుడివైపు ద్వారం గుండా స్వర్గం లోపలికి పంపించుకో. వారు ఇతర ద్వారాల గుండా కూడా రాకపోకలు నిరభ్యంతరంగా సాగించుకోవచ్చు". *(బుఖారీ-ముస్లిం)*[1]

గమనిక: గమనార్హమైన విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) అందరికంటే ముందు తన అనుచర సమాజం కోసం సిఫారసు చేస్తారు. ముహమ్మదీయ అనుచర సమాజం వారితోనే ఆచరణల విచారణ మొదలవు తుంది. ఇతర సమాజాల విచారణ ఆ తర్వాతే జరుగుతుంది. నరక వంతెన (పుల్ సిరాత్)ను అందరికంటే ముందు ఆయన సమాజం వారే దాటుతారు. అలాగే స్వర్గంలోకి కూడా అందరికంటే ముందు ఆయన అనుచర సమాజం వారే ప్రవేశిస్తారు.

**69వ అంశం:** స్వర్గ ద్వారం దైవప్రవక్త (సల్లం) సిఫారసుతోనే తెరువ బడుతుంది.

عَنْ اَنسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ (( اَنَا اَوَّلُ النَّاسِ يَشْفَعُ فِى الْجَنَّةِ وَ اَنَا اَكْثَرُ الْاَنْبِيَاءِ تَبَعًا. )) رَوَاهُ مُسْلِمٌ (1)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్వర్గద్వారం (తెరువబడటానికి) అందరికంటే ముందు నేను సిఫారసు చేస్తాను. (ప్రళయదినాన) ఇతర దైవప్రవక్తలందరి అనుచర సమాజాలకన్నా నా అనుచర సమాజం వారే అత్యధిక సంఖ్యలో ఉంటారు. *(ముస్లిం)*[2]

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( آتِي بَابَ الْجَنَّةِ يَوْمَ الْقِيَامَةِ فَأَسْتَفْتِحُ فَيَقُولُ الْخَازِنُ مَنْ أَنْتَ فَأَقُولُ مُحَمَّدٌ فَيَقُولُ بِكَ أُمِرْتُ لَا أَفْتَحُ لِأَحَدٍ قَبْلَكَ . )) رَوَاهُ مُسْلِمٌ (2)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన నేను అందరికన్నా ముందు స్వర్గ ద్వారం దగ్గరికి వచ్చి

1) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 120వ హదీసు.
2) సహీహ్ ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబు ఇస్‌బాతిష్షిఫాఅ

https://teluguislam.net



దాన్ని తెరిపిస్తాను. (నేను ద్వారం తట్టినప్పుడు) దాని పాలకుడు "ఎవరూ"? అని అడుగుతాడు. నేను, "ముహమ్మద్‌ని" అని అంటాను. అప్పుడతను ద్వారం తెరిచి, "మీ కంటే ముందు ఎవరి కోసమూ ద్వారం తెరువవద్దని నాకు ఆజ్ఞ అయింది" అని చెబుతాడు. *(ముస్లిం)*[1]

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ ((أَنَا أَكْثَرُ الْأَنْبِيَاءِ تَبَعًا يَوْمَ الْقِيَامَةِ وَأَنَا أَوَّلُ مَنْ يَقْرَعُ بَابَ الْجَنَّةِ)) رَوَاهُ مُسْلِمٌ (3)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఈ విధంగా ప్రవచించారు. ప్రళయదినాన నా అనుచర సమాజం అత్యధిక సంఖ్యలో ఉంటారు. అందరి కంటే ముందు నేనే స్వర్గద్వారం తడతాను. *(ముస్లిం)*[2]

## 3. ఆరాఫ్ జనుల కోసం చేయబడే సిఫారసు

**70వ అంశం:** సత్కార్యాలూ, దుష్కార్యాలు సరిసమానంగా ఉన్నవారు కూడా దైవప్రవక్త (సల్లం) సిఫారసు మూలంగా స్వర్గానికి వెళతారు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ السَّابِقُ يَدْخُلُ الْجَنَّةَ بِغَيْرِ حِسَابٍ وَالْمُقْتَصِدُ بِرَحْمَةِ اللهِ وَ الظَّالِمُ لِنَفْسِهِ وَ أَصْحَابُ الْأَعْرَافِ يَدْخُلُونَهَا بِشَفَاعَةِ النَّبِيِّ ﷺ . رَوَاهُ الطَّبَرَانِيُّ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఇలా తెలియజేస్తున్నారు : సత్కార్యాల విషయంలో త్వరపడేవారు ఎలాంటి విచారణ లేకుండా స్వర్గంలోకి ప్రవేశిస్తారు. సత్కార్యాలు, దుష్కార్యాలు రెండూ చేసినవారూ, పాపాత్ములూ దైవకారుణ్యంతో స్వర్గానికి వెళతారు. ఇకపోతే ఆరాఫ్ మనుషులు మాత్రం దైవప్రవక్త (సల్లం) సిఫారసు మూలంగా స్వర్గానికి వెళతారు. *(తబ్రానీ)*[3]

---

*1) సహీహ్ ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబు ఇస్‌బాతిష్షిఫాఅ*

*2) సహీహ్ ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబు ఇస్‌బాతిష్షిఫాఅ*

*3) ఫత్‌హుల్ బారీ, కితాబుర్రిఖాబ్ (11,425)*

https://teluguislam.net



# 4. ఘోరపాపాత్ముల కొరకు చేయబడే సిఫారసు

**71 వ అంశం:** ఘోర పాపాలకు ఒడిగట్టిన ముస్లింలు నరకానికి వెళ్ళిన తర్వాత దైవప్రవక్త (సల్లం) వారి కోసం సిఫారసు చేస్తారు. ఫలితంగా వారు నరకం నుండి స్వర్గానికి గొనిపోబడతారు.

عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ (( إِنَّ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ لِأَهْلِ الْكَبَائِرِ مِنْ أُمَّتِي .)) رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు: ప్రళయదినాన నేను నా అనుచర సమాజంలో ఘోరపాపాలకు ఒడిగట్టిన వారి కొరకు సిఫారసు చేస్తాను. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ (( يَخْرُجُ قَوْمٌ مِنَ النَّارِ بِشَفَاعَةِ مُحَمَّدٍ ﷺ فَيَدْخُلُونَ الْجَنَّةَ وَيُسَمَّوْنَ الْجَهَنَّمِيِّينَ .)) رَوَاهُ الْبُخَارِيُّ (صحيح)

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కొంతమంది ముహమ్మద్ (సల్లం) సిఫారసు మూలంగా నరకాగ్ని నుండి వెలికితీయబడి స్వర్గంలోకి పంపబడతారు. ప్రజలు వారిని నరకవాసులన్న పేరుతోనే పిలుస్తారు. (బుఖారీ)[2]

గమనిక: వారిని దెప్పిపొడిచే ఉద్దేశ్యంతో వారిని నరకవాసులు అని పిలవటం జరగదు. పైగా వారికి దైవోపకారాన్ని గుర్తు చేసే ఉద్దేశ్యంతో అలా పిలవటం జరుగుతుంది. దాని మూలంగా వారు మరింత ఎక్కువగా దైవానికి కృతజ్ఞులవుతారని ఆశించబడుతుంది.

**72 వ అంశం :** దైవప్రవక్త (సల్లం) సిఫారసు మూలంగా ఘోరపాపాలకు ఒడిగట్టిన వారిలో ముందుగా తమ హృదయాల్లో బార్లీ గింజంత విశ్వాసమున్న వారు నరకం నుండి వెలికి తీయబడి స్వర్గానికి పంపబడతారు.

**73వ అంశం :** తొలిదశ సిఫారసు మూలంగా ముహమ్మదీయ అనుచర సమాజానికి సంబంధించిన ఘోరపాపాత్ముల్లో తమ హృదయాల్లో చీమ లేక ఆవగింజంత విశ్వాసమున్నవారు సయితం నరకం నుండి వెలికితీయబడి స్వర్గానికి పంపబడతారు.

---

1) సహీహ్ సుననె ఇబ్నెమాజా 2/3479వ హదీసు
2) సహీహ్ బుఖారీ కితాబుజ్జిక్రి వద్దుఆ

https://teluguislam.net



**74 వ అంశం:** ఆ తర్వాత ఆయన సిఫారసు మూలంగా ఆయన అనుచర సమాజంలోని ఘోరపాపాత్ముల్లో తమ హృదయాల్లో చీమ లేక ఆవగింజ కన్నా తక్కువ విశ్వాసమున్నవారు కూడా నరకం నుండి వెలికితీయబడి స్వర్గానికి పంపబడతారు.

**75 వ అంశం:** నరకం నుండి పాపాత్ముల్ని వెలికితీయటమనేది వారి విశ్వాసం, నమ్మకాల మీదనే ఆధారపడి ఉంటుంది.

عن أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ فِيْ حَدِيْثِ الشَّفَاعَةِ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ فَأَسْتَأْذِنُ عَلَى رَبِّي فَيُؤْذَنُ لِيْ وَ يُلْهِمُنِيْ مُحَامِدَ أَحْمَدُهُ بِهَا لاَ تَحْضُرُنِيْ الآن ، فَأَحْمَدُهُ بِتِلْكَ الْمَحَامِدِ وَ أَخِرُّ لَهُ سَاجِدًا فَيُقَالُ : يَا مُحَمَّدُ ﷺ ! ارْفَعْ رَأْسَكَ وَقُلْ يُسْمَعْ لَكَ ،و سَلْ تُعْطَهْ ، وَاشْفَعْ تُشَفَّعْ ، فَأَقُولُ يَا رَبِّ أُمَّتِيْ أُمَّتِي !فَيُقَالُ : انْطَلِقْ فَاخرِجْ مَنْ كَانَ فِي قَلْبِهِ مِثْقَالُ شَعِيرَةٍ مِنْ إِيْمَان ، فَأَنْطَلِقُ فَأَفْعَلُ ثُمَّ أَعُوْدُ فَأَحْمَدُهُ بِتِلْكَ الْمَحَامِدِ ، ثُمَّ أَخِرُّ لَهُ سَاجِدًا ، فَيُقَالُ : يَا مُحَمَّدُ ارْفَعْ رَأْسَكَ ، وَقُلْ يُسْمَعْ لَكَ وَسَلْ تُعْطَهْ ، وَاشْفَعْ تُشَفَّعْ فَأَقُولُ يَا رَبِّ أُمَّتِي أُمَّتِي فَيُقَالُ انطَلِقْ فَاخْرِجْ مِنْهَا مَنْ كَانَ فِي قَلْبِهِ مِثْقَالُ ذَرَّةٍ اَوْ خَرْدَلَةٍ مِنْ إِيْمَانٍ ، فَأَنْطَلِقْ فَأَفْعَلُ ،ثُمَّ اَعُوْدُ فَأَحْمَدُهُ بِتِلْكَ الْمَحَامِدِ ثُمَّ أَخِرُّ لَهُ سَاجِدًا فَيُقَالُ لِي يَا مُحَمَّدُ ارْفَعْ رَأْسَكَ وَقُلْ يُسْمَعْ لَكَ وَسَلْ تُعْطَهْ وَاشْفَعْ تُشَفَّعْ فَأَقُولُ يَا رَبِّ أُمَّتِي أُمَّتِي فَيُقَالُ : اِنْطَلِقْ فَاخْرِجْ مَنْ كَانَ فِي قَلْبِهِ أَدْنَى أَدْنَى أَدْنَى مِثْقَالِ حَبَّةِ خَرْدَلٍ مِنْ إِيْمَانٍ فَأَخْرِجْهُ مِنْ النَّارِ.)) مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) సిఫారసుకు సంబంధించిన హదీసులో ఈ విధంగా ప్రవచించారు: "నేను నా ప్రభువు కొలువులో ప్రవేశించటానికి అనుమతి కోరుతాను. ఎట్టకేలకు నాకు అనుమతి లభిస్తుంది. ఆ సమయంలో దేవుణ్ణి స్తుతించటం కోసం కొన్ని స్తోత్ర వచనాలు కూడా నా హృదయంలో నాటబడతాయి. ఇప్పుడవి నాకు జ్ఞాపకం లేవు. ఆ వచనాలతో నేను దేవుని ఔన్నత్యాన్ని, ఆయన పవిత్రతను కొనియాడుతూ ఆయన సన్నిధిలో సాష్టాంగపడతాను.

ఆ తర్వాత దేవుడు నన్ను సంబోధిస్తూ "ముహమ్మద్! తల పైకెత్తు. నువ్వు చెప్పదలచుకున్నదేమిటో చెప్పు. దాన్ని అంగీకరించటం జరుగుతుంది. నువ్వు అడగదలచు కున్నదేమిటో అడుగు. నీకు ప్రసాదించటం జరుగుతుంది. ఏదైనా సిఫారసు చెయ్యదలచు

https://teluguislam.net



కుంటే చెయ్యి. నీ సిఫారసు అంగీకరించబడుతుంది" అని అంటాడు.

అప్పుడు నేను "ప్రభూ! నా అనుచర సమాజాన్ని క్షమించు. నా అనుచర సమాజాన్ని కనికరించు" అని అంటాను.

"సరే వెళ్ళు. వెళ్ళి మనసులో బార్లీ గింజంత విశ్వాసం ఉన్న వారిని సయితం నరకం నుండి బయటికి తీసుకో" అని అంటాడు దేవుడు. నేను అలాంటి వారినందర్నీ బయటికి తీసుకొస్తాను. మళ్లీ దేవుని దగ్గరికి తిరిగి వచ్చి, నాకు నేర్పిన వచనాలతో స్తోత్రం చేస్తూ ఆయన సన్నిధిలో సాష్టాంగపడతాను.

"ముహమ్మద్! తలపైకెత్తు. చెప్పు, నీ మొర ఆలకించటం జరుగుతుంది. అడుగు, నీ కోరిక తీర్చబడుతుంది. సిఫారసు చెయ్యి, నీ సిఫారసు ఆమోదించ బడుతుంది" అని నాతో అనబడుతుంది. నేనప్పుడు, "ప్రభూ, నా అనుచర సమాజం..... నా అనుచర సమాజాన్ని కనికరించు" అని అంటాను.

"సరే వెళ్ళు, వెళ్ళి మనసులో ఇసుమంత లేదా ఆవగింజంత విశ్వాసమున్న వారిని సయితం నరకం నుండి బయటికి తీసుకో" అని అంటాడు దేవుడు. నేను వెళ్ళి అలాంటి వారినందర్నీ బయటికి తీసుకొస్తాను. ఆ తర్వాత (మూడవసారి) తిరిగొచ్చి, నాకు నేర్పబడిన వచనాలతో స్తోత్రం చేస్తూ దేవుని సన్నిధిలో మళ్ళీ సాష్టాంగపడతాను.

దేవుడు తిరిగి "ముహమ్మద్! తలపైకెత్తు. చెప్పు, నీ మొర ఆలకిస్తాను. అడుగు, నీ కోరిక తీరుస్తాను. సిఫారసు చెయ్యి. నీ సిఫారసు ఆమోదిస్తాను" అని అంటాడు. నేను "ప్రభూ! నా అనుచర సమాజాన్ని మన్నించు. నా అనుచర సమాజాన్ని నరకం నుండి కాపాడు" అని విన్నవించుకుంటాను.

"సరే, వెళ్ళు. వెళ్ళి మనసులో ఆవగింజకన్నా అతి తక్కువ పరిమాణంలో విశ్వాసమున్న వారిని సయితం నరకం నుండి బయటికి తీసుకో" అని అనడం జరుగుతుంది.

(బుఖారీ-ముస్లిం)★

**76 వ అంశం : దేవుని అనుమతితో దైవదూతలు కూడా ఘోరపాపాత్ముల కొరకు సిఫారసు చేస్తారు.**

82వ అంశం క్రింది హదీసు చూడండి.

**77 వ అంశం : దేవుని అనుమతితో అమరవీరులు కూడా ఘోరపాపాత్ముల కొరకు సిఫారసు చేస్తారు.**

39వ అంశం క్రింది హదీసు చూడండి.

**78 వ అంశం : వలీలు, పుణ్యాత్ములు ఇంకా ఇతర విశ్వాసులు కూడా దేవుని అనుమతితో తమకు తెలిసిన ఘోరపాపాత్ముల కొరకు సిఫారసు చేస్తారు.**

82వ అంశం క్రింది హదీసు చూడండి.

---

★ అల్లులు వల్‌మర్జాన్ మొదటి సంపుటి 119వ హదీసు

https://teluguislam.net



# 5. స్వర్గంలో పదోన్నతి కొరకు చేయబడే సిఫారసు

**79వ అంశం:** స్వర్గంలో అత్యున్నత స్థాయిలో ఉన్నవారి సిఫారసు మూలంగా క్రిందిస్థాయి వారికి పదోన్నతి లభిస్తుంది.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ إِنَّ اللهَ لَيَرْفَعُ ذُرِّيَّةَ الْمُؤْمِنِ إِلَيْهِ فِيْ دَرَجَتِهِ وَ إِنْ كَانُوْا دُوْنَهُ فِي الْعَمَلِ لِتَقَرَّبِهِمْ عَيْنَهُ ثُمَّ قَرَأَ وَ الَّذِيْنَ اٰمَنُوْا وَ اتَّبَعَتْهُمْ ذُرِّيَّتُهُمْ بِإِيْمَانٍ اَلْاٰيَةِ (21:52) ثُمَّ قَالَ وَ مَا نَقَصْنَا لِآبَاءِ لِمَا اَعْطَيْنَا الْبَنِيْنَ .)) رَوَاهُ الْبَزَّارُ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసులకు కంటి చలువ లభించాలన్న ఉద్దేశ్యంతో దేవుడు (స్వర్గంలో) వారి సంతానం అంతస్తులను పెంచుతాడు. వారి ఆచరణలు ఆ అంతస్తులకు తగ్గట్టు లేకపోయినా సరే;

ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) "విశ్వాసుల సంతానం కూడా, విశ్వాసం విషయంలో దాదాపు వారి అడుగుజాడల్లో నడచి ఉంటే, వారి ఈ సంతానాన్ని కూడా మేము (స్వర్గంలో) వారితో కలుపుతాము" అన్న దివ్యఖురాన్ సూక్తిని పఠించి వినిపించారు. ఆ తర్వాత ఇలా అన్నారు: దేవుడు "విశ్వాసుల సంతానాన్ని వారి తల్లిదండ్రులతో కలిపినంత మాత్రాన మేము వారి తల్లిదండ్రులకు ప్రసాదించే వరాలలో ఎలాంటి లోటూ రానివ్వం"అని అంటున్నాడు. *(బజ్జార్)*[1]

**80 వ అంశం :** సదాచార సంపన్నులయిన సంతానం చేసే సిఫారసు మూలంగా దేవుడు స్వర్గంలో వారి తల్లిదండ్రులకు పదోన్నతి కల్పిస్తాడు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( إِنَّ اللهَ عَزَّوَجَلَّ لَيَرْفَعُ الدَّرَجَةَ لِلْعَبْدِ الصَّالِحِ فِي الْجَنَّةِ فَيَقُولُ يَا رَبِّ أَنَّى لِي هٰذِهِ فَيَقُولُ بِاسْتِغْفَارِ وَلَدِكَ لَكَ.)) رَوَاهُ اَحْمَدُ

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : స్వర్గంలో దేవుడు పుణ్యాత్ముని అంతస్తును పెంచుతాడు. దానికతను ఆశ్చర్య పోతూ, "ప్రభూ! నాకు పదోన్నతి ఎలా కలిగింది?" అని అడుగుతాడు. అప్పుడు దేవుడు అతనితో, "నీ పిల్లలు నీ మన్నింపు కోసం ప్రార్థించారు" అని చెబుతాడు. *(అహ్మద్)*[2]

---

1) సిల్సిలతుల్ అహాదీసుస్సహీహా-అల్బానీ-ఐదవభాగం 2420వ హదీసు

2) మిష్కాతుల్ మసాబీహ్ అల్బానీ-2354వ హదీసు

https://teluguislam.net


# 6. నరక శిక్షను తగ్గించడానికి చేయబడే సిఫారసు

**81 వ అంశం :** ఇహలోక జీవితంలో తనకు ఉపకారం చేసినవారి కొరకు దైవప్రవక్త (సల్లం) సిఫారసు చేస్తారు. దాంతో వారి శిక్షలో కోత విధించటం జరుగుతుంది.

عَنْ أَبِي سَعِيْدِ نِ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ ذُكِرَ عِنْدَهُ عَمُّهُ أَبُو طَالِبٍ فَقَالَ (( لَعَلَّهُ تَنْفَعُهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ فَيُجْعَلُ فِي ضَحْضَاحٍ مِنْ نَارٍ يَبْلُغُ كَعْبَيْهِ يَغْلِي مِنْهُ دِمَاغُهُ.)) رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (సల్లం) సమ్ముఖంలో ఆయన బాబాయి అబూ తాలిబ్ గురించిన ప్రస్తావన వచ్చింది. అప్పుడాయన ﷺ ఇలా అన్నారు:

“ ప్రళయదినాన ఆయనకు నా సిఫారసు వల్ల ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నాను. నరకంలో ఆయన్ని తీవ్రత లేని అగ్నిలో ఉంచటం జరుగుతుంది. అక్కడ ఆయన కాలి గిలకల వరకు మంటలు ఉంటాయి. దాని వేడికే ఆయన మెదడు కుతకుతా ఉడికిపోతూ ఉంటుంది”. *(ముస్లిం)*[1]

*1) సహీహ్ ముస్లిం కితాబుల్ ఈమాన్ షిఫాఅతున్నబీ లిఅబీ తాలిబ్*

https://teluguislam.net



# దేవుని సిఫారసు

## (అంటే దైవకృప)

**82 వ అంశం :** దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులందరూ సిఫారసు చేసిన తర్వాత చివర్లో దేవుడు తన ప్రత్యేక కృపతో జీవితాంతం ఒక్క మంచి పని అయినా చేయని ఏకదైవారాధకుల్ని కూడా నరకం నుండి వెలికి తీసి స్వర్గానికి పంపుతాడు.

**83 వ అంశం :** స్వర్గవాసులు అలాంటివారిని ఉతఖావుర్రహ్మాన్ (రహ్మాన్ చేత విడిపించబడినవారు) అనే పేరుతో పిలుస్తారు.

عَنْ اَبِیْ سَعِیْدِ نِ الْخُدْرِیِّ رَضِیَ ا للّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ ا للّٰهِ ﷺ

(( فَیَشْفَعُ النَّبِیُّوْنَ وَالْمَلَآئِكَةُ وَالْمُؤْمِنُوْنَ . فَیَقُوْلُ الْجَبَّارُ بَقِیَتْ شَفَاعَتِیْ ، فَیَقْبِضُ قَبْضَةً مِنَ النَّارِ فَیُخْرِجُ أَقْوَامًا قَدِ امْتُحِشُوْا ، فَیُلْقَوْنَ فِیْ نَهَرٍ بِأَفْوَاهِ الْجَنَّةِ یُقَالُ لَهُ مَاءُ الْحَیَاةِ ، فَیَنْبُتُوْنَ فِیْ حَافَتَیْهِ كَمَا تَنْبُتُ الْحَبَّةُ فِیْ حَمِیْلِ السَّیْلِ قَدْ رَأَیْتُمُوْهَا إِلَی جَانِبِ الصَّخْرَةِ إِلَی جَانِبِ الشَّجَرَةِ ، فَمَا كَانَ إِلَی الشَّمْسِ مِنْهَا كَانَ أَخْضَرَ، وَ مَا كَانَ مِنْهَا إِلَی الظِّلِّ كَانَ أَبْیَضَ . فَیَخْرُجُوْنَ كَأَنَّهُمُ اللُّؤْلُؤُ، فَیُجْعَلُ فِیْ رِقَابِهِمُ الْخَوَاتِیْمُ فَیَدْخُلُوْنَ الْجَنَّةَ ، فَیَقُوْلُ اَهْلُ الْجَنَّةِ هٰؤُلَاءِ عُتَقَاءُ الرَّحْمٰنِ اَدْخَلَهُمُ الْجَنَّةَ بِغَیْرِ عَمَلٍ عَمِلُوْهُ وَ لَا خَیْرٍ قَدَّمُوْهُ ، فَیُقَالُ لَهُمْ لَكُمْ مَا رَأَیْتُمْ وَ مِثْلُهُ مَعَهُ . )) مُتَّفَقٌ عَلَیْهِ

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులు అందరూ సిఫారసు చేసిన తర్వాత చివర్లో దేవుడు 'ఇక నా సిఫారసు మాత్రమే మిగిలి ఉంది" అని అంటాడు. ఆ తర్వాత ఆయన నరకం నుండి ఓ గుప్పెడు మందిని బయటికి తీస్తాడు. వారు అప్పటికే బాగా కాలిపోయి బొగ్గుగా మారిపోతారు. వారిని తీసి స్వర్గం అంచున ఉండే ఒక సెలయేరులో వేస్తారు. అందులోని నీటిని "జీవ జలం" అని అంటారు. ఆ సెలయేరులో పడగానే, కసువు దిబ్బల్లోని విత్తనాలు మొలకెత్తి పచ్చగా తయారైనట్లు వారు నూతన శక్తి సౌందర్యాలతో నవనవలాడుతూ లేస్తారు.

మీరు చూసే ఉంటారు. ఈ విత్తనాలు చెట్ల ప్రక్కనో, రాళ్ళ ప్రక్కనో మొలకెత్తుతాయి. అలా మొలకెత్తే మొక్కల్లో ఎండతగిలే మొక్కలు పచ్చగా ఉంటాయి. ఎండ తగలకుండా నీడ పడే మొక్కలు పాలిపోతాయి. వారు సెలయేరు నుండి ముత్యాల్లా మెరిసి పోతూ బయటికి వస్తారు. కాకపోతే వారి మెడల మీద ఒక మచ్చ ఉండిపోతుంది.

https://teluguislam.net



ఆ తర్వాత వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. స్వర్గవాసులు వారిని చూసి "ఉతఖావుర్రహ్మాన్ (కరుణామయుని చేత విడిపించబడినవారు)" అని పిలుస్తారు. వారు ఎలాంటి పుణ్యకార్యాలు చేయకపోయినా దేవుడు వారికి విముక్తి కలిగిస్తాడు. అలా స్వర్గంలో ప్రవేశించిన వారిని ఉద్దేశ్యించి, దేవుడు "మీరిక్కడ చూస్తున్న (స్వర్గ) సంపదంతా మీదే; అంతేకాదు ఇంకా అంత (సంపద) కూడా అదనంగా మీకు లభిస్తుంది" అని అంటాడు. *(బుఖారీ-ముస్లిం)*[1]

عَنْ اَنَسِ بْنِ مَالِكٍ رَضِىَ اللهُ عَنْهُ فِىْ حَدِيْثِ الشَّفَاعَةِ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ ثُمَّ أَعُوْدُ الرَّابِعَةَ فَأَحْمَدُهُ بِتِلْكَ الْمَحَامِدِ، ثُمَّ أَخِرُّ لَهُ سَاجِدًا ، فَيُقَالُ يَا مُحَمَّدُ ﷺ ! ارْفَعْ رَأْسَكَ ، وَ قُلْ يُسْمَعْ ، وَ سَلْ تُعْطَهْ ، وَاشْفَعْ تُشَفَّعْ ، فَأَقُوْلُ يَا رَبِّ !ائْذَنْ لِيْ فِيْمَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللهُ ، فَيَقُوْلُ وَ عِزَّتِىْ وَ جَلاَلِىْ وَ كِبْرِيَائِىْ وَ عَظْمَتِىْ لَأُخْرِجَنَّ مِنْهَا مَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللهُ.)) مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) సిఫారసుకు సంబంధించిన హదీసులో ఈ విధంగా ప్రవచించారు: నేను నాల్గవ సారి నా ప్రభువు దగ్గరికి వెళ్ళి ఇదివరకటిలాగే కొన్ని వచనాలతో స్తోత్రం చేస్తూ దేవుని సన్నిధిలో సాష్టాంగపడతాను.

దేవుడు "ముహమ్మద్ తలపైకెత్తు. చెప్పు, నీ మొర ఆలకించ బడుతుంది. అడుగు, నీ కోరిక తీర్చబడుతుంది. సిఫారసు చెయ్యి, నీ సిఫారసు ఆమోదించ బడుతుంది" అని అంటాడు. నేను "ప్రభూ! అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని పలికినవారి కోసం సిఫారసు చేయటానికి నన్ను అనుమతించు" అని అంటాను. అప్పుడు దేవుడు "నా గౌరవౌన్నత్యాలు సాక్ష్యం! అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దేవుడు లేడని పలికిన ప్రతి మనిషినీ నేను నరకం నుండి విముక్తం చేస్తాను" అని అంటాడు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**84 వ అంశం:** నరకం నుండి బయటపడే ప్రతి నలుగురిలో దైవకారుణ్యం పట్ల ఆశాభావంతో ఉన్న ఒక వ్యక్తి నరకం నుండి విముక్తినొంది స్వర్గానికి వెళ్తాడు.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِىَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ ((يَخْرُجُ مِنْ النَّارِ أَرْبَعَةٌ فَيُعْرَضُونَ عَلَى اللَّهِ فَيَلْتَفِتُ أَحَدُهُمْ فَيَقُولُ أَيْ رَبِّ إِذَا أَخْرَجْتَنِي مِنْهَا فَلَا تُعِدْنِي فِيهَا فَيُنْجِيهِ اللَّهُ مِنْهَا.)) رَوَاهُ مُسْلِمٌ (1)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నరకం నుండి నలుగుర్ని వెలికితీసి దైవ సన్నిధిలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. (వారిని తిరిగి నరకంలో పడవేయండని ఆజ్ఞాపించబడినప్పుడు) వారిలో ఒకడు వెనక్కి తిరిగి, "ప్రభూ! ఒకసారి నువ్వు నన్ను నరకం నుండి బయటికి తీసిన మీదట తిరిగి నన్ను అక్కడికి పంపకు" అని విన్నవించుకుంటాడు. దేవుడు అతని విన్నపాన్ని మన్నించి అతనికి నరకం నుండి విముక్తిని ప్రసాదించి (స్వర్గానికి పంపుతాడు). *(ముస్లిం)*[3]

---

*1) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 115వ హదీసు*
*2) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 119వ హదీసు 3) సహీహ్ ముస్లిం కితాబుల్ ఈమాన్*

https://teluguislam.net


# దైవప్రవక్త ప్రపంచంలోనే తన అనుచర సమాజం కోసం సిఫారసు చేశారు

**85 వ అంశం :** దైవప్రవక్త (సల్లం) ప్రపంచంలోనే దేవునికి తన అనుచర సమాజం గురించి సిఫారసు చేశారు.

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِىَ اللّٰهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ تَلَا قَوْلَ اللّٰهِ عَزَّ وَجَلَّ فِي إِبْرَاهِيمَ ﴿رَبِّ إِنَّهُنَّ أَضْلَلْنَ كَثِيرًا مِّنَ النَّاسِ فَمَنْ تَبِعَنِي فَإِنَّهُ مِنِّي وَمَنْ عَصَانِي فَإِنَّكَ غَفُورٌ رَّحِيمٌ﴾ الْآيَةَ (36:14) وَقَالَ عِيسَى عَلَيْهِ السَّلَام ﴿إِنْ تُعَذِّبْهُمْ فَإِنَّهُمْ عِبَادُكَ وَإِنْ تَغْفِرْ لَهُمْ فَإِنَّكَ أَنْتَ الْعَزِيزُ الْحَكِيمُ﴾ (118:5) فَرَفَعَ يَدَيْهِ وَقَالَ اللّٰهُمَّ أُمَّتِي أُمَّتِي وَبَكَى فَقَالَ اللّٰهُ عَزَّ وَجَلَّ يَا جِبْرِيلُ اذْهَبْ إِلَى مُحَمَّدٍ ﷺ وَرَبُّكَ أَعْلَمُ فَسَلْهُ مَا يُبْكِيكَ فَأَتَاهُ جِبْرِيلُ عَلَيْهِ السَّلَام فَسَأَلَهُ فَأَخْبَرَهُ رَسُولُ اللّٰهِ ﷺ بِمَا قَالَ وَهُوَ أَعْلَمُ فَقَالَ اللّٰهُ يَا جِبْرِيلُ اذْهَبْ إِلَى مُحَمَّدٍ ﷺ فَقُلْ إِنَّا سَنُرْضِيكَ فِي أُمَّتِكَ وَلَا نَسُوْءُكَ.)) رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) హజ్రత్ ఇబ్రాహీమ్ పలుకులతో కూడిన ఈ క్రింది దివ్యఖురాన్ సూక్తిని పఠించారు:

"నా విధానంపై నడిచేవాడు నా వాడు, నాకు వ్యతిరేకంగా ఉన్న విధానాన్ని ఎవడైనా అవలంబిస్తే నిశ్చయంగా నీవు క్షమించేవాడవు". *(సూరె ఇబ్రాహీమ్: 36)*

ఆ తర్వాత ఈసా (అలైహి) గారి పలుకులతో కూడిన ఈ సూక్తిని పఠించారు:

"ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే వారు నీ దాసులు. ఒకవేళ క్షమించినట్లయితే నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు". *(సూరె మాయిదా:118)*

ఆ తర్వాత చేతులెత్తి, "దేవా! నా అనుచర సమాజాన్ని మన్నించు, నా అనుచర సమాజాన్ని కనికరించు" అంటూ విలపించసాగారు.

అప్పుడు దేవుడు హజ్రత్ జిబ్రయీల్‌ని ఉద్దేశ్యించి, "జిబ్రయీల్! ముహమ్మద్ (సల్లం) దగ్గరకు వెళ్లు. ఆయన ఎందుకు విలపిస్తున్నారో అడుగు. వాస్తవానికి ఆయన ఎందుకు ఏడుస్తున్నారో నీ ప్రభువుకు బాగానే తెలుసు" అని అన్నాడు.

https://teluguislam.net



జిబ్రయీల్ ఆయన దగ్గరికి వెళ్ళి, "మీరు ఎందుకు విలపిస్తున్నారు?" అని అడిగారు. ఆ తర్వాత దేవుని దగ్గరికి వెళ్ళి ఆయన విలాపానికి కారణం తెలియ జేశారు. అల్లాహ్‌కు ఆ విషయం ముందు నుంచే తెలుసు. అయినా దేవుడు, "జిబ్రయీల్! ముహమ్మద్ (సల్లం) దగ్గరికి వెళ్ళు. నేనాయన్ని ఆయన అనుచర సమాజం విషయంలో సంతోష పెడతానని చెప్పు. నేనాయన్ని అప్రసన్నుణ్ణి చేయనని చెప్పు" అని అన్నాడు.(ముస్లిం)★

★ *అల్ బానీ గారి కితాబుస్సున్నహ్ గ్రంథం 392*వ పుట. సహీహ్ ముస్లిం

https://teluguislam.net



# సిఫారసు-దైవ తిరస్కారుల పశ్చాత్తాపం

**86 వ అంశం :** పాపాత్ములయిన ముస్లింలు సయితం నరకం నుండి బయటపడటం చూసి దైవతిరస్కారులు పశ్చాత్తాపంతో, "అయ్యో! మేము కూడా ముస్లింలమయి ఉంటే ఎంత బాగుండేది" అని అంటారు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ مَا يَزَالُ اللهُ يَشْفَعُ وَ يُدْخِلُ الْجَنَّةَ وَ يَرْحَمُ وَ يَشْفَعُ حَتَّى يَقُوْلَ مَنْ كَانَ مِنَ الْمُسْلِمِيْنَ فَلْيَدْخُلِ الْجَنَّةَ فَذَاكَ حِيْنَ يَقُوْلُ ﴿ رُبَمَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا لَوْ كَانُوْا مُسْلِمِيْنَ﴾ (2:15) رَوَاهُ الْحَاكِمُ (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం: సిఫారసుల మూలంగా అల్లాహ్ నిరంతరం ముస్లింలను (నరకం నుండి వెలికితీసి) స్వర్గానికి పంపుతూ ఉంటాడు. అల్లాహ్ నిర్విరామంగా ముసింలపై తన కరుణాకటాక్షాలను కురిపిస్తూ ఉంటాడు. ఆఖరికి ఆయన "ముస్లిం అయిన ప్రతి ఒక్కణ్ణీ స్వర్గానికి పంపండి" అని ఆదేశిస్తాడు. ఆ సమయం గురించే దివ్యఖురాన్‌లో ఈ విధంగా చెప్పబడింది:

"ఆ సమయం ఎంతో దూరంలో లేదు. అప్పుడు దైవాన్ని తిరస్కరించిన వారే పశ్చాత్తాప పడుతూ, "అయ్యో! మేము ముస్లింలమయి ఉంటే ఎంత బాగుండేది" అని అంటారు. (హాకిమ్-సహీహ్)★

**87 వ అంశం :** నరకంలో బహుదైవారాధకులు ముస్లింలను దెప్పిపొడుస్తూ, "మీరు నమ్మిన ఏకదైవతా విశ్వాసం ఎందుకూ పనికిరాకుండా పోయింది" అంటారు. అప్పుడు దేవుడు ఆ ఏకదైవారాధకులకు నరకం నుండి విముక్తి నొసగుతాడు.

عَنْ اَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ فِيْ حَدِيْثِ الشَّفَاعَةِ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ (( وَ فَرَغَ اللهُ مِنْ حِسَابِ النَّاسِ وَ أَدْخَلَ مَنْ بَقِيَ مِنْ اُمَّتِيَ النَّارَ مَعَ

★ అల్ బానీగారి కితాబుస్సున్నహ్ గ్రంథం 392వ పుట.

https://teluguislam.net



اَهْلِ النَّارِ ، فَيَقُوْلُ اَهْلُ النَّارِ : مَا أَغْنى عَنْكُمْ أَنَّكُمْ تَعْبُدُوْنَ اللهَ عَزَّوَجَلَّ لَا نُشْرِكُوْنَ بِهِ شَيْئًا ؟ فَيَقُوْلُ الْجَبَّارُ عَزَّوَجَلَّ فَبِعِزَّتِيْ لَأُعْتِقَنَّهُمْ مِنَ النَّارِ ، فَيُرْسِلُ إِلَيْهِمْ فَيُخْرَجُوْنَ وَقَدِ امْتَحَشُوْا فَيَدْخُلُوْنَ فِيْ نَهْرِ الْحَيَاةِ ، فَيَنْبُتُوْنَ فِيْهِ كَمَا تَنْبُتُ الْحَبَّةُ فِيْ غُثَاءِ السَّيْلِ ، وَ يُكْتَبُ بَيْنَ اَعْيُنِهِمْ : هَؤُلَاءِ عُتَقَاءُ اللهِ عَزَّوَجَلَّ ، فَيُذْهَبُ بِهِمْ فَيَدْخُلُوْنَ الْجَنَّةَ ، فَيَقُوْلُ لَهُمْ اَهْلُ الْجَنَّةِ : هَؤُلَاءِ الْجَهَنَّمِيُّوْنَ ، فَيَقُوْلُ الْجَبَّارُ : بَلْ هَؤُلَاءِ عُتَقَاءُ الْجَبَّارِ عَزَّوَجَلَّ .)) رَوَاهُ اَحْمَدُ (صحيح)

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం సిఫారసుకు సంబంధించిన హదీసులో దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుని లెక్క తీసుకోవటం పూర్తయిన తర్వాత నా అనుచర సమాజంలోని తతిమ్మా ప్రజలు నరకవాసులతో పాటు నరకంలో వేయ బడతారు. అక్కడ నరకవాసులు (ముస్లింలను అపహాస్యం చేస్తూ), "మీరు అల్లాహ్‌ను ఆరాధించే వారు. కాని మీరు చేసిన (స్వచ్ఛమైన) దైవారాధన కూడా (ఈ రోజు) మీకు పనికి రాలేదు" అని అంటారు.

అప్పుడు దేవుడు, "నా గౌరవౌన్నత్యాలు సాక్ష్యం! నేను వారిని తప్పకుండా నరకం నుండి విముక్తం చేస్తాను" అంటాడు. ఆ తర్వాత వారి దగ్గరికి తన దూతల్ని పంపుతాడు. వారు ఆ ముస్లింలను నరకం నుండి బయటికి తీసుకువస్తారు. వారు అప్పటికే కాలి బొగ్గుమాదిరిగా అయిపోయి ఉంటారు. వారిని (స్వర్గ ద్వారం దగ్గర ఉండే) 'జీవసెలయేరు' లో పడవేయటం జరుగుతుంది. ఆ సెలయేరులో పడగానే, నది ఒడ్డున విత్తనాలు మొలకెత్తి సస్యశ్యామలమైనట్లు వారు నవనవలాడుతూ లేస్తారు. వారి కళ్ళ మధ్యన (అంటే నుదుటి మీద) "వీరు అల్లాహ్ చేత విముక్తి నొందబడినవారు" అని రాసి వుంటుంది. వారిని తీసుకెళ్ళి స్వర్గంలోకి ప్రవేశింపజేయడం జరుగుతుంది. స్వర్గవాసులు వారిని, 'నరకవాసులు' అని పిలుస్తారు. అప్పుడు దేవుడు వారిని వారిస్తూ, "కాదు, వీరు మహోజ్వలుని చేత విడిపించ బడిన వారు" అని చెబుతాడు. (అహ్మద్)★

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِىْ بِنِعْمَتِهِ تَتِمُّ الصَّالِحَاتُ وَ اَلْفُ اَلْفِ صَلَاةٍ وَ سَلَامٍ عَلٰى اَفْضَلِ الْبَرِيَّاتِ وَعَلٰى آلِهٖ وَ اَصْحَابِهٖ اَجْمَعِيْنَ بِرَحْمَتِكَ يَا اَرْحَمَ الرَّاحِمِيْنَ

"అల్‌హమ్దు లిల్లాహిల్లజీ బినీమతిహీ తతిమ్ముస్సాలిహాతు
వ అల్ఫు అల్ఫి సలాతిన్ వ సలామిన్ అలా
అఫ్‌జలిల్ బరియ్యాతి వ అలా ఆలిహీ వ అస్‌హాబిహీ
అజ్‌మయీన్ బిరహ్మతిక యా అర్‌హమర్రాహిమీన్".

★ అల్ బానీగారి కితాబుస్సున్నహ్ గ్రంథం 393వ పుట.

https://teluguislam.net



# మా ప్రచురణల వివరాలు

1) ఏకదైవారాధన - ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ (ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, సింధీ, హిందీ)
2) ఖుర్ఆన్, హదీసుల (ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, హిందీ, సింధీ)
వెలుగులో ప్రవక్త(స) విధానం ,,
3) పరిశుభ్రతా ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ)
4) నమాజ్ ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు, సింధీ)
5) జనాజా ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ, తెలుగు)
6) దరూద్ శుభాలు ,, (ఉర్దూ, తెలుగు)
7) ప్రార్థనల(దుఆ) పుస్తకం ,, (ఉర్దూ, తెలుగు, సింధీ)
8) జకాత్ ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం)
9) ఉపవాసాల ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ, తెలుగు)
10) హజ్, ఉమ్రా ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు)
11) నికాహ్ ఆదేశాలు ,, (ఉర్దూ)
12) తలాఖ ఆదేశాలు ,, (ఉర్దూ)
13) స్వర్గం సందర్శనం ,, (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
14) నరకం విశేషాలు ,, (ఉర్దూ, తెలుగు)
15) సమాధి సంగతులు ,, (ఉర్దూ, తెలుగు)
16) షిఫాఅత్ ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు)
17) ఇస్లామియా విశ్వాసాలు - అల్లామా ఇబ్నేతైమియా (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
18) తౌహీద్ ప్రబోధిని - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
19) ఇస్లాం మూలసూత్రాలు - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
20) ప్రవక్త విధేయతే పరమావధి - అల్లామా ఇబ్నేబాజ్ (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
21) పరలోకం (ఉర్దూ, తెలుగు)
22) మస్నూన్ నమాజ్ - హెచ్.యం. అబ్దుల్ రవూఫ్ ఉమరి (ఉర్దూ, తెలుగు)

**హదీస్ పబ్లికేషన్స్**
**హైద్రాబాద్**